జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే

# ఎవ్వరినీ ఉపేక్షించం

- మహిళల రక్షణకు శక్తి యాప్ తెచ్చాం, పోలీసులు అప్రమత్తంగా లేకపోతే చర్యలు
- ఈగల్ వ్యవస్థతో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం
- రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం
- నా రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదు
- గత ఐదేళ్లు అసెంబ్లీలో బూతులు విన్నాం,ఇప్పుడు ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం
- శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి:** శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తామని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై శాసన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని అన్నారు.

### ఈగల్‌తో డ్రగ్స్,గంజాయిపై ఉక్కుపాదం

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్ లపై దాడులు జరిగిన ఘటనలు నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్షసాధింపులకు నేను దూరంగా ఉంటాను. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్ పై సమీక్ష చేయలేదు.

అసెంబ్లీలో చర్చించిన పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిలో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఎక్కడికక్కడ ఏజెన్సీలను పెట్టి రాష్ట్ర సరిహద్దుల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వము. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం.తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లిదండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలి.

### సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాస్తే అంతే సంగతులు

గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్థవంతమైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్ర వాదం అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠా నాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపించాను.

### పేదల భూములు కాపాడతాం

ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నాము. గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంతా కాదు. 22 ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్త చట్టం తెస్తున్నాం. భూ కబ్జాలకు పాల్పడితే కొత్త చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూ కబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి ,సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే మిగతా.. 2లో





# ఎమ్మెల్సీలపై హై 'కమాండ్'

మహానాడు ఫోకస్

- రేవంత్ సిఫార్సు చెల్లింది ఒక్కరికేనా?
- వేం, అద్దంకి, ఫయీమ్, విజయాబాయి పేర్లు సిఫార్సు చేసిన రేవంత్?
- అందులో అద్దంకి దయాకర్ ఒక్కరికే సీటు
- అద్దంకి వెనుక రాహుల్ సలహాదారు కొప్పుల రాజు
- దానితో దయాకర్‌కు కలసివచ్చిన అదృష్టం
- కోమటిరెడ్డి-దయాకర్‌కు రాజీ కుదిర్చిన జానారెడ్డి?
- దానితో అద్దంకి విషయంలో పట్టుసడలించిన కోమటిరెడ్డి?
- ఎస్టీ కోటాలో విజయాబాయికి ఇవ్వాలని రేవంత్‌కు పొంగులేటి సిఫార్సు
- జానారెడ్డి రంగంలోకి దిగడంతో శంకర్‌నాయక్‌కు సీటు
- తన అనుచరుడికి సీటు ఇప్పించుకోవడంలో జానా సక్సెస్
- షబ్బీర్ అలీకి జానారెడ్డి సిఫార్సు
- మీనాక్షి ఫార్ములాతో సీటు దక్కని ఫయీమ్
- కెసి వేణుగోపాల్ కోటాలో విజయశాంతికి సీటు
- విజయశాంతికి మరిన్ని బాధ్యతలు?
- సీఎం సిఫార్సులు పట్టించుకోని హైకమాండ్
- కాంగ్రెస్‌లో కొత్త పరిణామాలపై చర్చ

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ రంగప్రవేశం తర్వాత కాంగ్రెస్‌లో కథ మారుతోంది. ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కొద్దికాలం వరకూ తెలంగాణ కాంగ్రెస్‌లో చక్రం తిప్పిన సీఎం రేవంత్‌రెడ్డి హవాకు.. మీనాక్షి రాకతో బ్రేకులు పడినట్లే కనిపిస్తోందన్న చర్చకు తెరలేచింది. తాజా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సీఎం సిఫార్సులు చెల్లలేదని, మొత్తం హై'కమాండ్' చేసిందన్నది ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్న చర్చ.



కానీ కొన్ని ప్రధాన మీడియా సంస్థలు మాత్రం.. ఎమ్మెల్సీల ఎంపికలో రేవంత్ మాట చెల్లుబాటయిందని ప్రచారం చేసినప్పటికీ, తెరవెనుక జరిగిన కథ మాత్రం వేరేనంటున్నారు. అదంతా రేవంత్ వ్యూహబృందం మీడియాలో చేసుకుంటున్న ప్రచారమేనని, నిజానికి రేవంత్ సిఫార్సు చేసిన వారిలో, కేవలం ఒక్కరికే సీటు దక్కిందంటున్నారు. అది కూడా కొప్పుల రాజు మద్దతు ఉండబట్టి కలసివచ్చిందన్న ప్రచారం, పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

తాజాగా జరిగిన ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో.. సీఎం రేవంత్‌రెడ్డి మాట పెద్దగా చెల్లుబాటు కాలేదన్న చర్చకు తెరలేచింది. నిజానికి రేవంత్.. తన అనుచరులైన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఫయీమ్, అద్దంకి దయాకర్, ఎస్టీ కోటాలో విజయాబాయి పేర్లు సిఫార్సు చేసినట్లు చెబుతున్నారు.

అయితే వీరిలో హైకమాండ్ కేవలం అద్దంకి దయాకర్ ఒక్కరి పేరు మాత్రమే ఆమోదించినట్లు చెబుతున్నారు. అయితే దానికి మరో కారణం కూడా లేకలేదంటున్నారు. రాహుల్ రాజకీయ సలహాదారయిన, పార్టీ జాతీయ నేత కొప్పులరాజు కూడా దయాకర్ పేరు సిఫార్సు చేయడం, అద్దంకికి కలసివచ్చిందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక తన అనుచరుడైన వేం నరేందర్‌రెడ్డి, ఫయీమ్ కోసం రేవంత్ ఎంత కృషి చేసినా ఆయన ప్రయత్నాలు ఫలించలేదంటున్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరె డ్డి.. తన జిల్లాకు చెందిన విజయాబాయికి సీటు ఇవ్వాలని, రేవంత్ ద్వారా ప్రయత్నించారు. ఆ క్రమంలో సీనియర్ నేత జానారెడ్డి రంగప్రవేశం చేయడంతో కథంతా మారిపోయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జానారెడ్డి తన జిల్లాకు చె ందిన శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ సీటివ్వాలని, ఢిల్లీకి వెళ్లడంతో కథ అడ్డం తిరిగింది.

తన అనుచరుడైన శంకర్‌నాయక్ పార్టీ కోసం దశాబ్దాల నుంచి కష్టపడుతున్నారని, ఎంపీపీ, జడ్పీటీసి చేశారని, గతంలో అవకాశం మిగతా.. 2లో

# రాష్ట్రానికి అత్యున్నత విద్యాసంస్థలను తీసుకొస్తాం


- సాంకేతిక పురోగతికి ఏపీని కేంద్రంగా మార్చుతాం
- యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం.. హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎస్ఆర్ఎంయూలో పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలెప్మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీఎం




**అమరావతి:** రానున్న రోజుల్లో రాష్ట్రానికి అత్యున్నత యూనివర్సిటీలను, విద్యాసంస్థలను తీసుకొస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రం ఎన్నో సమస్యలను ఎదుర్కొందని, అమరావతి నిర్మాణాన్ని కొనసాగించి ఉంటే ఈ ప్రాంత రూపురేఖలు, పరిస్థితులు మారిపోయేవని అన్నారు. రాజధానిలో త్వరలోనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అన్నారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్మెంట్ వర్క్‌షాప్‌లో మంగళవారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అంతకముందు యూనివర్సిటీలో రూ.700 కోట్ల భవనాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, మేధావులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు.

### 30 శాతం ఐటీ ఉద్యోగులు తెలుగువారే

'1995లో ఐటీ గురించి ఆలోచించి హైదరాబాద్‌కు కంపెనీలు తీసుకొచ్చాను. ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ ఆదాయం ఆర్జించేది భారతీయులే. విదేశాల్లో ఉన్న ఐటీ ఉద్యోగుల్లో 30 శాతం మంది మన తెలుగువారే ఉన్నారు. నేను నిత్య విద్యార్థిని. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటా. గతంలో జనాభా పెరుగుదల మన దేశానికి పెద్ద సమస్యగా ఉంది. జనాభా పెరుగుదల వల్ల అనేక సమస్యలు మిగతా.. 2లో





# రైతులకు డ్రోన్స్

- 70 కోట్ల బడ్జెట్
- 875 రైతు గ్రూపులకు మరియు ఎఫ్. పి.ఓ లకు 80% సబ్సిడీతో రైతులకు డ్రోన్స్
- ఒకసారి ఛార్జ్ చేస్తే 20 ఎకరాలు స్ప్రే
- ప్రతి జిల్లాలో ఒక రిపేర్ సెంటర్ ఏర్పాటు

**అమరావతి:** 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను 875 రైతు గ్రూపులకు మరియు ఎఫ్. పి.ఓ లకు 80% సబ్సిడీతో రైతులకు డ్రోన్స్ అందించాలని నిర్ణయించింది. దీనికి ఈ ఆర్థిక సంవత్సరం లో 70 కోట్ల బడ్జెట్ ను కేటాయించింది. ఈ పథకానికి గాను వ్యవసాయ శాఖ మండలానికి కనీసంగా 1 రైతు గ్రూప్ ని ఎంపిక చేసుకుంది.

ఈ ప్రాజెక్ట్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఎంపన్నేల్మెంట్‌కు DGCA ద్వారా అనుమతి పొందిన డ్రోన్స్ కంపనీ లను ఆహ్వానించింది. ఈ ఎంపన్నేల్మెంట్ లో బాగంగా ఒక స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీని నియమించింది. వ్యవసాయ శాఖ ఈ కమిటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలను, ఫార్మ్ మెకనైజెషన్ నుంచి నిపుణలను మరియు డ్రోన్ కార్పొరేషన్ నుంచి ఒక టెక్నికల్ ఎక్స్పర్ట్ మరియు FMTTI నుంచి నిపుణులతో ఒక కమిటీ ను ఎంపిక చేశారు.

ఈ కమిటీ వారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా పనిచేసేయందుకు వివిధ రకాల వ్యవసాయ డ్రోన్స్ ఒక ప్రోటోకాల్ ను తయారు చేశారు. ఈ ప్రోటోకాల్ ద్వారా డ్రోన్స్ పరీక్షించడానికి ఆచార్య NG రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో 10 ఎకరాల టెస్టింగ్ ప్రాంతాన్ని ఏర్పాటు చేశారు.ఎంపన్నేల్మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న DGCA అనుమతి పొందిన కంపెనీలను 60 రోజుల పాటు DGCA రూల్స్ ప్రకారం మరియు ఆచార్య NG రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్ణయించిన స్టాండర్డ్ ఓపెరేటింగ్ ప్రొసీజర్ రూల్స్ ద్వారా పాసైన డ్రోన్స్ ఫీల్డ్‌లో మిగతా.. 2లో

# ఐదేళ్లలో నెం.1గా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్!



8లో

- ఆగస్టులో విశాఖపట్నంలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహణ
- యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కు ఏకీకృత చట్టం తెస్తాం
- కాలేజి నుంచి బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధం
- గత ప్రభుత్వ నిర్వాకంతో దారుణంగా పడిపోయిన ప్రమాణాలు
- ప్రజాప్రతినిధుల చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన
- శాసన సభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

జగన్ పాలనలో వైసీపీ కాళ్ళ కింద

# నలిగిన పోలీస్ చట్టాలు!



- అక్రమ మైనింగ్ ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టించినా చర్యలు లేవు
- రుస్తుం మైన్‌లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించాం
- ఫిర్యాదులు చేసిన చర్యలు లేవు
- అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన

**అమరావతి, మహానాడు:**
జగన్ రెడ్డి పాలనలో వైసీపీ నేతల కాళ్ల కింద పోలీస్ చట్టాలు నలిగిపోయాయి. దీంతో ఐఏఎస్, ఐపీఎస్ మిగతా.. 2లో



03

ఇక జిల్లాకో ప్రత్యేక అధికారి




09

'సోము'పై ఎందుకీ చర్చ?



03

అర్హులైన వైద్యులు ప్రొఫెసర్లుగా చేరేలా చర్యలు తీసుకోవాలి




03

రైతులను ఆదుకోవడంలో కూటమి వైఫల్యం




# సర్కారుపై సమరశంఖం

- సమస్యల సాధనకు సమరమే శరణ్యం
- సర్కారును మూడుచెరువుల నీళ్లు తాగించండి
- బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు

**హైదరాబాద్:** బిఆర్ఎస్ పార్టీ శాసనసభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి హాజరు కావాలి. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలి. బి ఆర్ ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పి కొట్టాలి.

రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు....ఎండిన పంటలు, అందని కరెంటు, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి మిగతా.. 2లో

# మోహన్‌బాబును రేవంత్ కలవచ్చా?

- తాజా భేటీపై చర్చ లాంటి రచ్చ
- కేసుల విచారణపై ప్రభావం చూపుతుందన్న వాదన
- ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న మోహన్‌బాబు
- పోలీసుస్టేషన్‌లో తండ్రీకొడుకుల పరస్పర ఫిర్యాదులు

(సుబ్బు)

సినీ నటుడు మోహన్‌బాబు, ఆయన తనయుడు విష్ణు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం చర్చనీయాంశంగా మిగతా.. 2లో





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 12, మార్చి 2025 ‖



# వరి, జొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

## - ముఖ్యమంత్రి విన్నవించిన నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు

**అమరావతి, మహానాడు:**

వరి, జొన్నపంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్న క్రమంలో.. మద్దతు ధర ప్రకటించి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవించారు. నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రిని, మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్దన్ రెడ్డి.. నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య కలిసి నంద్యాల జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు..

ప్రస్తుతం నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా నాయకులు తీసుకువెళ్ళారు. ప్రస్తుతం జిల్లాలో క్వింటా జొన్నలకు రూ.2400 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, ఈ దృష్ట్యా మద్దతు ధరను రూ. 3400 కు పెంచి జొన్న రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం జిల్లాలో క్వింటా వరి పంటకు రూ. 1200 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, గిట్టుబాటు ధరను రూ. 1800 కు పెంచి వరి పండించే రైతులను సైతం ఆదుకోవాల్సిన ఆవశ్యకతను తెలిపారు.



ఈ సందర్భంగా వరి, జొన్న పంటల గిట్టుబాటు ధర పెంపుపై నంద్యాల జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటకు మద్దతు ధర పెంపుపై మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా స్పందించారు.

# జగన్ పాలనలో వైసీపీ కాళ్ళ కింద నలిగిన పోలీస్ చట్టాలు!

**మొదటి పేజీ తరువాయి..**

అధికారులు నిస్సహాయులుగా మిగిలిపోయారు. అక్రమ మైనింగ్ దందాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టించినా చర్యలు లేవు.. ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు వెలుగుజూసినా పట్టించుకున్నవారు కరువయ్యాదని అసెంబ్లీలో మంగళవారం సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. అప్పటి మంత్రి ప్రోద్బలంతో పోలీసులే నాపైకి హిజ్రాలు, రౌడీలను ఉసిగొల్పారు.

గ్రావెల్ అక్రమ దందా కోసం ఏకంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతకం ఫోర్జరీ చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో లెక్కకు మించి దుర్మార్గాలు. ముగ్గురు అమాయకులను బలితీసుకున్న ఎస్సై కరిముల్లాపై సీఐడీతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

వైసీపీ ప్రభుత్వ హయాంలో హోం శాఖ తాడేపల్లి, యల్లహంక ప్యాలెస్‌లలో, లోటస్ పాండ్‌లో ఉండిపోయింది. ఐదేళ్లలో జరిగిన అనేక దారుణాలను కళ్లారా చూశాం..నాపైనా 18 అక్రమ కేసులు బనాయించారు. రేయింబవళ్లు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టారు. ఎన్నో అనుభవించాం. రాజకీయాల్లో అనేక ఆస్తులు పోగొట్టుకున్న నేను నా సొంత పొలం 2.30 ఎకరాలు అమ్ముకుంటే, దానిపైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టి స్టేషన్ లో కూర్చోబెట్టారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్ కు డిసెంబర్ 2వ తేదీ, 16వ తేదీ వెళ్లాను. సుమారు 14 భారీ ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు అక్రమ మైనింగ్ చేస్తున్నాయి. అక్రమ మైనింగ్ లో భాగంగా చేస్తున్న బ్లాస్టింగులతో ఇళ్లన్నీ కదిలిపోయి తాము పడుతున్న కష్టాలను చెప్పి స్థానిక గిరిజనులు బోరుమన్నారు.

డిసెంబర్ 16వ తేదీన అదే మైన్ లో సత్యాగ్రహ దీక్ష చేపట్టాను. జరుగుతున్న దారుణాలను కళ్లారా చూశాను. అక్కడి నుంచే ప్రధాన మంత్రికి, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి, మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదులు పంపాను. జనవరి 1న స్టేట్ మైనింగ్ సెక్రటరీ అధికారి ద్వివేది స్పందించి మైనింగ్ ఆపారు. నేను సత్యాగ్రహ దీక్షలో ఉన్నప్పుడు నాపైకి రెండు బస్సుల్లో హిజ్రాలను, మరో రెండు బస్సుల్లో రౌడీలను పంపారు. మొత్తంగా నాలుగైదు వందల మంది హిజ్రాలు, రౌడీలను నాపైకి ఉసిగొల్పారు..పోలీసులు కూడా వారికే సపోర్టుగా నిలిచారు. ముందు హిజ్రాలను పంపి వెనక పోలీసులు వచ్చారు. అడవిలో నేను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష శిబరాన్ని తొలగించమని పోలీసులు బలవంతం చేశారు. అప్పటికే అక్కడ నాలుగైదువందల మంది నాకు సంఘీభావంగా ఉండటంతో భయపడి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

రుస్తుం మైన్‌లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించాం..మీడియాకు కూడా చూపించాం. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్రంలో సీఎస్, డీజీపీతో పాటు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు పంపాం..ఒక్కరు కూడా స్పందించి చర్యలు తీసుకోలేదు. ప్రమాదకర పేలుడు పదార్థాలపై చర్యలు తీసుకోవాలని విశాఖలోని మైన్ సేఫ్ట్ అధికారి స్పందించి జిల్లా అధికారులకు సిఫార్సు చేసినా అప్పటి కలెక్టర్, ఎస్పీ పట్టించుకోలేదు. నన్ను అర్ధరాత్రి బలవంతంగా అక్కడి నుంచి లిఫ్ట్ చేశారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే మైన్ లోని క్వార్ట్జ్ నిల్వలను తరలించేశారు. అక్రమ మైనింగ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే తానేం చేయలేనని ఆయన చేతులెత్తేశారు. ఈ రోజు ఆ అధికారి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా ఉన్నారు. రుస్తుం మైన్ లో అక్రమంగా వెలికితీసిన క్వార్ట్జ్ ను టన్ను రూ.35 వేలకు అమ్ముకుని వందల కోట్లు దోచేశారు. సర్వేపల్లి నియోజకవర్గానికి ఆ రోజు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి మంత్రి కూడా.. ఆయన సొంత మండలమే గాక సొంతూరుకు దగ్గరలోనే ఈ దందా జరిగింది. సొంత చిన్నాయన్ని గొడ్డలితో నరికి చంపి గుండెపోటని చెప్పిన వ్యక్తి నారాసుర రక్తచరిత్ర అంటూ సొంత పత్రికలో వార్తలు రాసుకున్నారు. అప్పట్లో ప్రజలు వాటిని నమ్మి అధికారాన్ని ఇచ్చారు. తిరుమల వెంకటేశ్వర స్వామికి చెందిన పింక్ డైమండ్ నారా చంద్రబాబు నాయుడి దొడ్లో ఉందని మాట్లాడారు.

మా నాయకుడు సాఫ్ట్ కాబట్టి సరిపోయింది. లేదంటే ఆ రోజే ఒక పోలీసు అధికారిని పంపించి ఆ డైమండ్ ఉందని చెప్పిన పెద్దమనిషిని కాలర్ పట్టుకుని తీసుకువచ్చి ఎక్కడ ఉందో చూపించమని చెప్పాల్సింది. చివరకు శ్రీవారికి పింక్ డైమండ్ అనేదే లేదని వారి ఇలాఖాలో పనిచేసిన ధర్మారెడ్డే చెప్పుకొచ్చారు. సొంత చిన్నాయన్ని చంపి ఆయన బిడ్డను సుప్రీం కోర్టు వరకు తిరిగే పరిస్థితి తెచ్చారు. ఇద్దరు చెల్లెల్లు ఉంటే.. ఇద్దరూ తమకు న్యాయం చేయాలని, అన్న నుంచి రక్షణ కల్పించాలని పోరాడటం చూశాం. సొంత చెల్లెల్ల పరిస్థితే అలా ఉంటే ఆ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు రక్షణ లభిస్తుందని ఎలా ఊహించగలం.

మా నియోజకవర్గం సర్వేపల్లిలో ఒక ఎస్సై దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేశాడు. ఆ ఘటనపై జాతీయ స్థాయిలో పోరాడి ఎస్సీ కమిషన్ వచ్చేలా చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచాం..ఈ రోజు నారాయణ భార్య ప్రభుత్వ ఉద్యోగం చేస్తోంది. కావలిలో మరో దళిత సోదరుడు కరుణాకర్ వైసీపీ నేతల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ఘటనను కూడా ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేశాం. కరుణాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు యువ నాయకుడు నారా లోకేష్ బాబు వచ్చిన సమయంలో రోడ్డుపై నడిచామని మా అందరిపై కేసులు బనాయించారు.

అమరావతి రైతులు తిరుపతికి పాదయాత్రగా వెళ్లే సమయంలో పొదలకూరులో రోడ్డు పక్కన ఓ ఖాళీ స్థలంలో భోజనాలు ఏర్పాటు చేశాం. పోలీసులు వచ్చి అక్కడ వేసిన పందిర్లను తొలగిస్తే నడిరోడ్డుపై అక్కచెల్లెళ్లు భోజనం చేయాల్సివచ్చింది. సర్వేపల్లి రిజర్వాయర్ లో భారీ ఎత్తున గ్రావెల్ ను అక్రమంగా కొల్లగొట్టారు. గ్రావెల్ గుంతలను కొలతలు వేసేందుకు వెళ్లిన మా వాళ్లపై దాడి చేయడంతో పాటు రౌడీషీట్లు ఓపెన్ చేయించారు. ఈ అక్రమ దందాకు సంబంధించి ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరిస్తే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి గ్రావెల్ తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఉదయగిరి నారాయణను హతమార్చిన ఎస్సై కరిముల్లా వెంకటాచలం మండలంలో ఇద్దరు అమాయకులను బలితీసుకున్నాడు.

కోవిడ్ సమయంలో ఉస్మాన్(22) పొలంలో చెట్టు కింద స్నేహితులతో ఉండగా ఎస్సై కరిముల్లా వెళ్లి చావబాదాడు. ఆ దెబ్బలతో ఇంటికెళ్లి కుప్పకూలి శవమైపోయాడు. షాజహాన్ అనే కుర్రాడు కూడా కరిముల్లా చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. అదే కరిముల్లా ఇటీవల వెంకటాచలం స్టేషన్ లో సీజ్ చేసిన బంగారు ఆభరణాలను మాయం చేసిన కేసులో సస్పెండ్ అయ్యాడు. ముగ్గురు ప్రాణాలను బలితీసుకోవడంతో పాటు మరో గిరిజన యువకుడు మతిస్థిమితం కోల్పోవడానికి కారణమైన ఎస్సైపై సీఐడీ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అమాయకులైన గిరిజనుల భూములను ఫ్రీహోల్డ్ పేరుతో వైసీపీ పెద్దమనుషులు కాజేశారు. వాటిని అమ్మేసి సొమ్ము చేసుకున్నారు.

మా నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో ఆరు ఎకరాలకు పైగా భూములను ఎకరా రూ.35 లక్షల చొప్పున అమ్మేసుకున్నారు. అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు న్యాయం చేయడంతో పాటు వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది.

# రాష్ట్రానికి అత్యున్నత విద్యాసంస్థలను తీసుకొస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

వస్తాయని అనుకున్నాం అప్పటి పరిస్థితులను బట్టి. కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వృద్ధాప్యం ఒక సవాలుగా మారుతోంది.

చైనా, జపాన్, జర్మనీ వంటి దేశాలలో జనాభా తగ్గుదల వల్ల ఆ దేశాల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. అందుకే జనాభా పెరుగుదలపై దృష్టి పెట్టాలని కోరుతున్నా. గతంలో ఇద్దరు పిల్లలను కంటే ప్రసూతి సెలవులు ఇచ్చే వారం... ఇప్పుడు ఎంతమందిని కన్నా ప్రసూతి సెలవులను ఇస్తున్నాం. జనాభాను పెంచాలనే ప్రతిపాదనతో ముందుకెళుతున్నాం. భారతదేశం కుటుంబ వ్యవస్థలో బంధం ఉంటుంది. కానీ పరాయి దేశాల్లో నీ పిల్లలు, నా పిల్లలు అన్న విధానం ఉంటుంది.' అని అన్నారు.

### అమరావతికి లక్ష కోట్ల పెట్టుబడులు

'ప్రధానిమోదీ వికసిత్ భారత్‌తో ముందుకెళ్తుంటే, మేం విజన్ 2047తో ముందుకెళ్తాం. స్వర్ణాంధ్ర విజన్-2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నాం. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయాన్ని రూ.58 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యానికి చేరుకోవాలంటే 15 శాతం వృద్ధి రేటు సాధించాల్సి ఉంది. విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచిన పది సూత్రాల లక్ష్య సాధనకు ప్రభుత్వం ముందుకెళ్తోంది.

పేదరికం లేని సమాజం కోసం ప్రభుత్వంతో చేతులు కలపాలి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఉపాధి, ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. దీంతో రాబోయే రోజుల్లో లక్షకోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయి. భారతదేశ దీర్ఘకాలిక వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రానున్న కాలంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. పాలన, విద్య, పరిశ్రమలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అనుసంధానించేందుకు నిబద్ధతో పనిచేస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ, ఐఓటీ, గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తాం. ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక పురోగతికి కేంద్రంగా మార్చుతాం. అమరావతి రీలాంచ్ కార్యక్రమాలకు ప్రధానిని ఆహ్వానిస్తాం. అమరావతిని 100 శాతం సౌరశక్తితో నడిచే నగరంగా మార్చుతాం.' అని సీఎం అన్నారు.

### హార్డ్‌వర్క్ కాదు... స్మార్ట్‌వర్క్ ముఖ్యం

'మహిళలు, యువతకు సాధికారత కల్పించడానికి అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నాం. ఉద్యోగాల కల్పన చాలా ముఖ్యం. ప్రస్తుతం హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం. చదువుకున్న మహిళలు ఇంటి నుంచే పనిచేసి ఉపాధి పొందే మార్గాలు అన్వేషిస్తున్నాం. మహిళలు మగవారికంటే బాగా పనిచేయగలుగుతారు. విద్యలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తీసుకొచ్చాం.

50 వేలమంది విద్యార్థులకు ఇక్కడ చదువుకోవడానికి అవకాశం కల్పిస్తామని ముందుకొస్తే ఎస్‌ఆర్‌ఎం హామీ ఇస్తే అదనంగా 200 ఎకరాల భూమి, నీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. క్వాంటం కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ, వైద్య, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఎస్ఆర్ఎం 10వేల కుటుంబాలను దత్తత తీసుకుని విద్య, ఉపాధి అవకాశాలకు మద్దతు ఇవ్వాలి. సంపద సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరాలి. పేదరిక నిర్మూలన లక్ష్యంతో పీ4ను ఉగాది నాడు అధికారికంగా ప్రారంభిస్తాం. ఆంధ్రప్రదేశ్‌కు అత్యున్నత యూనివర్సిటీలను, విద్యా సంస్థలను తీసుకువస్తాం. మహిళల సంక్షేమం కోసం పని ప్రదేశాలలో పిల్లల సంరక్షణ కేంద్రాలు, శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మెషీన్‌లను ఏర్పాటు చేస్తాం.' అని సీఎం అన్నారు

# మోహన్‌బాబును రేవంత్ కలవచ్చా?

**మొదటి పేజీ తరువాయి..**

మారింది. దానిపై విభిన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మాజీ ఎంపి, సినీ నటుడిగా మోహన్‌బాబును సీఎం కలవడంలో ఏమాత్రం తప్పు లేదు. పైగా ఆయన తనయుడి సినిమా కన్నప్ప ప్రమోషన్‌లో భాగంగా సీఎంను కలసి ఉండవచ్చు. అది కూడా తప్పు కాదు.

ఈమధ్య కాలంలో పాన్‌ఇండియా సినిమాల ప్రమోషన్లు ఇలాగే ఉంటున్నాయి. ఆయా సినిమాల హీరో, దర్శకులు ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకూ వెళ్లి వారితో ఫొటోలు దిగుతున్నారు. సినిమా వాళ్లు ఎప్పటికయినా పనికివస్తారన్న కోణంలో రాజకీయ నాయకులు.. ప్రభుత్వంలో ఉన్న వాళ్లను కలిస్తే లాభమన్న కోణంలో సినిమా వాళ్లూ ఆలోచిస్తారు. సరే ఎవరి కోణం వారిది.

కానీ ఇప్పుడు మోహన్‌బాబు-ఆయన తనయుడు విష్ణు ఉన్న పరిస్థితి వేరు. అదే ఈ రచ్చలాంటి చర్చకు అసలు కారణం. మోహన్‌బాబు తనయులైన విష్ణు-మనోజ్ మధ్య చాలాకాలం నుంచి ఘర్షణలు జరుగుతున్నాయి. అందులో మోహన్‌బాబు తొలి నుంచి విష్ణుతో ఉంటుండగా, మరో కుమారుడు మనోజ్ విడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఫాంహౌస్ కోసం కుటుంబంలో విభేధాలు రోడ్డెక్కి ..అవి పోలీసుస్టేషన్లు, కోర్టుల వరకూ వెళ్లాయి. పైగా మోహన్‌బాబుపై జర్నలిస్టులను కొట్టిన కేసు నమోదవగా, ఆయన కోర్టు నుంచి బెయిల్ తెచ్చుకున్నారు. ఇక తిరుపతిలో కేసుల కథ తెలిసిందే. ప్రస్తుతం మోహన్‌బాబు కుటుంబంపై పోలీసుస్టేషన్‌లో కేసులు విచారణలో ఉన్నాయి.

ఈ క్రమంలో ఒక వర్గంగా ఉన్న మోహన్‌బాబు-విష్ణు స్వయంగా ముఖ్యమంత్రిని కలిస్తే, దాని ప్రభావం పోలీసుల విచారణపై పడుతుందన్నది ఇప్పుడు జరుగుతున్న చర్చ. తండ్రీకొడుకులు స్వయంగా సీఎంనే కలిశారు కాబట్టి, పోలీసుల విచారణ నిష్పక్షపాతం ఎలా ఉంటుంది? సీఎం దగ్గర పలుకుబడి ఉంది కాబట్టే వారికి అపాయింట్‌మెంట్ ఇచ్చినందున, ఇక వారిపై భవిష్యత్తులో నిష్పాక్షిక విచారణ- చర్యలకు పోలీసులు ఎందుకు సాహసిస్తారు? మరో కొడుకు మంచు మనోజ్ ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ సానుకూలంగా ఎలా జరుగుతుంది? రేపు మనోజ్ మళ్లీ తండ్రి, సోదరుడిపై ఫిర్యాదు చేస్తే పోలీసులు దానిని సీరియస్‌గా తీసుకుంటారా? ఇవన్నీ పోలీసుల విచారణపై ప్రభావితం చేసేవే కదా? అన్నది ఇప్పుడు ఇటు సినిమా-అటు రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ.

మోహన్‌బాబు కుటుంబంపై కేసులు, కోర్టుల విచారణ, బెయిల్ వ్యవహారం తెలిసినందున.. సీఎంఓ అధికారులు ఆ కోణంలో ఆలోచించి, అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఉండే సరిపోయేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిజానికి మోహన్‌బాబు అండ్ సన్ వచ్చింది.. మర్యాదపూర్వకంగా.. సినిమా ప్రమోషన్ కోసమే.. అయినప్పటికీ, ప్రజల్లో వేరే సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉంటుందన్నది రేవంత్‌ను అభిమానించేవారి వాదన. విమర్శలకు తావిచ్చే ఇలాంటి కీలక అంశాలపై సీఎంఓ అధికారులు, సీఎం అపాయింట్‌మెంట్ వ్యవహారాలు చూసే వ్యక్తులు ఆచితూచి వ్యవహరించాలని సూచిస్తున్నారు.

అయితే మోహన్‌బాబు ఇటీవల బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్ సీఎంను కూడా కలిశారు కదా? అన్న ప్రశ్నలూ -వాదన తెరమీదకు రాకపోలేదు. కానీ గుజరాత్‌లో మోహన్‌బాబు కుటుంబంపై కేసులు లేవన్న విషయాన్ని విస్మరించకూడదని గుర్తు చేస్తున్నారు.

# సర్కారుపై సమరశంఖం

**మొదటి పేజీ తరువాయి..**

కొరత పై అసెంబ్లీ లో మండలిలో పోరాడాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి.

రాష్ట్రం లో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరు పై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డిఎల పెండింగు పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి.

విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం గురించి , వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రహజసమస్యలపై ఎండగట్టాలి.దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలి లో ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బి ఆర్ ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని పశ్నించాలని అధినేత



కేసీఆర్ నేటి సమావేశంలో దిశా నిర్దేశం చేశారు.

కాగా. అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది. సభల్లో ఇంకా ప్రతిభావంతంగా ప్రజాసమస్యల మీద పోరాడేందుకు సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ తెలిపారు. బిఆర్ఎస్ అధినేత అధ్యక్షతన జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా....శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలపై హై'కమాండ్'

**మొదటి పేజీ తరువాయి..**

రానందున ఈసారి ఎమ్మెల్సీ ఇవ్వాలని జానారెడ్డి పట్టుపట్టడంతో, నాయకత్వం ఆయన మాట గౌరవించి.. శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ ఇచ్చిందంటున్నారు. దానితో రేవంత్-పొంగులేటి సిఫార్సు చేసిన విజయాబాయికి సీటు రాకుండా పోయింది.

ఇక ఫైర్‌బ్రాండ్ విజయశాంతికి.. రాష్ట్ర స్థాయిలో ఎవరూ సిఫార్సు చేయలేదని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సిఫార్సుతోనే ఆమెకు ఎమ్మెల్సీ వచ్చిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విజయశాంతి సేవలు భవిష్యత్తులో పార్టీకి అవసరం ఉందని భావించిన వేణుగోపాల్, ఆమె వైపు మొగ్గుచూపించారు. ఆమెకు త్వరలో మరిన్ని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

మైనారిటీ కోటాలో తన వర్గీయుపైన ఫయీమ్‌కు సీటు ఇప్పించేందుకు రేవంత్ శతవిధాలా కృషి చేసినప్పటికీ, ఆయన ప్రయత్నాలను హైకమాండ్ పట్టించుకున్నట్లు లేదు. పైగా అదే మైనారిటీ కోటా నుంచి షబ్బీర్ అలీకి ఇవ్వాలని, జానారెడ్డి కూడా సిఫార్సు చేసినట్లు సమాచారం. పైగా రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రూపొందించిన ఫార్ములా కూడా, రేవంత్ ప్రయత్నాలకు గండికొట్టేందుకు కారణమయిందని చెబుతున్నారు. ఫయీమ్ ఇప్పటికే ఒక పదవిలో ఉన్నందున, మళ్లీ ఎమ్మెల్సీ ఇవ్వడం కుదరదని మీనాక్షి సైతం స్పష్టం చేయడంతో, రేవంత్‌కు దారులు మూసుకుపోయాయంటున్నారు.

ఇదిలా ఉండగా.. శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ ఇప్పించేందుకు జానారెడ్డి ప్రయత్నిస్తున్న సమాచారం తెలుసుకున్న రేవంత్.. జానారెడ్డితో మాట్లాడినట్లు పార్టీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తన అనుచరుడైన వేం నరేందర్‌రెడ్డికి కూడా, ఎమ్మెల్సీ సీటు సిఫార్సు చేయాలని జానారెడ్డిని అభ్యర్థించినట్లు చెబుతున్నారు.

వేం ఎమ్మెల్సీ అయిన తర్వాత.. మిమ్మల్ని ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించి, పాలనలో మీ సలహాలు తీసుకుంటానని జానారెడ్డికి ప్రతిపాదించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తనకు ఎలాంటి పదవులూ అవసరం లేదని, శంకర్‌నాయక్‌కు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని, అందుకే నాయక్‌కు సీటివ్వాలని కోరారని జానారెడ్డి స్పష్టం చేశారట. నిజానికి శంకర్‌నాయక్ తనకు సీటివ్వాలని గతంలోనే రేవంత్‌ను అభ్యర్థించగా, జడ్పీ చైర్మన్ సీటు ఇప్పిస్తానని రేవంత్ హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నాయి.

అదే సమయంలో అద్దంకి దయాకర్‌కు గతంలో మంత్రి కోమటిరెడ్డికి ఉన్న వైరం దృష్ట్యా, వారిద్దరి మధ్య రాజీ కుదర్చాలన్న రేవంత్ అభ్యర్థనను.. జానారెడ్డి అంగీకరించినట్లు చెబుతున్నారు. ఆ మేరకు వారిద్దరి మధ్య రాజీ కుదర్చడంతో, ఒక అవాంతరాన్ని అధిగమించినట్లయింది. గతంలో కోమటిరెడ్డి-దయాకర్ మధ్య మాటల యుద్ధం జరిగిన విషయం తెలిసిందే.

# లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించం

**మొదటి పేజీ తరువాయి..**

వారికి కాలం చెల్లింది రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తాము. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం.. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నం. నేరస్థులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్ కు పోలీస్ డ్రాగ్స్ ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశాను.

### రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలు

సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్ష్యులు చనిపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్టు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్థులు ఏ విధంగా ట్రాప్ లో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్నానికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాధయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్త చరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా రాజకీయాలు చేశారు.

నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాల మరక అంటకుండా ఉన్నాను. హత్యారాజకీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్షపడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రత కల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్ లోకి వస్తారు.

### మహిళా భద్రతకు శక్తి యాప్

ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్ లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు.అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు...నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది..దిక్కుమాలిన యాప్ గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు టీటీడీ పట్టించుకోవడం లేదు

- మీ ఆదేశాలను టీటీడీ అధికారులు ఖాతరు చేయడం లేదు
- తెలంగాణ భక్తులు ఇబ్బంది పడుతున్నారు
- ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేఖ





**హైదరాబాద్:** ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తిరుపతి దేవుడి దర్శనం కోసం సిఫార్సు లేఖలు ఇవ్వడానికి అనుమతించబడినందుకు తాము సంతోషంగా ఉన్నామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. అయితే, టీటీడీ అధికారులు ఏపీ ముఖ్యమంత్రి ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదని చంద్రబాబుకి నివేదించారు. ఈ విషయమై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో సురేఖ రాశారు.

తెలంగాణ ప్రజాప్రతినిధులు, తిరుమల వేంకటేశ్వరుడి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంపై తీవ్ర గందరగోళం నెలకొంటుందని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయాన్ని వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి, సదరు ఆదేశాలను సక్రమంగా పాటించేలా టిటిడి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో చంద్ర బాబు జోక్యం తెలంగాణకు చెందిన చాలా మంది భక్తులలో ఆనందాన్ని నింపుతుందని నివేదించారు.

తెలంగాణ నుండి తిరుమలను సందర్శించే భక్తుల సంఖ్య ఈ మధ్య బాగా పెరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా, తెలుగు ప్రజల భక్తి...ముఖ్యంగా తెలంగాణ ప్రజల భక్తి తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిపై తగ్గలేదని మంత్రి నొక్కి చెప్పారు.

# రైతులకు డ్రోన్స్

**మొదటి పేజీ తరువాయి..**

మరొకసారి టెస్ట్ చేయటం జరిగింది.

ఆ డ్రోన్స్ నిర్దిష్ట వేగం , కచ్చితమైన ఎత్తు మరియు వ్యవసాయ అవసరాలకు అనుగుణమైన డ్రోన్స్ మాత్రమే ఆమోదించారు.ఈ టెస్టింగ్ లో ఆమోదించిబడని డ్రోన్స్‌ను తర్వాత ఎంపన్నేల్మెంట్‌కు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.వ్యవసాయ శాఖ డ్రోన్ దీదీ ద్వారా గడిచిన అనుభవాన్ని పరిశీలించి ఈ సారి డ్రోన్ అందించడంలో కొన్ని ప్రత్యేక అవసరాలను పేర్కొంది. ఇందులో ఒక డ్రోన్ యూనిట్ 4 సెట్లు ఆదనపు బ్యాటరీ లతోపాటు స్పేర్స్ ను రైతులకు అందించాలని నిర్ణయించారు.ఈ యూనిట్ లో ఉన్న బ్యాటరీ లను ఒకసారి ఛార్జ్ చేస్తే 20 ఎకరాలు స్ప్రే చేయవచ్చు అని తెలిపారు. ఈ యూనిట్ ద్వారా రైతులకు అదనంగా లాభం చేకూరుతుంది. రైతులకు సకాలంలో సేవలు అందించటానికి వ్యవసాయ శాఖ ప్రతి జిల్లాలో ఒక రిపేర్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి అని నిర్ణయించింది.దీనితో పాటు ప్రతి డ్రోన్ కు 3 సంవత్సరాలు AMC అందించాలని కంపనీ కి తెలిపారు. ఈ యూనిట్ ఖర్చులోనే రైతుకు DGCA ఆమోదించిన సర్టిఫికెట్ అందిస్తున్నామని తెలిపారు.కమిటీ ద్వారా ఆమోదించిన కంపెనీ లు SMAM స్కీం ద్వారా రైతులకు డ్రోన్ అందించే యోచన వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది.

డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 12, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

### 95.44 లక్షల గ్రామీణ గృహాలకు తాగునీరు లక్ష్యంగా


# జల్ జీవన్ మిషన్ కోసం రూ.2800 కోట్ల కేటాయింపు

**గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన కేంద్ర జల్ జీవన్ మిషన్**

**“ 2028 వరకు పొడిగించేలా కేంద్రాన్ని ఒప్పించిన కూటమి ప్రభుత్వం**

జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్ర వాటా కోసం బడ్జెట్లో రూ.2,800 కోట్లు కేటాయింపు





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025

# రైతులను ఆదుకోవడంలో కూటమి వైఫల్యం

- కూటమి పాలనలో వ్యవసాయంపై దారుణ నిర్లక్ష్యం
- అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో మాట్లాడిన వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**అమరావతి:** రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్ లో ఆమె మాట్లాడుతూ అడుగడుగునా రైతులను మోసం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు పెట్టుబడి సాయం లేదు, మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతన్నలు కుదేలవుతున్నా ఈ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.

శాసనమండలిలో ఈ రోజు వ్యవసాయంపై జరిగిన లఘు చర్చల్లో రైతన్నల పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య దోరణి బయటపడింది. రైతులను ఆదుకోవడంలో, అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం దారుణంగా విఫలమయ్యింది. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు మేనిఫేస్టోలో చాలా స్పష్టంగా అన్నదాత సుఖీభవ పేరుతో పెట్టుబడి సాయంగా ప్రతి రైతుకు ఏటా రూ.20 ఇస్తామని చెప్పారు. దానిలో ఆరువేల రూపాయలు కేంద్రం ఇస్తుంది, మిగిలిన రూ.14 వేలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇస్తామని ఎక్కడా చెప్పలేదు. ఇప్పుడు తాజాగా బడ్జెట్లో కేటాయింపుల్లో కేంద్రం ఇచ్చే దానితో కలిపి అని చెప్పడం రైతులను మోసం చేయడమే.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఎక్కడా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మరోవైపు పంట నష్టపోయిన సందర్భంలో రైతులను ఆదుకునే చర్యలు ఎక్కడా కనిపించడం లేదు. ఒకవైపు ప్రకృతి ప్రతికూలత, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రెండు విధాలుగా రైతులు నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వం కాలనాగులా రైతులను కాటేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు కావొస్తోంది. పంట విస్తీర్ణం 86 లక్షల ఎకరాల నుంచి 70 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. దీనిలో తుఫానులు, వరదలు, కరువు వల్ల మరో పదిలక్షల ఎకరాల్లో సాగు దెబ్బతిన్నది.

ఈ తరుణంలో రైతులకు పంట నష్ట పరిహారం, పెట్టుబడి సాయం అందించాల్సి ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో నాసిరకం విత్తనాలు, ఎరువులతో రైతులు దగా పడుతున్నారు. నాణ్యమైన విత్తనాలు ఎక్కడా అందుబాటులో లేకుండా పోయాయి. కనీసం పండించిన పంటకు మద్దతుధర లేకుండా పోయింది. మిర్చి, టమాట, ధాన్యంకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారు. మార్కెట్ ఇంట్రవెన్షన్ కింద కనీసం ప్రభుత్వం పంట కొనుగోళ్ళు చేయడం లేదు.

వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మిర్చి పంట క్వింటాకు రూ.21,000 నుంచి రూ.27,000 వరకు ధర పలికేది. ఇటీవల మిర్చి రేటు క్వింటా రూ.9 వేలకు పడిపోయింది. వైయస్ జగన్ గారు గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్ళి రైతులను పరామర్శించిన తరువాతే కూటమి ప్రభుత్వానికి మిర్చి రైతుల గోడు వినిపించింది. మిర్చి కొనుగోళ్ళకు కేంద్రానికి లేఖ రాశామంటూ ముఖ్యమంత్రి ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అలాగే టమోటా ధరలు దారుణంగా పతనమయ్యాయి. కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఒక్క కిలో కూడా కొనుగోలు చేయలేదు. ఆలాగే పత్తి ధర గత ఏడాది క్వింటా రూ.10వేలు ఉంటే ఈ రోజు రూ.5 వేలు దాటడం లేదు.




గత ఏడాది జూలైలో ప్రకృతి ప్రతికూలత వల్ల 44,578 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దీనిలో నష్టపోయిన 31,666 మంది రైతులకు పరిహారం కింద రూ. 31.53 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అలాగే అక్టోబర్‌లో 25,152 ఎకరాల్లో 16,504 మంది రైతులు మొత్తం రూ.14.42 కోట్లు నష్టపోయారు. నేటికీ వారికి పరిహారం ఇవ్వలేదు. అలాగే ఖరీఫ్ లో కరువు వల్ల 2,36,205 ఎకరాల్లో మొత్తం 1,41,389 మంది రైతులకు గానూ రూ.143.10 కరువు సాయం అందించాల్సి ఉన్నా, నేటికీ ఇది చెల్లించలేదు.

అలాగే నవంబర్ నెలలో పెయింజల్ తుపాను వచ్చింది. దీనివల్ల మొత్తం 21,713 ఎకరాల్లో పంట దెబ్బతిన్నది, మొత్తం 14,437 మంది రైతులు రూ.11.43 కోట్లు నష్టపోయారు. డిసెంబర్ లో అధికవర్షాల వల్ల 16,173 ఎకరాల్లో 10,118 మంది రైతులు నష్టపోగా వారికి రూ.7.61 కోట్లు పరిహారం చెల్లించలేదు. అలాగే 2023-24 రబీ సీజన్ లో ప్రకృతి వైపరీత్యాల వల్ల 4,12,803 ఎకరాల్లో 1,58,470 మంది రైతులు నష్టపోయారు. వారికి రూ.164.05 కోట్లు పరిహారం ఇవ్వాల్సి ఉన్నా, నేటికీ దానిని ఇవ్వలేదు. ఇంత దారుణంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని ఉద్దరిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి చెప్పడం దారుణం.

వైయస్‌ఆర్‌సీపీ హయాంలో విత్తనం నుంచి విక్రయం వరకు ప్రభుత్వమే చూసుకునేది. ఆర్బీకేల ద్వారా రైతులకు అండగా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వైయస్‌ఆర్‌సీపీ హయాంలో వ్యవసాయ రంగంలో 12.97 శాతం వృద్ధి రేటు సాధించడం జరిగింది. ఉచిత పంటల బీమా పథకం ద్వారా రైతులను ఆదుకున్నారు. సున్నావడ్డీ రుణాలు, ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించారు. కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. ఈ-క్రాప్ ద్వారా పంటల దిగుబడులను గుర్తించడం, గిట్టుబాటు ధరలను కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ధరలు పతనమైన సందర్భాల్లో ప్రభుత్వమే నేరుగా పంటలను కొనుగోలు చేసింది.

# అర్హులైన వైద్యులు ప్రొఫెసర్లుగా చేరేలా చర్యలు తీసుకోవాలి

- వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఆదేశం
- 28 మంది ప్రభుత్వ వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి
- 32 శాతం అర్హులు పదోన్నతులు పొందడానికి నిరాకరణ
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 33 శాతం ప్రొఫెసర్ పోస్టులు ఖాళీ

**అమరావతి:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 33 శాతం ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, తాజా ప్రమోషన్ల ప్రక్రియలో అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందడానికి నిరాకరించారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అర్హులైన వైద్యులు ప్రొఫెసర్లుగా బాధ్యతల్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

12 క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీలను గుర్తించి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించేందుకు అర్హులైన 28 మంది అసోసియేట్ ప్రొఫెసర్లను కౌన్సెలింగ్ కు పిలిచారు. పదోన్నతికి సంబంధించి అభ్యర్థులు కౌన్సిలింగ్ లో సంసిద్ధతను వ్యక్తం చేయాల్సి ఉండగా, అర్హులైన 28 మందిలో 19 మంది మాత్రమే ప్రమోషన్ పొందేందుకు అంగీకరించారు. మిగతా 9 మంది తమకు కేటాయించిన కాలేజీలు నచ్చకపోవడంతో ప్రమోషన్ తీసుకునేందుకు వారు నిరాకరించారు. అంటే అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది ప్రొఫెసర్లుగా పదోన్నతిని తిరస్కరించారు. మిగిలిన 9 మందికి కూడా ఖాళీల ఆధారంగా పదోన్నతి కల్పించినప్పటికీ వారు ప్రొఫెసర్లుగా చేరలేదు.

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో (జీఎంసీ) 841 ప్రొఫెసర్ పోస్టులుండగా, 33 శాతం పోస్టులు ఖాళీగా ఉండడంపై వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని వైద్య,రోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని మంత్రి ఆదేశించారు.

తాజాగా ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన వారిలో జనరల్ సర్జరీ, సైకియాట్రీ విభాగంలో నలుగురు చొప్పున, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, అనస్థీషియాలో ముగ్గురు చొప్పున ఉన్నారు. ఆర్థోపెడిక్స్, పల్మనరీ మెడిసిన్, రేడియాలజీ, కమ్యూనిటీ మెడిసిన్లో ఇద్దరు చొప్పున, ఈఎన్టీ, అనాటమీ, ఫార్మకాలజీలో ఒక్కొక్కరు చొప్పున పదోన్నతులు పొందారు.




మూడేళ్ల బోధనానుభవం, ప్రసిద్ధ జర్నల్స్ లో 2 ప్రచురణలున్న అసోసియేట్ ప్రొఫెసర్లు... ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందడానికి అర్హులు. ఇటీవలి కాలంలో ప్రొఫెసర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు పెద్ద సంఖ్యలో మంజూరైనందున ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానీ, అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది తమకు అనుకూలమైన చోట పోస్టులు దక్కకపోవడంతో ప్రొఫెసర్ పోస్టుల్లో చేరకపోవడం పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

పదోన్నతులు అంగీకరించకపోవడానికి కారణం....గతంలో ఇలాంటి తిరస్కణలు రెండు సార్లు మాత్రమే అనుమతించగా, అర్హులైన అభ్యర్థులు ఎన్ని సార్లైనా పదోన్నతుల్ని నిరాకరించడానికి గత కొంత కాలంగా అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి తగిన చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు.

# ప్రకాశం జిల్లాలో రెండు ఆల్ట్రా మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు



- ఒక్కొక్క సోలార్ ప్లాంట్ తో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024 తో 7.5 లక్షల మందికి ఉపాధి
- 100 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి:** ప్రకాశం జిల్లాలో రెండు ఆల్ట్రా మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. శాసనసభలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి మంగళవారం సమాధానం చెప్పారు.

దీనికి సంబంధించి ఆయన సభలో మాట్లాడుతూ... రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాయలసీమ తరువాత ప్రకాశం జిల్లానే అత్యంత అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా దొనకొండ, చంద్రశేఖరపురం ప్రాంతాల్లో మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఒక్కో ప్లాంట్ నిర్మాణానికి సుమారు 5,500 ఎకరాల భూమి అవసరమని తెలిపారు. ప్లాంట్ల నిర్మాణానికి భూ కేటాయింపులకు సంబంధించి ఇప్పటికే ప్రకాశం జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక కోరామన్నారు. కలెక్టర్ నివేదిక తరువాత సోలార్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపడుతామని మంత్రి చెప్పారు. ఒక్కో సోలార్ విద్యుత్ ప్లాంట్ ద్వారా సుమారు 1,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు.

### ఐసీఈ -2024 పాలసీ గేమ్ ఛేంజర్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024 (ఐసీఈ) ద్వారా పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశాభవం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఐసీఈ పాలసీ ద్వారా 100 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి సభాముఖంగా సభ్యులకు వివరించారు.



# ఇక జిల్లాకో ప్రత్యేక అధికారి

- సరికొత్త పాలనా వ్యవస్థకు సిఎం చంద్రబాబు శ్రీకారం
- ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలు బాధ్యతలు

**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల్ని సమర్థంగా అమలు చేసేందుకు, పరిపాలనను బలోపేతం చేసేందుకు, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని జిల్లాలకు ఇన్చార్జులుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారులను జోనల్ ఇన్చార్జులుగా నియ మించింది.

### జిల్లా ఇన్చార్జులుగా నియమించిన అధికారుల బాధ్యతలు

- ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో పాల్గొని జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి.
- 15 రోజులకోసారి జిల్లా అధికారులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించాలి.
- గ్రామాల్లో పర్యటించాలి. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో రాత్రి బస చేయాలి.
- ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలి. తగు చర్యలు చేపట్టాలి.
- నెలవారీ పురోగతి నివేదికను జోనల్ ఇన్చార్జి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి.

### జోనల్ ఇన్చార్జుల బాధ్యతలు

- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించాలి.
- నెలవారీ సమీక్షలు నిర్వహించాలి.
- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పాల్గొనాలి. (ఉదా: ప్రతి నెల
- 1న పింఛన్ల పంపిణీ. ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర)
- నెలకోసారి గ్రామాలను సందర్శించి అక్కడ రాత్రి బస చేయాలి.
- పారిశ్రామికవేత్తలు, రైతులు, లబ్దిదారులు, ప్రజాప్రతి నిధులు, పన్ను చెల్లింపుదారులతో చర్చలు నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్లు, కీలక అధికారులకు పరిపాలనా సంబంధిత శిక్షణ అందించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిని సమీక్షించాలి.
- ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అవాంతరాలను గుర్తించి, జాప్యానికి కారణాలను విశ్లేషించాలి.
- ముఖ్యమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, వ్యయాన్ని సమీక్షించాలి.
- జిల్లా పురోగతి, సమస్యలు, సిఫారసులను ముఖ్య కార్యదర్శికి నివేదించాలి.

### జోనల్ ఇన్ఛార్జ్ అధికారులు వీరే

- శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాలతో కూడిన జోన్ కు బి.రాజశేఖర్
- తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాతో కూడిన జోన్ కు అజయ్ జైన్
- కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలతో కూడిన జోన్ కు జి.సాయిప్రసాద్
- ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలతో కూడిన జోన్ కు ఎం.టి.కృష్ణబాబు
- వైఎస్సార్, కర్నూలు, శ్రీసత్యసాయి, నంద్యాల, అనంతపురం జిల్లాలో కూడిన జోన్ కు జి.అనంతరాము

# గ్రంథాలయాల ఆధునీకరణకు చర్యలు

- ప్రాచీన పత్రాలు రప్పించేందుకు కృషి : మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర విభజన తర్వాత 50 శాతం ప్రాచీన పత్రాలు రాష్ట్రానికి బదిలీచేశారని, మిగిలినవాటిని రప్పించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్టు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రాచీనపత్ర భాండాగారం నుంచి అధికారిక పత్రాలు, శాసనాలు, రికార్డులు రాష్ట్రానికి రప్పించే అంశంపై శాసన సభలో మంత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... తెలుగుజాతి చరిత్ర పరిరక్షణకు ఆర్కైవ్స్, ఓరియంటల్ మ్యానుస్క్రిప్ట్ లైబ్రరీ, డిస్ట్రిక్ట్ గజెట్స్ అనే మూడు సంస్థలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావు వంటి మహనీయులు రాసిన లేఖలు ఆర్కైవ్స్ ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఈ అంశాన్ని షెడ్యూలు 10లో చేర్చారు.

జాతి సంపదను కాపాడాకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... లైబ్రరీస్ పై మూడు సార్లు రివ్యూ చేశాం, ఆర్కైవ్స్ పై వెనుకబడి ఉన్నాం. ఇది చాలా సీరియస్ గా తీసుకోవాల్సి అంశం. 10 వషెడ్యూలులో ఈ సంస్థ ఉంది. 1769 నుంచి 1953వరకు రికార్డులన్నీ మనకు వచ్చాయి. మొత్తం 15 కేటగిరిల రికార్డులకుగాను 7 కేటగిరిలు ఇచ్చారు. రెండు కాపీలు ఉన్నవి ఒకటి మనకు ఇచ్చారు. ఒకే ఒక కాపీ ఉన్నవాటిపై చర్చించాల్సి ఉంది. డిజిటలైజ్ చేసి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తాం. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరాం, అవసరమైతే సిఎస్ఆర్ నిధులు తెచ్చి పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేస్తాం. పెద్దఎత్తున డిజిటలైజేషన్ చేపట్టాల్సి ఉంది. 24,347 చదరవు అడుగుల అద్దె భవనంలో ప్రస్తుతం ఆర్కైవ్స్ విభాగం పనిచేస్తోంది, అక్కడే రికార్డులన్నీ నిర్వహిస్తున్నాం.

రాష్ట్రవిభజన తర్వాత మనకు సెంట్రల్ లైబ్రరీ లేనందున అమరావతిలో భూమి కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరాం. అక్కడే ఆర్కైవ్స్ పరిరరక్షణపై దృష్టి పెడతాం. ఆర్కైవ్స్ పై శాసన సభ్యులతో కమిటీ ఏర్పాటుచేస్తాం. టెక్నాలజీ జోడించి, ఆర్కైవ్స్ పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టే అంశాన్ని పరిశీలిస్తాం. డిజిటలైజేషన్‌పై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది, ఓరియంటల్ మ్యానుస్క్రిప్ట్ లైబ్రరీ నుంచి రికార్డులను రప్పించే కార్యక్రమాన్ని ఈఏడాది పూర్తిచేస్తాం. డిస్ట్రిక్ట్స్ గజెట్స్ మంగళగిరికి వచ్చాయని సమాచారం ఉంది. పెండింగ్ ఉన్న వాటిని రప్పించేందుకు చర్యలు చేపడతాం. పాదయాత్ర సమయంలో గ్రంథాలయాల అవసరం తెలుసుకున్నా. వివిధ అంశాలపై చర్చించడానికి లైబ్రరీ వేదిక ఉంటుందని తెలుసుకున్నా.



అధికారుల కొరత ఉంది. గ్రామ, నియోజకవర్గ, జిల్లా, ప్రాంతీయ, సెంట్రల్ లైబ్రరీలు ఎలా ఉండాలనే విషయమై చర్చిస్తున్నాం. నేషనల్ ఆర్కియాలజీ అధ్యయనం చేసి, వచ్చే సంవత్సరం గ్రంథాలయాల ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపడతామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... భాషా, సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది, గౌతమి లైబ్రరీ కాపాడటానికి 13 ఏళ్లు పట్టింది. వీటి పరిరక్షణకు బడ్జెట్ తక్కువగా ఉంది. గతంలో రాజారామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ నిధులిచ్చేవారు. లైబ్రరీల్లో విలువైన పుస్తకాలు కొనుగోలు చేయాలని కోరారు.

# 'తెలుగు' సోషల్ సైనికులారా.. ఇవి తెలుసుకోండి!

కొంతమంది ఉంటారు...

మంచిని చెప్పలేరు, చెడుని ఎదిరించలేరు, ఇంటికి వెళ్లి బాత్ రూమ్ లో పెద్దగా అరుస్తుంటారు..

వాడు ఎదవ, ఏం పీకలేదు, గోకలేదు... అంటూ....




టీడీపీలో అతిగాళ్ళు కొందరు ఉన్నారు.

సోషల్ మీడియాలో గంగిరెద్దులల్లే ఊగిపోవడం మాత్రమే వచ్చు.

పిచ్చినాయళ్ళు.. సోము అప్పుడేదో అన్నాడని గింజుకుంటున్నారు.

సో వి సిగ్గు విడిచి, చంద్రబాబుగారి కాళ్ళ మీద పడ్డాడు అని చెప్పరు?

9నెలల్లో చంద్రబాబు చేసిన మంచి మాత్రం చెప్పరు.

జగన్ నెలకోసారి నత్తిగా మాట్లాడితే అతన్ని ట్రోల్ చేయడం తప్ప ఏమి రాదు ఈ సోషల్ మీడియా పులులకు.

మన ఇంటిలో అందరిని బ్యాలెన్స్ చేసుకోవడానికి మనం ఎంత ఒత్తిడికి లోనవుతాము?

నీకు ఉన్నట్టు ఆయనకు 24గంటలు మాత్రమే ఉన్నాయి.

నీకు ఉన్నట్టు ఆయనకు ఒకటే మెదడు ఉంది.

నీకు ఉన్నట్టు ఆయనకు భార్య, కొడుకు, కోడలు, మనవడు ఉన్నారు.

నువ్వు నీవాళ్ళతో గడిపినట్టు అయన కూడా ఫ్యామిలీతో గడపవచ్చు.

జీవితంలో గడిచిపోయిన కాలం తిరిగిరాదు.

అయినా అవన్నీ వదిలేసి రాష్ట్ర ప్రజల కోసం అయన పని చేస్తుంటే, ఆయనను విమర్శిస్తూ కాలం వెళ్ళబుచ్చుకుంటూ శునకానందం పొందుతున్నారు కొందరు. అంతే కానీ రాష్ట్రం తిరిగి దారిలో పడుతోందని కొద్దిగా అయినా ఆనందం లేదు.

కొందరు సోషల్ మీడియా పెద్దలు పోస్టులు పెడుతూ ఉంటారు. బాబు ఇది చెయ్యలేదు. అది చెయ్యలేదు. వాడిని బొక్కలో వెయ్యలేదు అని..

అవే ముఖ్యమా? రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?

అలోచించి పోస్టులు పెట్టండి పెద్దలారా.. రాష్ట్రభివృద్ధికి సలహాలు ఇవ్వండి.

ఆర్ధికంగా అణిగిపోయిన రాష్ట్రాన్ని మరల దారిలో పెట్టగల సమర్థులుంటే చెప్పండి.

జగ్గు లాంటి చచ్చినపాముని చూసి భయపడుతూ... అందరిని భయపడేలా చేస్తున్నారు అతిగాళ్ళు.

- రవీంద్ర తీగల

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025 ||

## హలాల్‌కు భిన్నంగా జట్కా..మల్హార్ సర్టిఫికేషన్

- జట్కా మటన్, చికెన్ వ్యాపారులకు మల్హార్ సర్టిఫికెట్
- మాంసంలో ఎక్కడా కల్తీ ఉండదు



**ముంబయి:** ముస్లిం హలాల్ మాదిరిగా, మహారాష్ట్ర సర్కారు హిందువుల కోసం జట్కా అమలులోకి తీసుకువచ్చింది. మాంసం తినే హిందువులు మల్హార్ సర్టిఫికేషన్ ఉన్న దీనినే కొనుగోలు చేయాలని ప్రకటించింది. దీనితో ఇప్పటివరకూ హలాల్‌పై అసంతృప్తి ఉన్నప్పటికీ, విధిలేక హలాల్ మాంసం తింటున్న హిందువులకు ఇది ఓ ఊరట.

జట్కా మటన్ షాపుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వం మల్హార్ సర్టిఫికేషన్‌ను ప్రవేశపెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను తీసుకొచ్చింది. ఈ సర్టిఫికేషన్ కేవలం హిందువులు నడిపే మాంసం దుకాణాలకు మాత్రమేనని ఫిషరీస్ మంత్రి నితీశ్ రాణే ప్రకటించారు. మాంసంలో ఎక్కడా కల్తీ ఉండదని చెప్పారు.


హలాల్ సర్టిఫికేషన్ లాంటిదే మల్హార్ సర్టిఫికేషన్. హలాల్‌లో షరియా, ఇస్లామిక్ చట్టాలకు అనుగుణంగా మాంసాన్ని రెడీ చేస్తారు. ఒక జంతువును తినేందుకు ముందు దానిని ఒక నిర్దిష్ట పద్ధతిలో బలి ఇవ్వాలని ఇస్లాం చెబుతుంది. అయితే, హలాల్‌కు భిన్నంగా జట్కాలో ఒకే దెబ్బతో నొప్పి లేకుండా జంతువును బలి ఇస్తారు.

మల్హార్ సర్టిఫికేషన్ వెబ్‌సైట్ ప్రకారం జట్కా మటన్, చికెన్ వ్యాపారులకు మల్హార్ సర్టిఫికెట్‌ను ఇస్తారు. ఇందులో హిందూ సంప్రదాయం ప్రకారం మేక లేదా, గొర్రెను బలి ఇస్తారు. ఆ తర్వాత మాంసాన్ని సిద్ధం చేస్తారు. ఈ మాంసం ప్రత్యేకంగా హిందూ ఖాతిక్ కమ్యూనిటీ విక్రేతల వద్ద లభిస్తుంది. కాబట్టి మల్హార్ ధ్రువీకరించిన విక్రేతల నుంచి మాత్రమే మటన్ కొనుగోలు చేయాలని కోరుతున్నట్టు వెబ్‌సైట్ పేర్కొంది.

జట్కా మాంసం సరఫరాదారుల కోసం ప్రత్యేకంగా 'మల్హార్ సర్టిఫికేషన్ డాట్ కామ్' అనే వేదికను ఏర్పాటు చేస్తున్నట్టు రాణే తెలిపారు. దీనిని ప్రత్యేకంగా హిందువులు నిర్వహిస్తారని, మల్హార్ సర్టిఫికేషన్ లేని దుకాణాల్లో హిందువులు మాంసం కొనవద్దని మంత్రి చెప్పారు.

## జోగులాంబ ఆలయ పూజారిపై
## మంత్రి కొండా సురేఖ విచారణకు ఆదేశం

- మంత్రిని కలిసి సస్పెండ్ చేయాలని కోరిన అర్చకులు, స్వామిజీలు, విహెచ్‌పీ
- తక్షణం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించిన కొండా సురేఖ
- దేవాదాయ శాఖ కమిషనర్ ఆఫీసు ముందు భారీ ఆందోళన చేసిన అర్చకులు, స్వామీజీలు



**హైదరాబాద్:** జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ, ఈఓ పురేందర్ అవినీతి పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. హైదరాబాద్ బొగ్గులకుంటలో జరిగిన ఈ ఆందోళనకు కొత్తకోట ఆశ్రమ అర్చకుడు శివానంద స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

శక్తిపీఠాలలో ఒక పీఠం అయిన అలంపూర్ జోగులాంబ ఆలయ పవిత్రతను కాపాడాలన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ పై క్రిమినల్ కేసులు వున్నందున..వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా ఆనంద్ శర్మపై ఆరోపణలు వస్తున్నా.. దేవాదాయ శాఖ ఉన్న తాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆందోళనలో పాల్గొన్న వారు మండిపడ్డారు. ఆలయంలోని ఆభరణాల మాయం, పూజారి, EOల అవి నీతిపై ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపితే..నిజాలు బయట పడ తాయన్నారు.

ఆ తర్వాత అక్కడి నుంచి మినిస్టర్ క్వార్టర్స్‌లో దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. వెంటనే పూజారి ఆనంద్ శర్మను విధుల నుంచి తప్పించాలని కోరారు. అరగంటపాటు అర్చకులు, స్వామిజీలు చెప్పిన విషయాలు విన్న మంత్రి కొండ సురేఖ ఆలయ ప్రతిష్టను కాపాడతామని హామీ ఇచ్చారు. ఆనంద్ శర్మపై విచారణకు ఆదేశించారు. తక్షణం విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశించారు.

## ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ?

- కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చింది
- తెలంగాణలో పంటల దుస్థితిపై ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన



**హైదరాబాద్:** నాడు – నడి ఎండాకాలంలో మత్తల్లు దుంకిన చెరువులు నేడు – నీళ్లు లేక వెలవెలబోతున్నాయి.నాడు – కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు అండగా నిలిచిన కేసీఆర్

నేడు – ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతున్న కాంగ్రెస్.

నాడు – సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషం.

నేడు – 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు

నాడు – కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం

నేడు – అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించిన కాంగ్రెస్ సర్కార్

అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు తిరోగమనంలో వ్యవసాయం

సాగునీళ్లు లేక ఎండుతున్న పంటలు .. మండుతున్న రైతుల గుండెలు.

కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చింది.

తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన నేపథ్యంలో, నామినేషన్ అనంతర స్క్రూటినీ కార్యక్రమాన్ని ముగించుకున్న డాక్టర్ దాసోజు శ్రవణ్, మంగళవారం నాడు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ని కుటుంబ సమేతంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు.



## మానవసేవే మాధవసేవ

- కుష్టు వ్యాధి రహిత సమాజం నిర్మిద్దాం.
- వ్యాధిగ్రస్తులకు దుస్తులు, పండ్లు పంపిణీ
- అన్ని కుటుంబాలకు ఉచితంగా కుళాయి కనెక్షన్
- నియోజకవర్గ ప్రజలందరి రుణం తీర్చుకుంటాం.
- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం:** సమాజంలో మనిషై పుట్టిన ప్రతి ఒక్కరు సాటి మనిషికి సహాయం చేయాలని, అపుడే ఆత్మ సంతృప్తి కలుగుతుందని, అందుకే మానవ సేవే –మాధవ సేవగా పెద్దలు చెబుతారని "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం సువార్త పేటలో కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా అంగవైకల్యం, నివారణ మరియు చికిత్స కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

అన్ని జన్మల్లో మానవ జన్మ అతి పవిత్రమైనదని, కష్టంలో, ఆపదలో ఉన్న సాటి వారికి సహాయం చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు. కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. లెప్రసి కాలనీలో ఉన్న సమస్యలన్నిటిని తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా సువార్తపేట కాలనీలో నివాసం ఉంటున్న 36 బాధిత కుటుంబాలకు వారి అనారోగ్యం రీత్యా వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా పది రోజుల్లోగా వేయిస్తానని సత్యం హామీ ఇచ్చారు.

టెన్త్ పైబడి చదువుకున్నవారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇతర ఏ సమస్యలున్న నేరుగా మంత్రి సుభాష్ లేదా తమ ఫౌండేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించిన రామచంద్రపురం నియోజ వర్గ ప్రజల ఋణం తీర్చుకునే క్రమంలో పలు సేవా కార్యక్రమాలు మంత్రి సుభాష్ తమ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, మున్సిపల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీకాంత్, లెప్రసీ జిల్లా నోడల్ అధికారి చిక్కాల సూర్యరావు, ఫిజియోథెరపిస్ట్ రంగనాథం, గౌరీ శంకర్, జేపీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జంట నగరాల దాహార్తి తీరుస్తాం



- మంత్రి శ్రీధర్ బాబు
- ఉప్పల్‌లో రూ.42 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**హైదరాబాద్:** ఉప్పల్‌తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ఎన్ని నిధులైన అందిస్తాం. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు తో పాటు గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి, వాతావరణం కు తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళన కు ప్రభుత్వం స్వీకారం చుట్టింది. పేదరిక నిర్మూలన ప్రజల విద్య వైద్యం కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.

ప్రపంచంలోని పారిశ్రామిక దేశాలకు దీటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధితో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని ముడి వేస్తున్నాం.

గోదావరి, కృష్ణ జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తాం. పిడిఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసింది. పిడిఆర్ ఇంకా ప్రారంభం కాలేదు. వారికి సంబంధించిన అవినీతి బయటపడుతుందని కేటీఆర్ విమర్శలు ఆరోపణలు చేస్తున్నారు. నిధుల కొరత వెంటాడుతున్నా, నిధులు లేకున్నా గ్రేటర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం.

రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైన సూచనలు, సహకారాన్ని తీసుకుంటాం.

### మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు: మహేందర్ రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గంలో 42 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి శ్రీధర్ బాబు,, నియర్ విజయలక్ష్మి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నాతో కలిసి ప్రారంభించడం సంతోషం. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ఉప్పల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు ఇచ్చాం. ఉప్పల్ పరిసరాల్లోని జిహెచ్ఎంసి ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను పార్టీలకు అతీతంగా అందిస్తాం. ఉప్పల్ తో పాటు పొరుగునే ఉన్న ఎల్బీనగర్, ఇటు మేడ్చల్ జిల్లాలోని ఇతర ప్రాంతాలకు అవసరమైన అభివృద్ధి నిధులను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి, శ్రీధర్ బాబు సహకారంతో అందించేందుకు కృషి చేస్తా.

## పసుపు రైతుల బాధలు పట్టవా... రేవంత్ రెడ్డి?

- రైతుల కన్నీళ్లు తుడిచే బాధ్యత లేదా మీకు ?
- పసుపుకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారు
- క్వింటాలు పసుపుకు రూ 15 వేల ధర కల్పిస్తామన్న హామీ ఏమైంది ?
- రూ.15 వేలు చెల్లించి ప్రభుత్వమే పసుపును కొనుగోలు చేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్



**హైదరాబాద్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతులను చిత్తు చేస్తున్నాయని, పసుపు రైతుల బాధలు, కష్టాలు పట్టవా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పంటకు గిట్టుబాటు ధర లేక పసుపు రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

గిట్టుబాటు ధరలు లేక నిజామాబాద్‌లో పసుపు రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారికి మద్ధతుగా మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవిత ప్రకటన విడుదల చేశారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నదని నిలదీశారు. మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదని ఎండగట్టారు.

క్వింటాలు పసుపుకు 15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు పసుపు కు కనీసం 9 వేలు రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బిజెపి, ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని, పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలవడం లేదని వివరించారు. పసుపుకు ధరలు పెంచు తామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్ర బండి సంజయ్ చెప్పారని, కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చే పసుపు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుని కలిసి నంద్యాల జిల్లాలో రైతుల సమస్యలు విన్నవించిన మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్ధన్ రెడ్డి.. నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిట్టా జయసూర్య.

## లిఫ్టులు-ఎస్కలేటర్ల బిల్లు-2025తో మరింత భద్రత

- పూర్తి అధ్యయనం తరువాతే చట్ట సభ ముందుకు బిల్లు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు – 2025తో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు –2025ను ప్రవేశపెట్టిన తరువాత ఆయన మాట్లాడుతూ.... ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగుతున్న పట్టణీకరణతో పాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్లు బిల్లు – 2025ను రూపొందించినట్లు వివరించారు.

లిఫ్టులు, ఎస్కలేటర్ల వినియోగంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని మంత్రి గొట్టిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల భద్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కొత్త బిల్లు చట్టరూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లును 2024లోనే తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక జీవితం అవసరం

- గోగుల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి
- వాసంశెట్టి సత్యం చే గోగుల్లమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు

**రామచంద్రపురం:** మానవ జీవితంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక జీవితం అవసరమని, తద్వారా మానసిక ప్రశాంతత పొంద వచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. వెలంపాలెం గ్రామంలో కొలువై, కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా ప్రసిద్ధిగాంచిన గోగుల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి వాసంశెట్టి సత్యం, ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ, సర్పంచ్ టేకుమూడి సత్యనారాయణ దంపతులు చేతుల మీదుగా మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు.

శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆడపడుచు అయినందున పసుపు కుంకుమ,సారె, పట్టు వస్త్రాలను ఆలయం నుంచి ఆలయ ఈఓ ఏవి దుర్గా భవాని, వేద పండితుల ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం రామచంద్రపురం నియోజవర్గం ప్రజలం దరిపై ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిపించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావు మీద అడ్డగోలుగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం

- బీఆర్ఎస్, హరీశ్‌రావుపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్



**హైదరాబాద్:** గాంధీ భవన్‌లో కూర్చొని బీఆర్ఎస్‌పై, హరీశ్ రావుపై అవాకులు చెవాకులు పేలిన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నాం. అత్యంత ప్రజాదరణ కలిగిన హరీశ్ రావు మీద అడ్డగోలుగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం. గల్లీ లీడర్ల గురించి, గల్లీల్లో ప్రెస్ మీట్లు పెట్టుకునే నీ చిల్లర స్థాయి ఎక్కడ? హరీశ్ రావు స్థాయి ఎక్కడ?

బిజేపీతో కుమ్మక్కై ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఓటమికి కారణం రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లి ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతున్నది. మహారాష్ట్ర, ఢిల్లీ, కరీంనగర్ వెళ్లి ప్రచారం చేసిండు. అడ్రస్ లేకుండా పోయింది కాంగ్రెస్. ఉన్న మాటంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు ఉలుకు? హరీశ్‌రావు చెప్పినట్లు కాంగ్రెస్‌లో ఉన్న బిజేపీ ఏజెంట్ రేవంత్ రెడ్డి. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండి నువ్వు మైనార్టీలకు చేసింది ఏమిటి ముందు దానికి సమాధానం చెప్పు? షాదీ ముబారక్ కింద తులం బంగారం ఏమైంది? మైనార్టీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? ఏడాదిన్నరలో 10కి పైగా మత ఘర్షణలు జరిగితే ఏం చేస్తుంది ఈ ప్రభుత్వం? మైనార్టీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ హామీ ఏమైంది? మైనార్టీ రెసిడెన్షియల్ల బిల్లులు చెల్లించక స్కూల్లకు తాళాలు వేసిన దుస్థితి కాంగ్రెస్ పార్టీలో వచ్చింది.

బీఆర్ఎస్ పార్టీ నాడు 16వేల కుట్టు మిషన్లు లబ్ధిదారులకు ఇస్తే, ఎన్నికల కోడ్ వల్ల మిగతా 4వేల కుట్టు మిషన్లు ఇవ్వలేక పోయాం. హరీశ్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్నపుడు నిధులు విడుదల చేసి తెచ్చిన ఆ కుట్టు మిషన్లపై ఉన్న కేసీఆర్ ఫొటోలను తొలగించి, రేవంత్ రెడ్డి ఫొటోలు అంటించి పంచిపెట్టారు. సిగ్గులేకుండా ప్రచారం చేసుకున్నారు. రంజాన్ వేళ అబద్దాలు మాట్లాడితే అల్లా క్షమించడు. హరీశ్ రావు వంటి మంచి మనుషుల మీద విమర్శలు చేయడం అంటే ఆకాశం మీద ఉమ్మేయడమే.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ బుధవారం 12, మార్చి 2025

## భీమవరం బధిర పాఠశాలలో పాపాత్మ ప్రిన్సిపాల్!

- మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు
- అర్ధరాత్రి వేళ వచ్చి, బూతుల తిట్లు
- స్కూల్ చుట్టూ పచ్చదనం నరికివేత
- సంపూర్ణ భోజనమూ పెట్టని వైనం
- విద్యార్థినివిద్యార్థులు, సిబ్బంది ఆందోళన






**భీమవరం, మహానాడు:** ఇక్కడ టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర బధిర పాఠశాలలోని ప్రిన్సిపాల్ తన విధులు విస్మరించి, పాపాత్ముడిలా తయారయ్యారు. విద్యాబోధన, పాలనా వ్యవహారాలు పక్కనపెట్టి మహిళా సిబ్బందిపై పడ్డారు. నిత్యం కామంతో లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారు. తమను అనరాని మాటలు అంటున్నారని, ఇంటికి వెళ్ళి భర్తకు కూడా చెప్పులేని మాటలు ప్రిన్సిపల్ అంటున్నారంటూ మహిళ సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు... హాస్టల్‌కు అర్ధరాత్రి వేళ వచ్చి మమ్మల్ని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారంటూ తెలిపారు. ఇదిలావుంటే, పాఠశాలలో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు మూగ, చెవిటి దివ్యాంగ పిల్లలు 80 మంది పైగా చదువుకుంటున్నారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలోని చెట్ల పళ్ళు తింటున్నారని పచ్చని చెట్లను సైతం కొట్టించడమే కాక టీటీడీ దేవస్థానం అందిస్తున్న భోజనం సైతం విద్యార్థులకు పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని బధిర విద్యార్థులు సైగలతో చెబుతున్నారు.



## అధికారులపై మంత్రి కొండపల్లి ఆగ్రహం

**అమరావతి:** పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇవాళ తన శాఖ అధికారులపై మండిపడ్డారు. మండలి సమావేశాల లిస్టింగ్స్‌లో తన ప్రశ్న ఉన్నప్పటికీ, అధికారులు సమాధానాన్ని సిద్ధం చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలి నుంచి బయటికొచ్చి ఏంచేస్తున్నారు? ఎందుకు సమాధానం ఇవ్వలేక పోయారో లిఖితపూర్వకంగా ఇవ్వండని సదరు అధికారులను ఆదేశించారు.

## జగన్ అసెంబ్లీకి రాజీనామా చేయాలి

- దేశం రెండుగా విడిపోయింది
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**అమరావతి:** వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకపోతే అసెంబ్లీకి రాజీనామా చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్ విభజన జరిగితే దక్షిణాదిలో కేవలం 14 సీట్లే పెరుగుతాయని, ఉద్తరాదిలో ఏకంగా 150 సీట్లు పెరుగుతాయని అన్నారు. కేంద్రంవైఖరి సరి కాదు. మరోఐదేళ్లు ఇలాగే పాలిస్తే దేశం రెండుగా విడిపోతుందని నారాయణ స్పష్టం చేశారు.

## స్టేట్ జి.ఎస్.టి అడిషనల్ కమిషనర్‌గా నూతలపాటి సౌమ్య

**గుంటూరు:** కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇండైరెక్ట్ టాక్సస్ అండ్ కస్టమ్స్ శాఖకు చెందిన ఐ.అర్.ఎస్ అధికారిణి నూతలపాటి సౌమ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర పన్నుల (జి.ఎస్.టి) విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా నియమితుల య్యారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.



సౌమ్య 2011 బ్యాచ్‌కు చెందిన సివిల్ సర్వీసెస్ ఐ.అర్.ఎస్ అధికారిణి. ఆంధ్ర ప్రదేశ్‌లో బాధ్యతలు స్వీకరించిన తేది నుండి మూడేళ్ల పాటు ఆమె డిప్యూ టేషన్‌పై రాష్ట్రంలో పనిచేస్తారు. సౌమ్య డిప్యూటేషన్‌ను క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.ప్రస్తుతం సౌమ్య గుంటూరులోని కస్టమ్స్ అండ్ జి.ఎస్ టి అప్పీల్స్ కమిషనరేట్‌లో అడిషనల్ కమిషనర్‌గా సేవలందిస్తున్నారు.

అంతకు పూర్వం విజయవాడలోని కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ గా కూడా బాధ్యతలు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త నియామకం చేపట్టడానికి సౌమ్య ను వెంటనే రిలీవ్ చేయాలని విశాఖపట్నం జోన్ సెంట్రల్ జి. ఎస్.టి చీఫ్ కమిషనర్ కు కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు కాపీ పంపించారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత
- బాక్సింగ్ క్రీడాకారినికి "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆర్థిక సహాయం.

**రామచంద్రపురం:** క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, విద్యతోపాటు క్రీడలకు కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తున్నదని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం నుంచి అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పేద కుటుంబానికి చెందిన వడ్డాది నళినికు "సత్యం వాసంశెట్టి ఫౌండే షన్ ద్వారా బాక్సింగ్ పోటీలకు సంబంధించిన ఫీజులో 20 శాతం నిధులును ఆర్థిక సహాయంగా సత్యం అందించారు. అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు



సన్నద్ధమవుతున్న నళిని.. రామచంద్రపురంతో పాటు, రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీస్సులు అందజేశారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించడంతోపాటు, క్రీడలకు సమయం కేటాయించాలని తద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఒత్తిడిను దూరం చేయవచ్చని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం అన్నారు.

### పూర్తిస్థాయి అధ్యయనం తరువాతే..

లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల చట్టాన్నిదేశంలోని 15 రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాన్నిపూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు – 2025 ను రూపొందించి చట్ట సభల్లో ప్రవేశ పెట్టామని ఆయన వివరించారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో పాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా సీసీ కెమెరాల వినియోగం, డేటాను భద్ర పరచడం వంటి వాటికి సంబంధించిన అంశాలన్నింటినీ బిల్లులో పొందుపరిచామని తెలిపారు. బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యులు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## విజయవాడలో ఘనంగా 54వ జాతీయ భద్రత వారోత్సవాలు

- జండాను ఆవిష్కరించి వారోత్సవాలు ప్రారంభించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- యాజమాన్యాల చేతిలో కార్మికుల ప్రాణాలు

**విజయవాడ:** ఎన్టీఆర్‌జిల్లా విజయవాడలో మంగళవారం ఉదయం 54వ జాతీయ భద్రత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైల్వే కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా 54 వ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే మహత్తరమైన బాధ్యతను తమపై వేసుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ముందుకొచ్చిన కొండపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ వారికి, అన్నివిధాల వారికి సహక రించిన మా డిపార్ట్మెంట్ అధికారులకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని నా కార్మిక లోక కుటుంబ సభ్యులందరినీ ఇలా కలవడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఏ రోజైతే నేను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాను ఆ రోజు నుండే ఈ రాష్ట్రంలో ఉన్న కార్మికులంతా నా కుటుంబ సభ్యుల కింద భావిస్తున్నాను. నా కుటుంబ సభ్యుల భద్రత నా బాధ్యతగా భావిస్తున్నాను.

అయితే ఈ వారోత్సవాలలో భాగంగా కేవలం కార్మికులకే కాకుండా సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులందరికీ కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. 54వ జాతీయ భద్రత వారోత్సవాలు సేఫ్టీ అండ్ వెల్ బీయింగ్ కృషియల్ ఫర్ వికసిత్ భారత్ 2047 అనే నినాదంతో ప్రారంభించడం జరిగిందన్నారు. అంటే కార్మికులు భద్రంగా ఉంటేనే రాష్ట్రం భద్రంగా ఉంటుంది. కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్ర ప్రదేశ్ కల సాకారం అవుతుంది అనే స్పష్టమైన సందేశం ఇందులో ఇమిడి ఉందన్నారు.ఈ కలను నిజం చేసే బాధ్యత యాజమాన్యాలపైన కార్మికులపైన అధికారులందరి పైన ఉందన్నారు.

యాజమాన్యాలు మరింత బాధ్యత తీసుకోవాలనీ, ఎందుకంటే ఎప్పుడైతే కార్మికుడు మీ పరిశ్రమలో అడిగి పెట్టాడో అప్పుడే అతడు ప్రాణం మీ చేతిలో ఉన్నట్టేనని చెప్పారు.అందుకే రోజు తప్పకుండా భద్రతా ప్రతిజ్ఞ ను పాటించి దానిపైన అవగాహన



కలిగించాలన్నారు. అలాగే భద్రత నియమాలని చాలా సరళమైన భాషలో కార్మికులందరికీ అర్థమయ్యేలా స్థానిక భాషలలో రూపొందించాలన్నారు.

రసాయన పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ రసాయనాల పట్ల,వాటి వలన జరిగే ప్రమాదాల పట్ల శిక్షణా తరగతులను నిర్వహించాలనీ,స్మోక్ అలారం,వంటి ప్రమాదాల్ని ముందుగానే పసిగట్టి నివారించేటట్లు టెక్నాలజీని వాడుకోవాలన్నారు. ఇందులో కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు.అందులోకార్మికులందరూ తప్పనిసరిగా సేఫ్టీ కిడ్స్ వేసుకునే పని ప్రాంతాల్లో తిరగాలి. నాకు ఒక కార్మికుడు హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు ఊడిపోతుంది అని చెప్పి పెట్టుకోవడం లేదని సమాధానం చెప్పాడన్నారు. జుట్టు కన్నా ప్రాణం గొప్పదని తెలుసుకోవాలన్నారు.

మీరు అశ్రద్ధగా ఉంటే మీతో పాటు చుట్టుపక్కల కార్మికుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలుసుకోవాలన్నారు. మీరు క్షేమంగా తిరిగి రావాలని మీ కుటుంబం మీ కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుందన్న విషయాన్ని మీరు ఎప్పుడూ గుర్తుంచుకోవాలనీ మంత్రి గుర్తు చేశారు.మొన్న ఒక పరిశ్రమంలోని ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదం జరుగుతున్న ప్రాంతాన్ని మిగతా కార్మికులంతా సెల్ఫీ తీసుకోవడం నా దృష్టికి వచ్చిందనీ, ప్రాణాలతో చెలగాటం ఆడే ఇలాంటి సరదాలు చేయకూడదనీ కార్మికులకు హితవు పలికారు.

ప్రభుత్వం ప్రభుత్వం కొన్ని కీలక బాధ్యతలు తీసుకుంటుందనీ దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి సలహాలు ఇవ్వడానికి వసుధ మిశ్రా నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ రిపోర్ట్ ఒక నెలలో కొలిక్కి వస్తుందనీ, వచ్చాక ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్యలను తూచా తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ రకంగా యాజమాన్యాలు కార్మికులు ప్రభుత్వ యంత్రాంగము అందరూ కలిసి జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే ముందుకు వెళ్లాల్సిందిగా మంత్రి కోరారు. కార్మిక లోకపు కల్యాణానికి శ్రామిక లోకపు సౌభాగ్యానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ మంత్రి వాసంశెట్టి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు కొండపల్లి ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రతినిధి రామచంద్రరావు, రామ్స్ ప్లాంట్ హెడ్ ఆశిష్ కుమార్, కెసిపి ప్లాంట్ హెడ్ మధుసూదన్ రావు, జాయింట్ చీఫ్ ఆఫ్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, ఉషశ్రీ, డి సి ఐ పి శివకుమార్ రెడ్డి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా సమైక్యత వాక్


అంతకుముందు ఉదయం విజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్ లో విద్యార్థులు కార్మికులతో కలసి సమైక్యత నడక కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం మాక్ నిర్వహించి మంత్రికి వందనాలు తెలిపారు. ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ కార్మికులను విద్యార్థులను అభినందించారు అనంతరం వారితో కలిసి పలహారం కార్యక్రమంలో పాల్గొని వారితో మాట్లాడుతూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం రైల్వే కమిటీ హాల్లో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

## దశలవారీగా 'మనబడి - మనభవిష్యత్తు పనులు'

- శాసన సభలో మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:**
రాష్ట్రంలో మనబడి – మన భవిష్యత్తు పథకంలో ఫేజ్1,2,3 కింద చేపట్టిన పనుల వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని దశలవారీగా పూర్తిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో మనబడి – మనభవిష్యత్తు పనుల పురోగతిపై వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి (కోవూరు), కోళ్ల లలిత కుమారి (ఎస్.కోట), గౌతు శిరీష (పలాస), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గత ప్రభుత్వం చేపట్టిన ఫేజ్–1,2 లోనే అనేక పనులు పెండింగ్ లో పెట్టారు. ఫేజ్–1,2 పనులు పూర్తిచేయడానికి రూ. 4,789 కోట్లు అవసరం.

ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వం విడుదల చేసిన అసంబద్ధమైన జీవో 117ను రద్దు చేస్తామని చెప్పాం. దీనివల్ల ప్రాథమిక విద్యకు పేదబిడ్డలు దూర మవుతారు. అందులో భాగంగా జీవో 117కి ప్రత్యామ్నాయంపై దృష్టిసారించాం. దాని ఆధారంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు స్టార్ రేటింగ్ ఇచ్చాం. నేను పరిశీలించినపుడు కొన్ని పాఠశాలల్లో టీవీలు, బెంచిలు, రంగులు ఉన్నాయి, కొన్నింటిలో అసలు ఏమి లేవు. అవి చూశాక రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో



కనీస మౌలిక సదుపాయాలైన లీక్ ప్రూఫ్ భవనాలు, బల్లలు, మంచినీరు, విద్యుత్, టాయ్ లెట్స్ వంటివి ఏర్పాటుచేయాలని నిర్ణయించాం.

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఫైవ్ స్టార్ రేటింగ్ కు తేవాలంటే రూ.13, 524 కోట్లు అవసరం, ఇవన్నీ ఒకేసారి చేయడం అయ్యే పనికాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే ఫైల్ స్టార్ రేటింగ్ తేవడానికి 5 నుంచి 7ఏళ్లు పడుతుంది. శాసన సభ్యులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులు, ఇతర కార్యక్రమాల ద్వారా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి చేయాలి. శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు ప్రాతినిధ్యం వహించే ఉండి నియోజకవర్గంలో పాఠశాలను నేను సందర్శించాను. ఆయన స్థానికంగా నిధులు సేకరించుకొని అద్భుతంగా అభివృద్ధి చేశారు.

ప్రభుత్వ పాఠశాలలన్నీ ఒక డిజైన్‌లో లేవు. వాటి అభివృద్ధికి లోకల్ ఇనుపుట్స్, ఎమ్మెల్యేల శ్రద్ధ అవసరం. పాఠశాలల ఇన్ ఫ్రా రేటింగ్ వివరాలను సభ్యులకు ఇచ్చాం. పాఠశాలల్లో బేసిక్ ఇన్‌ఫ్రాస్టర్ అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. పెండింగ్ వర్క్ పూర్తిచేయాలని నిర్ణయించాం, బడ్జెట్‌లో నిధులు కేటాయించారు, ఏప్రిల్ నుంచి పనులు ప్రారంభించి ఏడాదిలో పూర్తిచేస్తాం. గ్రీన్ కవర్ పై ఎక్కువ ఫోకస్ చేయాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పాల్, టింకరింగ్ ల్యాబ్స్ వంటివి ఏర్పాటుచేసి టెక్నాలజీ ఆధారిత విద్య అందించాల్సి ఉంది. జిఓ 117 ప్రత్యామ్నాయంలో మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్స్, టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం. రాబోయే రోజుల్లో త్రీడీ ప్రింటింగ్ ల్యాబ్స్‌పై దృష్టి సారిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.





## బద్వేల్ పోలీసుల అండతో యాసిడ్‌తో హత్యాయత్నం!


- టీడీపీ గ్రీవెన్స్‌లో బాధిత మహిళ ఫిర్యాదు
- తనకు న్యాయం చేయాలంటూ నేతలకు అర్జీ ఇచ్చి విన్నపం
- వివిధ భూ సమస్యలపై తరలి వచ్చిన అర్జీదారులు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు కొప్పులవెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఆర్టీసీ రీజనల్ బోర్డు-4 చైర్మన్ పూల నాగరాజు

**మంగళగిరి, మహానాడు:**
వివిధ సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి మంగళవారం తరలివచ్చిన అర్జీదారుల నుండి కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఆర్టీసీ రీజనల్ బోర్డు–4 చైర్మన్ పూల నాగరాజులు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- ఎస్సీలమైన తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిందని, అయితే, భూమిని గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు దొంగ డాక్యు మెంట్లు సృష్టించి ఇబ్బంది పెడుతున్నారని.. దాదాపు 60 దళిత కుటుంబాలు వారి వలన బాధ పడుతున్నారని. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కడప జిల్లా పెండ్లి మర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన చెంచుగాళ్ల ఓబులయ్య గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- తన అత్తింటి వారు తన నగలు డబ్బులు తీసుకోవడమే కాకుండా.. తనపై యాసిడ్ పోసి చంపాలని యత్నించారని.. దీనికి స్థానిక పోలీసులు కూడా సహకరిస్తున్నారని వారిపై చర్యలు తసుకోని తనకు న్యాయం చేయాలని కడప జిల్లా బద్వేల్ మండలం రూపరామపేట గ్రామానికి చెందిన ఎమ్. సునీత గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.
- ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్య పేట మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మర్రిపూడి సుబ్బారావు విజ్ఞప్తి చేస్తూ.. వీఆర్వో మచ్చ శ్రీనివాసరావు తనకు డబ్బులు ఇవ్వలేదని కక్ష గట్టి తమ పొలాన్ని అన్యాయంగా మర్కపూడి వీరయ్యకు



పాస్ పుస్తకాలు వచ్చేలా చేశాడని.. హైకోర్టు ఆర్డ్ ను పట్టించు కోకుండా లంచాల కోసం అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని.. చేలో పంటను ధ్వంసం చేసి నష్ట పరిచారని దీనిపై జిల్లా అధికారులు పట్టించుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి టౌన్ కొర్లగుంటకు చెందిన కె.సుశీల విజ్ఞప్తి చేస్తూ.. అగరాల గ్రామంలో తన ఇంటి స్థలాన్ని నాడు వైసీపీ అండతో భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, ధనుంజయరెడ్డిలు ఆక్రమించుకున్నా రని వారి నుండి తన భూమిని విడిపించి తనకు న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా, తిరుతికి చెందిన జి.అరుణ గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ అప్పులు తెచ్చి నైట్ సెల్టర్‌ను నిర్వహిస్తే.. అధికారులు వైసీపీ నేతలతో కుమ్మక్కై తనకు రావాల్సిన



బిల్లులు రాకుండా అడ్డుకుంటున్నారని.. దయ చేసి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని ఆమె వేడుకున్నారు.
- ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం రాయనపాడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ విజ్ఞప్తి చేస్తూ.. తన కొడుకు కోడలే తనను కొట్టి ఇంటినుండి బయటకు గెంటారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు సాయం చేయాలని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

06

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025

# తడిగుడ్డతో గొంతులు కోసే రకం జగన్‌ది!

◆ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, నాదెండ్ల బ్రహ్మం విమర్శ



మంగళగిరి, మహానాడు: రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికల్లో చిత్తుగా ఓడిన జగన్ పిచ్చిగా వ్యవహరిస్తున్నారు. అధికారం కోల్పోయిన జగన్ కు మతి భ్రమించిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, నాదెండ్ల బ్రహ్మం అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువత జీవితాలను నాశనం చేయాలని జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. హత్య చేసినవారే శవం వద్దకొచ్చి పూలదండ వేసి దొంగ ఏడ్పులు ఏడ్చినట్లుగా తన హయాంలో నిరుద్యోగ శాతం పెంచి ఇప్పుడు ఫీజు పోరు అంటూ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. వైసీపీ ఉనికి కోసమే యువత పోరు అంటూ అసెంబ్లీకి వెళ్లకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. తడిగుడ్డతో గొంతులు కోసే రకం జగన్ ది అని అన్నారు. నిరుద్యోగశాతం పెరగడానికి కారకులైనవారే ఫీజు పోరు అంటూ బయటికి రావడం హాస్యాస్పదమన్నారు.

ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన జగన్ మాట తప్పి.. మడమ తిప్పాడు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్స్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం. జగన్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి లోకేష్ చొరవ తీసుకొని రూ.800 కోట్లు బకాయిలు చెల్లించాం. రూ. 352 కోట్లు చిన్న పిల్లలకు అందించే చిక్కీల బకాయిలు చెల్లించాం.

జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక విద్యార్థులు సతమతమయ్యారు. కేంద్రం ప్రకటించే పిరియాడిక్ లేబర్ ఫోరం జగన్ హయాంలో నిరుద్యోగం 24శాతానికి పెరిగిందని చెప్పారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 2,100మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్నారు. నేడు మరోసారి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.

పరీక్షల సమయంలో ధర్నాలు అంటూ విద్యార్థుల జీవితాలతో ఆటాలాడుతున్నాడు. విద్యార్థులపై జగన్ రెడ్డి కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. వైసీపీ యువజన అధ్యక్షుడు, విద్యార్థుల అధ్యక్షుడు జైల్లో ఉండి వచ్చినవారు. వీరితో కలిసి నడుస్తారా అని విద్యార్థులు, యువతను ప్రశ్నించారు. గతంలో టీడీపీ యువతతో కలిసి పోరాటాలు, ధర్నాలు చేసిన రవిచంద్ర జగన్ కపట ప్రేమలో ఎందుకు భాగస్వాములయ్యారని ప్రశ్నించారు. పరిశ్రమల కోసం లోకేష్ కాలికి బలపం కట్టుకొని దేశ విదేశాల్లో తిరిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో, టీచర్స్ ఎన్నికలు పూర్తి స్థాయి మెజార్టీతో గెలిపించాం. యువత ఇక జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదు.

# సంచార జాతులకు డీఎన్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలి

◆ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్



హైదరాబాద్: సంచార జాతులకు డీనోటిఫైడ్ జాతుల (డీఎన్టీ) సర్టిఫికెట్లు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో వెనుబడి ఉన్న ఈ జాతులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో సంచార జాతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్టిఫికెట్లు లేక పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొళ్ల శివ శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ సంచార జాతుల సంఘం కోల శ్రీనివాస్ మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను శాసన మండలిలో లేవనెత్తాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... సంచార జాతులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో సంచార జాతుల అభివృద్ధికి కృషి జరిగిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంచార జాతులకు డీఎన్టీ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆయా పథకాల ప్రయోజనాలు అందడం లేదని, దాంతో వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.

మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డీనోటిఫైడ్ జాతుల ఆర్థిక సాధికారత పథకం (సీడ్) కింద ప్రయోజనాలు సంచార జాతులు కోల్పోతున్నారని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డీఎన్టీ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మొదలు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎత్తరి మారయ్య, ఆలకుంట్ల హరి, ఆర్వి మహేందర్ రాజమళ్ళ బాలకృష్ణ, డి నరేష్ కుమార్, అశోక్ కుమార్ యాదవ్, డి కుమారస్వామి ప్రవీణ్ వంజరా, గోపు సదానందం, శ్రీధర్ సాగర్ మరియు లంగం పాల్గొన్నారు

# వైసీపీ ప్రభుత్వం భారీ భూ కుంభకోణం!

◆ లోక్‌సభలో ఎండగట్టిన టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున భూకబ్జాలు, ప్రజా వనరుల దుర్వినియోగం జరిగాయని తెలుగుదేశం పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. మంగళవారం లోక్ సభలో జీరో అవర్ లో ఈ అంశాన్ని ఆయన లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూహక్కులు పునరుద్ధరించేందుకు ఎన్డీయే నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతివ్వాలని కోరారు.

కేవలం నాలుగు నెలల్లోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్ డిఎ ప్రభుత్వానికి రెవెన్యూ సదస్సుల ద్వారా 2 లక్షలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని, భూకబ్జాలకు సంబంధించిన పది ఫిర్యాదులలో ఆరు ఫిర్యాదులు వచ్చాయని శ్రీ కృష్ణ దేవరాయలు వెల్లడించారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డా మార్చారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా అని అన్నారు. రూ.700 కోట్లను మాజీ సీఎం బొమ్మతో సరిహద్దు రాళ్లపై వృథా చేసి... బహిరంగ సభను ప్రచారాస్త్రంగా మార్చారు. అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. నకిలీ పత్రాలతో విశాఖ, తిరుపతి, చిత్తూరులో రూ.4,939 కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారు. ఏపీ ల్యాండ్ టైటింగ్ యాక్ట్ 2022లో ప్రజల న్యాయపరమైన అవకాశాలను తొలగించి అధికారాన్ని వైసీపీ విధేయులకు కట్టబెట్టింది. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని శ్రీ కృష్ణ దేవరాయలు డిమాండ్ చేశారు.

పారదర్శకత, న్యాయం కోసం సవరించిన ల్యాండ్ రీసర్వే, టిట్లింగ్ ఫ్రేమ్ వర్క్‌కు కేంద్రం ఆమోదం తెలపాలని అభ్యర్థించారు. కఠినమైన కేంద్ర పర్యవేక్షణతో అవినీతి రహిత, సాంకేతిక ఆధారిత రీసర్వేకు తాజాగా నిధుల కేటాయింపు చేయాలని.. గత ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపితే జవాబుదారీతనం ఏర్పడుతుందని అన్నారు.సుపరిపాలన, ప్రజల హక్కుల పునరుద్ధరణకు టీడీపీ కట్టుబడి ఉందని, గతంలో జరిగిన అన్యాయాలను సరిదిద్దేందుకు కేంద్రం సహకరించాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన శిక్ష

◆ డిజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరిక



మంగళగిరి: మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడిన కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు విధిస్తున్నట్లు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. విజయనగరం జిల్లా పరిధిలో చిన్నారులపై జరిగిన అఘాయిత్యాల కేసుల్లో నిందితులకు 3 నెలల నుండి 6 నెలల లోపే శిక్షలు ఖరారు చేయడంలో విజయం సాధించిన విజయనగరం పోలీసులను డీజీపీ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారు శిక్షల నుండి తప్పించుకోలేరని అన్నారు.

మహిళలు, చిన్నారులపై నేరాలను నివారించడానికి ఐజీ ర్యాంకు అధికారి నేతృత్వంలో "వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్"ను ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు "శక్తి" యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ శక్తి యాప్ కు పలు అధునాతన ఫీచర్ లను జోడించామని, ఆపదలో ఉన్న మహిళలు టోల్ ఫ్రీ నంబర్స్ 181, 112, 1098,1093 కు కాల్ చేసినా లేదా మొబైల్లో ఉన్న శక్తి యాప్ లో గల ఎస్ఓఎస్ మీట నొక్కినా లేదా ఫోనును అటూ, ఇటూ గట్టిగా ఊపినా కంట్రోల్ రూమ్‌కి సమా చారం వెళ్లి నిమిషాల వ్యవధిలోనే శక్తి టీమ్స్ సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణగా నిలుస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడమే లక్ష్యంగా శక్తి టీమ్స్ పనిచేస్తాయి అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసులు బాధితులకు తక్షణ న్యాయం అందించేం దుకు కేసుల విచారణ, వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించారని, ఆధునిక న్యాయ, ఫోరెన్సిక్ సాంకేతికతలను ఉపయోగిస్తూ నేరస్తులను శిక్షించేందుకు ఉద్దేశించిన చర్యలను బలోపేతం చేయడంతో పాటు బాధితుల హక్కులను కాపాడేందుకు, చట్టపరమైన ఆలస్యాన్ని తగ్గించేం దుకు కృషి చేస్తోందన్నారు.

క్రమశిక్షణను పరిరక్షిస్తూ, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని డీజీపీ తెలిపారు.

# సులభతర వాణిజ్యం, కంప్లెయన్స్ రిడక్షన్‌లో ఏపీని ఉత్తమంగా నిలిపేందుకు చర్యలు

◆ సీఎస్ విజయానంద్



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో సులభతర వాణిజ్యం, కంప్లెయన్స్ రిడక్షన్ అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ను ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఈ అంశాలకు సంబంధించి సిఎస్, కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ కు చెందిన రాష్ట్రానికి నోడల అధికారిగా ఉన్న సెక్రటరీ కో ఆర్డినేషన్ వందన గుర్నాని ఆధ్వర్యంలో సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ శాఖల్లో పెద్దఎత్తున సంస్కరణలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు వేగవతంగా అవసరమైన అనుమతులు జారీతో పాటు ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారానికి సంబంధించి సింగిల్ విండో డెస్క్ విధానంలో తగిన చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. అంతేగాక సులభతర వాణిజ్యం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులకు అనువుగా లేని పలు చట్టాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు కృషి జరుగుతోందని వివరించారు. ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా వేగవంతమైన వాణిజ్యానిక కృషి జరుగుతోందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

అంతకు ముందు కేంద్ర కేబినెట్ సెక్రటేరియెట్ సెక్రటరీ కోఆర్డినేషన్, రాష్ట్రానికి నోడలు అధికారిగా ఉన్న వందన గుర్నాని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సులభతర వాణిజ్యం, కంప్లెయెన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించిన అంశాలను వివరిస్తూ కేబనెట్ కార్యదర్శి నేతృత్వంలో 18 మంది కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో ప్రత్యేక టాస్కు ఫోర్సు కమిటీ జాతీయ స్థాయిలో పనిచేస్తోందని తెలిపారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ మాట్లాడుతూ వికసిత్ ఎపి 2047లో భాగంగా ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా ప్రభుత్వం తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలుండగా వాటి పరిధిలో 21 అర్బన్ డెవల్మెంట్ అథారిటీల ద్వారా భవన నిర్మాణ అనుమతులను జారీ చేస్తున్నట్టు తెలిపారు. కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ లైసెన్సులు,ట్రేడ్ లైసెన్సులను ఆన్లైన్ విధానంలోనే జారీ చేస్తున్నట్టు చెప్పారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తిపన్నును ఆన్లైన్ విధానంలో వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని ఇప్పటికే 80 లక్షల డిమాండ్లను డిజిటలైజ్ చేశామన్నారు.

ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ వివిధ మద్యం దుకాణాల లైసెన్లు లాటరీ విధానంలో జారీ చేస్తున్నామని, బార్ లైసెన్సులను ఆల్లైన్ లో జారీ చేస్తున్నట్టు వివరించారు. ఇంకా పలు శాఖల కార్యదర్శులు వారి వారి శాఖలకు సంబంధించి సులభతర వాణిజ్యం, కంప్లెయెన్స్ రిడక్షన్ కు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా, యం.టి కృష్ణబాబు, జి.సాయి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు కుమార్ విశ్వజిత్, కాంతిలాల్ దండే, కార్యదర్శులు ప్రతిభా దేవి, చీఫ్ కమీషనర్ స్టేట్ టాక్సెస్ బాబు ఎ, సౌరవ్ గౌర్, ఎండి ఏపిఐఐసి అభిషిక్త్ కిషోర్, కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ డైరెక్టర్ శ్వాతి మహంతి, డిపిఐఐటి డిప్యూటి సెక్రటరీ యశస్వి ముడ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాల్లో జగన్, వైసీపీకి అవార్డులు ఇవ్వాలి

◆ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో తప్పుడు, దుష్ప్రచారాల్లో జగన్, వైసీపీకి ఆస్కార్ అవార్డులు ఇవ్వాలంటూ తీవ్ర స్థాయిలో ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. నాడు బాబాయిని హత్య చేసి పక్కవాళ్ల పైకి తోసేసే ప్రయత్నం చేశారని, అదే రీతిలో 5ఏళ్లు విద్యా ప్రమాణాలు నాశనం చేసి, ఫీజులు ఎగ్గొట్టి, ఇప్పుడు ధర్నాలు చేస్తామంటున్నారని వైసీపీ, జగన్ తీరుని తూర్పారా బట్టారు. గురువును దైవంగా భావించే సమాజంలో టీచర్లను మద్యం షాపులు, మరుగుదొడ్ల వద్ద కాపలా పెట్టి మళ్లీ ఏం మొహం పెట్టుకుని మాట్లాతున్నారో అర్థం కావడం లేద ని ఎద్దేవా చేశారు. మంగళనారం అసెంబ్లీలో విద్యావ్యవస్థపై చర్చ సందర్భంగా వైసీపీ, జగన్ తీరుపై విరుచుకు పడ్డారు చీఫ్‌విప్ జీవీ. నాడు-నేడు పేరు చెప్పిన రంగులు వేసుకోవడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్నారు.

2018 వరకు దేశంలోనే 3వ స్థానంలో ఉన్న విద్యా ప్రమాణాలు 2024నాటికి పాతాళానికి పడిపోవడం, అసర్ నివేదికలే సాక్ష్యమన్నారు. జగన్ విధానాల దెబ్బకి 2.43లక్షల మంది డ్రాపౌట్ అయ్యారని, 12లక్షలమంది ప్రభుత్వబడులు వదిలేసి ప్రైవేటులో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తరగతి విద్యార్థి కనీసం 2వ తరగతి పాఠాలు చదవలేని దుస్థితి తెచ్చిన వారికి చదువు విలువ తెలుసా అని ప్రశ్నించారు. 117జీవోతో వేలాదిబడులు మూసేయించారని, ఎయిడెడ్ పాఠశాలలకు ఉరి బిగించారని వాపోయారు. 40లక్షల మంది అమ్మఒడి ఎగ్గొట్టారని, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం కోసం 9వేల 407 కోట్లు ఇచ్చామన్నారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, జీవో 117 రద్దు చేసినందుకు టీచర్లు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. జగన్ మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా ఇవ్వకుండా ఏడిపించారని, జూనియర్ కాలే జీల్లో మొత్తానికి ఆ పథకమే మూసివేశారన్నారు.

# ప్రాథమిక విధుల దినోత్సవాన్ని పాఠశాల్లో నిర్వహించాలి

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు, మహానాడు: ప్రాథమిక విధుల దినోత్సవాన్నితప్పనిసరిగా ప్రతి పాఠశాలలో నిర్వహించాలని అదే విధంగా నాడు - నేడు పేరుతో నిధులు దుర్వినియోగం వలన పశ్చిమ నియోజకవర్గంలో 31 స్కూల్లలో నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాల్లో జీవో 117 రద్దు పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే ప్రసంగించి, జనవరి 6వ తేదీ ప్రాథమిక విధుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... ప్రాథమిక విధుల దినోత్సవ విషయంలో ఎమ్మెల్యే చేసిన సూచన చాలా విలువైనది, దానిని పరిగణంలోకి తీసుకుంటామన్న మంత్రి హామీనిచ్చారు.

"జనాభా పెరుగుదల అవసరంలో వివిధ కోణాలు & అభివృద్ధి" అనే అంశం పైన అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆఫ్ ఏపీలో జరగనున్న ఒక్క రోజు సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ప్లానింగ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పియుష్, ఇరవై సూత్రాల అమలు చైర్మెన్ లంకా దినకర్ మరియు ఇతర అధికారులు, యూనివర్సిటీ వీసీ అనంత్ అరోరా జ్యోతిప్రజ్వలనం చేసి సమావేశాన్ని ప్రారంభించారు.




# రూ. 37,702.15 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ఆమోదం

◆ 17న జరిగే క్యాబినెట్‌లో ఆమోదం పొందిన వెంటనే పనులు ప్రారంభం

◆ రాష్ట్ర పురపాలక అండ్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

అమరావతి, మహానాడు: దాదాపు రూ.37,702.15 కోట్ల విలువైన అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన 59 టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ నెల 17 న జరిగే క్యాబినెట్ సమావేశంలో వీటన్నింటికీ ఆమోదం పొంది వెంటనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే మాసంలో దాదాపు 20 వేల మంది అమరావతి అభివృద్ధి పనుల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన45వ సీఆర్డిఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్టు వెల్లడించారు.

గతంలో దాదాపు రూ.48,012 కోట్ల విలువైన మొత్తం 73 పనులకు సీఆర్డీఏ, క్యాబినెట్ ఆమోదంతో టెండర్లు పిలిచినట్టు చెప్పారు. వీటిలో దాదాపు రూ.37,702.15 కోట్ల విలువైన పనులకు సంబంధించిన 59 టెండర్లను సోమవారం ఓపెన్ చేసి మంగళవారం



సీఆర్డీఏలో పెట్టిగా ఆమోదం పొందినట్టు వివరించారు. ఆ పనుల నిర్వహణ కోసం లెటర్ ఆఫ్ ఇండెంట్ వెంటనే ఇస్తామన్నారు. ఈ మొత్తం 59 పనుల్లో సీఆర్డీఏకు చెందిన 22 పనుల విలువ దాదాపు రూ.22,607.11 కోట్ల అని, ఏడిసి కి చెందిన 37 పనుల విలువ దాదాపు రూ.15,095.04 కోట్లని ఆయన తెలిపారు. సీఆర్డీఏకు చెందినవి 24 పనులుకాగా ప్రస్తుతానికి 22 పనులకు సంబంధించిన టెండర్లను మాత్రమే ఓపెన్ చేశామని, మిగిలిన రెండు పనులకు సంబంధించిన టెండర్లను ఈ నెల 17 వ తేదీన ఓపెన్ చేస్తామని తెలిపారు.

ఇవి కాక ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బ్రిడ్జి, జాతీయ రహదారికి అనుసంధానం చేసే రహదారులు, కరకట్ట రహదారి నిర్మాణం తదితర పనులకు సంబంధించి దాదాపు రూ.16,871.52 కోట్ల విలువైన మరో 19 పనులకు ఈ నెలాఖరు లోపు టెండర్లు పిలిచి పనులను చేపడుతున్నట్టు తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి 2014-19 మధ్యకాలంలో దాదాపు రూ.43 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, రూ.9 వేల కోట్ల వరకూ వెచ్చించామన్నారు.

2014-19 మధ్య కాలంలో పలు సంస్థలకు భూములు కేటాయించామని, ఈ అంశంపై నిన్న జరిగిన మంత్రుల బృందం సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 31 సంస్థలకు కేటాయించిన భూములకు మంగళవారం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపామన్నారు. రెండు సంస్థలకు స్థలం మార్పుకు, మరో 11 సంస్థలకు స్థలం మార్పుతో పాటు కాల పరిధిని కూడా పొడిగించామన్నారు. అమరావతి క్యాపిటల్ సిటీ అభివృద్ధికి దాదాపు రూ.64 వేల కోట్లు ఖర్చువుతుందని, అందుకు రాష్ట్ర ప్రజల నుండి వసూలు చేసే పన్నుల నుండి ఏమాత్రము ఖర్చు పెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన విధంగా జరుగుతుందన్నారు.

రైతుల నుండి సేకరించిన భూముల్లో దాదాపు 6,203 ఎకరాలు సీఆర్డీఏకు మిగిలిందని, అందులో దాదాపు 1900 ఎకరాలను పలు సంస్థలకు కేటాయిస్తామని, ఇవి అన్నీ పోగా ఇంకా సీఆర్డీఏ వద్ద అభివృద్ధి చేయబడిన స్థలం దాదాపు 4,000 ఎకరాలు ఉంటుందన్నారు. ఆ భూమి తనకా పెట్టడం ద్వారా, వేలం పాట వేసి అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో క్యాపిటల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు.

ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నుండి రూ.15 వేల కోట్లు మేర రుణం పొందామని, ప్రస్తుతం హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు, వివిధ బ్యాంకుల ద్వారా రూ.5 వేల కోట్ల మేర రుణాన్ని తీసుకోనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ విధంగా దాదాపు రూ.31 వేల కోట్ల ను సమీకరించామని, ఆ నిధులతో పనులను ప్రారంభిస్తున్నామన్నారు.

ఈ అభివృద్ధి పనుల వల్ల భూమి రేట్లు కూడా పెరుగుతాయని, అప్పుడు ఆ భూములను వేలం ద్వారా అమ్మి వచ్చిన సొమ్ముతో అసలు, వడ్డీలను కూడా తీర్చుతామని వివరించారు. వివిధ బ్యాంకుల నుండి సమీకరిస్తు రుణాల నుండే వెచ్చించేందుకు బడ్జెట్ లో రూ.6 వేల కోట్లను అమరావతి అభివృద్ధి పనులకు చూపామని, అమరావతి రాజధాని ప్రాంతంలో అన్ని రకాల భూములు కలుపుకుని దాదాపు 53,500 ఎకరాలు ఉందని, అందులో 30 శాతం వరకూ గ్రీన్ అండ్ బ్లూని అభివృద్ధి చేస్తామన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
07
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 12, మార్చి 2025 ‖

# రూ. 6 లక్షల విదేశీ కరెన్సీ ఉద్యోగి చోరీ!

- టీటీడీ శ్రీవారి ఆలయంలో పరకామణిలో లెక్కింపులో సంఘటన
- సీనియర్ అసిస్టెంట్ కృష్ణ కుమార్ సస్పెన్షన్
- ఈవో ఉత్తర్వులు జారీ



**తిరుమల, మహానాడు:** శ్రీవారికి సమర్పించిన హుండీ కానుకల్లో టీటీడీ ఉద్యోగి కృష్ణ కుమార్ చేతివాటం ప్రదర్శించారు. హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీని ఆయన తీసుకున్నారు. గత సంవత్సరం ఒక నెలలో రూ. 6 లక్షల విదేశీ కరెన్సీ దొంగతనం చేశారు. హుండీలో వచ్చిన విదేశీ కరెన్సీని ప్రతి నెల 1వ తేదీన తిరుమల పరకామణిలో జమ చేయాల్సి వుంది. విదేశీ కరెన్సీ లెక్కింపులో తేడాలు జరిగినట్టు టీటీడీ విజిలెన్స్ వింగ్ గుర్తించింది.

సీనియర్ అసిస్టెంట్ కృష్ణ కుమార్ అవకతవకలకు పాల్పడినట్టు నిర్ధారించారు. నివేదికను టీటీడీ ఈవో శ్యామలరావుకు విజిలెన్స్ వింగ్ సమర్పించింది. నివేదిక ఆధారంగా కృష్ణ కుమార్‌ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఈవో ఉత్తర్వులు జారీ చేశారు.





# ప్రమాదానికి గురైన బాలుడి వైద్యానికి తల్లడిల్లిన కుటుంబం




- అండగా నిలిచిన మంత్రి లోకేష్
- సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.52 లక్షల సాయం
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత తల్లిదండ్రులు

**అమరావతి, మహానాడు:** అభం శుభం తెలియని చిన్నారి అనుకోకుండా ప్రమాదానికి గురవడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. వైద్య సాయం అందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కోరడంతో సత్వరమే స్పందించిన మంత్రి.. ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడుకు చెందిన కైకవరపు వెంకట్రావు కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడి ఏడాదిన్నర వయసున్న కుమారుడు ప్రమాదవశాత్తు నీటితొట్టిలో పడిపోవడంతో చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బాలుడికి మెరుగైన వైద్యానికి సాయం అందించాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.52 లక్షల చెక్కు అందజేశారు. మంత్రి లోకేష్ సాయం పట్ల బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో ప్రభుత్వ స్కూళ్లకు కొత్త యూనిఫామ్

**అమరావతి, మహానాడు:** వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం (జూన్ 12) నుంచి స్కూల్ యూనిఫామ్లు మారనున్నాయి. కొత్త యూనిఫామ్లకు మంత్రి లోకేశ్ ఆమోదం



తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు, గుర్తులు లేకుండా ఈ యూనిఫాం రూపొందించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లో భాగంగా స్టూడెంట్లకు యూనిఫామ్, బ్యాగు, బెల్ట్ ప్రభుత్వం అందించనుంది.

# ఎవరినీ గుర్తు పట్టలేకున్న శ్రీతేజ్!



**హైదరాబాద్, మహానాడు:** ‘పుష్ప 2’ బెనిఫిట్ షో సమయంలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే మూడు నెలలుగా చికిత్స కొనసాగుతున్నప్పటికీ నరాల పనితీరులో ఎలాంటి మార్పుకనిపించలేదని వైద్యుల తెలిపారు. శ్రీతేజ్ కేవలం కళ్లు మాత్రమే తెరవగలుగుతున్నాడని.. ఎవరినీ గుర్తు పట్టడం లేదని పేర్కొన్నారు. ఎండోస్కోపిక్ గ్యాస్ట్రోస్టమీ ద్వారా ఆహారం అందిస్తున్నట్టు, అలాగే ఫిజియోథెరపీ కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

## ఆ రూ. 5 లక్షలు నేను చెల్లించా...
# మీరు ‘నడుచుకోండి’!

- ఇక నుంచి ఎకోపార్కులో రుసుం వసూళ్ళుండవ్
- వాకర్స్‌కు మంత్రి లోకేష్ సాయం



**మంగళగిరి, మహానాడు:** స్థానిక ఎకోపార్కులో ప్రవేశరుసుం తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో నన్ను కోరగా, మాట ఇచ్చాను. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడాను. అయితే ఫారెస్టుశాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని, రాష్ట్రవ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగించడం వీలుకాదని చెప్పారు. వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్కింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షల రూపాయలను నా వ్యక్తిగత నిధులనుంచి చెల్లించాను. ఇకపై మంగళగిరి ప్రాంత వాసులు ఎటువంటి రుసుం లేకుండా ఉదయం 6 నుంచి 9 గంటలవరకు ఎకోపార్కులో నడక సాగించవచ్చని రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీనటులు మంచు మోహన్ బాబు, మంచు విష్ణు

# పెద్దల సభ అంటే పెద్ద పెద్ద అబద్ధాలు మాట్లాడాలని కాదు..

- శాసన మండలిలో వైసీపీ ఎంఎల్‌సీలకు హెూంమంత్రి గట్టి జవాబు
- నేరం జరిగిన వెంటనే న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నేర రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయం
- పోలీసులకు కనీస వసతులు లేకుండా నేరస్థులకు శిక్షలు సాధ్యమా?
- గత ప్రభుత్వం కత్తి కూడా ఇవ్వకుండా పోలీసులతో యుద్ధం చేయించింది
- అమరావతిలో ఉందన్న కారణంతో ఫోరెన్సికల్ ల్యాబ్‌పై కక్ష కట్టింది
- 50వేల సీసీ కెమెరాలు సిద్ధం.. లక్ష ఏర్పాటే లక్ష్యం
- విజయనగరం జిల్లాలో చిన్నారిపై అఘాయిత్యం.. 134 రోజుల్లోనే శిక్ష అమలు
- వైఎస్ జగన్ ప్రకటించిన కోటి విరాళంపై కమిటీ వేద్దామా?
- వైఎస్ జగన్ ఇంటి వద్ద భద్రత లోపమన్నవాళ్లే బాధ్యతగా సహకరించడం లేదు
- వరద సాయంపై బురద రాజకీయమొద్దు
- శాసనసభలో హెూంశాఖకు బడ్జెట్ ప్రతిపాదించిన అనిత

**అమరావతి, మహానాడు:**

వరద బాధితులు అర్జీలతో వస్తే కలెక్టర్ల ద్వారా నేటికీ సాయమందిస్తున్నామని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఇంకా లక్షల మంది సాయం పొందని వారున్నారన్న వైసీపీ ఎంఎల్సీల మాటలకు ఆమె శాసన మండలిలో గట్టిగా బదులిచ్చారు. అబద్ధాలు మాట్లాడితే సాక్షిలో ప్రచురిస్తారని ఏది పడితే అది మాట్లాడొద్దన్న హితవు పలికారు. పెద్దల సభ అంటే పెద్ద పెద్ద అబద్ధాలు మాట్లాడాలని వైసీపీ సభ్యులు భావిస్తున్నట్లుందంటూ చురకలంటించారు. విజయవాడ వరదబాధితులను ఆదుకోవడానికి రూ.497.07 కోట్లు విరాళంగా వచ్చిందని అధికారిక గణాంకాలను సభలో వెల్లడించారు.

గత ప్రభుత్వం ముఖ్యమైన పనులు పెండింగ్‌లో పెట్టడం వల్లే విజయవాడకు వరదలు వచ్చాయన్నారు. ఏ నెలలో ఎంతెంత, ఏ రంగానికి ఎంతిచ్చాం వివరాలన్నీ లిఖిత పూర్వక సమాధానంలో వివరించామని స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా బాధితులకు డీబీటీ విధానంలో నేరుగా సాయమందించిన వివరాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. విపత్తు వచ్చినపుడు దార్శనిక నాయకత్వమెంత అవసరమో గత వరదల్లో సీఎం చంద్రబాబు చాటి చెప్పారన్నారు. బుడమేరు వరద బాధితులకోసం వైఎస్ జగన్ ఇచ్చిన రూ.కోటి సాయం విపత్తు శాఖకు రాలేదు, ఏ చెక్కూ అందలేదన్నారు. అవసరమయితే దానికి సంబంధించి కమిటీ వేద్దామా అంటూ వైసీపీ ఎంఎల్సీలను సూటిగా ప్రశ్నించారు.

వైఎస్ జగన్ ఇంటి దగ్గర అగ్నిప్రమాదం ఘటనపై శాసన మండలిలో హెూంమంత్రి అనిత స్పందించారు. భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరమని వైసీపీ సభ్యులకు సూచించారు. ఏ ప్రమాదం, నేరం జరిగినా పరిసర ప్రాంతాల ప్రజల ద్వారా సమాచారం, సీసీ టీవీ కెమెరా ఫుటేజ్ విచారణలో కీలకమన్నారు. కాపాడమని పోలీసులను కోరతారు. కానీ, విచారణకు ఏమాత్రం సహకరించరన్నారు. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో సీసీ కెమెరా దృశ్యాలే ఛార్జ్ షీట్‌కు కీలకమని తెలిసి కూడా వైసీపీ నాయకులు ఫుటేజ్ ఇవ్వలేదన్నారు. విచారణ కోసం సీసీ టీవీ ఫుటేజ్ ఎవరిని అడిగినా పోలీసులకు ఇవ్వడం, విచారణకు సహకరించడం రూల్ అని హెూంమంత్రి స్పష్టం చేశారు.

విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామంలో మూడున్నరేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన కేసులో 134 రోజుల్లోనే విసినిగిరి రవి అనే పోక్సో నిందితుడికి 25 ఏళ్లు శిక్షపడేలా చేసిన ఎస్పీ వకుల్ జిందల్ సహా విజయనగరం పోలీస్ యంత్రాంగాన్ని హెూంమంత్రి శాసనసభ సాక్షిగా ప్రశంసించారు. దర్యాప్తు చేయడం దగ్గర నుంచి సాక్షులను ప్రవేశపెట్టడంలో క్రియాశీలకంగా విధులు నిర్వహించిన డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, మహిళా పీఎస్ సీఐ ఈ.నర్సింహమూర్తి, ఎఎస్ఐ బి.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కె.అప్పలనాయుడు, సీఎంఎస్ హెచ్‌సీ సీహెచ్.రామకృష్ణ, కానిస్టేబుళ్లు జి.సూరప్ప నాయుడు, కే.గోవింద, ఎస్.సతీష్, పి.రమేష్, కే.మాధవి వంటి పోలీసుల కృషిని మెచ్చుకుంటూ ఆమె ‘ఎక్స్’ లో ట్వీట్ చేశారు.

హెూంశాఖకు నిధుల గురించి హెూంమంత్రి అనిత శాసనసభలో ప్రతిపాదించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వశ్రీనివాసులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి,



సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెూంశాఖకు నిధుల ఆవశ్యకత సహా సభలో గత ప్రభుత్వ విధ్వంసంపై మాట్లాడారు.

ప్రభుత్వ అక్రమ కేసులు, దాడులు, దాష్టీకాల వల్లే ప్రజలు 11 సీట్లతో ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా ఓట్లేశారని హెూంమంత్రి అనిత వెల్లడించారు. దళితురాలైన హెూంమంత్రి సైతం కడపలో జడ్జి ముందు అట్రాసిటీ కేసులో నిలబడేలా గతపాలకులు చేశారన్నారు. మొత్తం తనపై 23 అక్రమ కేసులు బనాయించిన విషయాన్ని తెలియజేశారు. కోవిడ్ సమయంలో మాస్కుల కొరతపై ప్రశ్నిస్తే డాక్టర్ సుధాకర్ ని, డాక్టర్ అనితరాణి సహా సీపీఎస్ రద్దుపై ప్రశ్నించిన పాపానికి ఉద్యోగులపై కేసులు , అమరావతి రాజధాని కావాలని నిరసన తెలిపినందుకు మహిళలను కూడా కాలిబూటితో తన్నిన నాటి పరిస్థితులను హెూంమంత్రి ప్రస్తావించారు. నాడు సీఎంగా ఉన్న జగనే తన కార్యకర్తలకు బీపీ తెప్పించినందుకు కార్యాలయాలపై రాళ్లదాడి జరిగిందని మాట్లాడడం హేయమన్నారు.

లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడమే ధ్యేయమని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఇప్పటికే 50వేల సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని చెప్పారు. సీసీ కెమెరాల నిర్వహణకు రూ.12 కోట్లు బకాయిలు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఆ బకాయితో పాటు గత ఆర్థిక ఏడాదిలో పోలీస్ శాఖ రూ.60 కోట్ల బకాయిలను చెల్లించినట్టు స్పష్టం చేశారు.

ఎంవోపీఎఫ్(పోలీస్ బలగాల ఆధునీకరణ)కు చిల్లిగవ్వ ఇవ్వలేదన్నారు. 21 రోజుల్లో వేయాల్సిన చార్జ్‌షీట్‌ను 6 నెలలైనా గతంలో పూర్తి చేయకపోవడానికి కారణం వారికి కనీస వసతులు కూడా కల్పించకపోవడమే అన్నారు. గత వైసీపీ పాలనలో ప్రతి 8 నిమిషాలకి ఒక అఘాయిత్యం జరిగిందని హెూంమంత్రి అనిత శాసనసభలో వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ, నాయకులే టార్గెట్‌గా గత పోలీస్ యంత్రాంగం పని చేసిందన్నారు.

హెూంశాఖలో 18 మంది విభాగాధిపతులు, 15 వేల మంది హెూంగార్డులు, 75,600 మంది సిబ్బంది ఉన్నట్టు హెూంమంత్రి వెల్లడించారు. డైరెక్టర్ ప్రాసిక్యూషన్ కూడా హెూంశాఖ నియంత్రణలో భాగమన్నారు. 24 జిల్లాల పోలీస్ యూనిట్లు, 2 పోలీస్ కమిషనరేట్లు, 114 పోలీస్ సబ్‌డివిజన్లు, 216 పోలీస్ సర్కిళ్లు, 1026 పోలీస్ స్టేషన్లు కలిపితే హెూం శాఖగా అనిత పేర్కొన్నారు.

కూటమిప్రభుత్వం పోలీసుల బలగాల ఆధునీకరణకు రూ.61.20 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. రూ.84.97 కోట్లను 2025-26 ఏడాది ఎంవోపీఎఫ్ కింద నిధులు కేటాయించినట్టు పేర్కొన్నారు. 26 జిల్లాలలో సైబర్ పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. రూ.61 కోట్లతో గంజాయి, డ్రగ్స్ నివారణకు ‘ఈగల్’ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని సైబర్ నేరాలు సహా ఎన్నో ఘోరాలను నియంత్రిస్తున్నామన్నారు.

డ్రోన్‌ల ద్వారా గంజాయి సాగును ధ్వంసం చేయడమే కాకుండా వరదల్లో అన్నం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.12 కోట్లు ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ సిస్టంకి కేటాయింపులు జరిపినట్టు పేర్కొన్నారు. ఏపీ పునర్విభజన చట్టం కింద రావాల్సిన గ్రేహౌండ్స్, అప్పటలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని హెూంమంత్రి పునరుద్ఘాటించారు. విజయనగరం జిల్లా రెల్లి గ్రామంలో 500 ఎకరాల విస్తీర్ణంలో గ్రేహౌండ్స్‌ను ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ, అనుమతులు పూర్తయ్యాయన్నారు. ఏలూరు జిల్లా నిగుండపల్లిలో 165 ఎకరాలలో అప్పాను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు.

మార్చి 8న మహిళా దినోత్సవం నాడు శక్తి యాప్ ను సీఎం చేతులమీదుగా ఆవిష్కరించినట్టు చెప్పారు. శక్తి యాప్‌పై అవగాహన కలిగించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన దిశ యాప్ లా కాకుండా రిమోట్ ఏరియాల్లో సైతం యాప్ పని చేస్తుందన్నారు.’112’కు ఫోన్ చేస్తే అర్ధరాత్రులు సైతం ఆడపిల్లలకి పోలీసులు అన్నివిధాల అండగా ఉంటారన్నారు. అమ్మాయిలపై దాడులకు సంబంధించి సమాచారం వస్తే 15 నిమిషాలలో పోలీసులు వచ్చి కాపాడతారన్నారు. పట్టణాల్లో అయితే 5 నుంచి 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారన్నారు.

మహిళల కోసం ప్రత్యేక నైట్ షెల్టర్లను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అనకాపల్లిలోని పాయకరావుపేట నియోజకవర్గంలో శక్తి టీమ్స్ సేవలు ప్రారంభించామన్నారు. మహిళా కానిస్టేబుళ్లు పులుల్లా పని చేస్తున్నారని అందుకు కారణం ప్రభుత్వం ఇస్తోన్న స్వేచ్ఛ, వసతులే కారణమన్నారు. ఫోరెన్సిక్ వ్యవస్థ లేదు, పామ్ , ఫింగర్ ప్రింట్ గుర్తించే వ్యవస్థ, సీసీ కెమెరా, డ్రోన్‌లు లేకుండా ఉరి శిక్ష వేస్తామని దిశ యాప్ తీసుకురావడం విడ్డూరమని హెూంమంత్రి తెలిపారు. రూ.24 కోట్లు ఫోరెన్సిక్ ల్యాబోరేటరీ పూర్తికోసం కేంద్ర హెూంశాఖ నిధులిచ్చినా యూసీలు ఇవ్వకుండా రూ.9కోట్లు వచ్చేవి ఇవ్వకుండా చేశారన్నారు.

చిన్నారులు, మహిళలకు రక్షణగా రూ.17 కోట్లతో ప్రత్యేక రక్షణ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు హెూంమంత్రి తెలిపారు. ఎక్కడ ఏ అఘాయిత్యం జరిగినా 24గంటల్లో పట్టుకుంటున్న ప్రస్తుత పరిస్థితులను ఉదహరించారు. కొత్త జిల్లాలకు ఎస్పీ కార్యాలయాలను కూడా గత ప్రభుత్వం ఏర్పాటు చేయలేదన్నారు. పోలీస్ స్టేషన్లు, కార్యాలయ భవన నిర్మాణాలకు రూ.50కోట్ల పైన బడ్జెట్ కేటాయించనట్లు స్పష్టం చేశారు. చిత్తూరు. రాజమండ్రి, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో రిజర్వ్ బెటాలియన్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కి 2 డ్రోన్ల ద్వారా రద్దీ ప్రాంతాలలో పటిష్ట నిఘా పెంచుతామన్నారు. డ్రోన్‌ల ద్వారా ముఖ్య పట్టణాల కూడళ్లలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలీస్ శాఖ ఒక్క వాహనం కూడా కొనలేదని హెూంమంత్రి పేర్కొన్నారు. కొన్నవాటికి కూడా బిల్లులు ఇవ్వలేదన్నారు. అందువల్ల ఏకంగా ఓ బ్యాంకు బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన విషయాన్ని హెూంమంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.300 కోట్లతో 2812 పోలీస్ వాహనాల ఏర్పాటుకు కేటాయింపులు చేసిందన్నారు. పోలీసులకు గతంలోని 150 లీటర్ల నుంచి కొత్తగా 300 లీటర్ల ఇంధనం ఇచ్చేందుకు బడ్జెట్ లో కేటాయించామన్నారు. పోలీస్ ద్విచక్ర వాహనాలకు కూడా పెట్రోల్ 25 లీటర్ల నుంచి 50 లీటర్లకు పెంచుతున్నట్లు తెలిపారు. ఇన్వెస్టిగేషన్ ఛార్జీల కింద వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లూ పైసా కేటయించిన పాపాన పోలేదన్నారు. పోలీసులకు ఇవ్వాల్సిన ఎస్ఎల్ఎస్‌సీ, ఏఎస్ఎల్ఎస్‌సీ, జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ, మెడికల్ రీఎంబర్స్ మెంట్ దశలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు.

పోలీస్ సంక్షేమంలో భాగంగా గత రెండేళ్లు నిలిచిపోయిన జీపీఏని పునరుద్ధరించామన్నారు. అందుకు రూ.20 కోట్లు కేటాయించామన్నారు. అమరావతిలో కడుతున్నారన్న కారణంతో కక్ష కట్టి ఫోరెన్సిక్ ల్యాబ్ కోసం రూ.152 కోట్లు కేంద్రం నిధులిచ్చినా ఆపారన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కసారి కూడా అడిషనల్ సరెండర్ లీవ్స్ ఇవ్వలేదన్నారు. సరెండర్ లీవ్స్ కింద రూ.10 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించామన్నారు. పోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం గతంలోని రూ.2 లక్షలను ఇపుడు రూ.15 లక్షలు హైబ్రిడ్ మోడల్‌గా మొత్తం కుటుంబానికి అమలు చేయనున్నట్లు తెలిపారు. వీఆర్ జీతాల గురించి ముఖ్యమంత్రి సూచనలతో ముందుకెళతామన్నారు. న్యాయ సలహా తీసుకుని సూపర్‌న్యూమరీ ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

మహిళల మీద జరిగే నేరాలు 10.76 శాతం తగ్గినట్టు హెూంమంత్రి అనిత వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలపై కూడా దాడులు 10.56 శాతం తగ్గాయన్నారు. తోటచంద్రయ్యను రాక్షసంగా చంపిన కేసును సీఐడీకి అప్పగించామని, తద్వారా వేగంగా విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. సీబీఐ విచారణ వేగంగా పూర్తి చేయించి వివేకా కుమార్తె సునీతకు న్యాయం చేస్తామన్నారు. శాంతిభద్రతలు, చిన్నారులు, మహిళల రక్షణ కోసం చిత్తశుద్ధితో ముందుకెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెూంశాఖపై ప్రసంగం అనంతరం రూ.8570 కోట్ల హెూంశాఖ బడ్జెట్ ను శాసనసభ ఆమోదించింది.


# కమిషనర్లూ.. ఉదయమే రోడ్డెక్కండి

- ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ ఆదేశం

**అమరావతి, మహానాడు:**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్, అధ్యక్షతన కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కమిషనర్లతో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య ప్రజాభిప్రాయ సర్వేల మెరుగుదలపై చర్చించారు. మున్సిపాల్టీల సిబ్బంది మొత్తం పారిశుద్ధ్య పరంగా ప్రత్యేక దృష్టితో పనిచేసి పట్టణాల్లో శుభ్రతను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంతృప్తి శాతాన్ని గణనీయంగా పెంచేలా కృషి చేయాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా అధికారులకు సురేష్ కుమార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాల్టీల్లో పారిశుధ్యంగా వెనుకబడిన వార్డులను గుర్తించి, అక్కడి చెత్త పేరుకుపోయే గార్బేజ్ హాట్ స్పాట్ ప్రాంతాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో 100శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పట్టణ స్థానిక సంస్థల్లో హీట్ మ్యాప్ తయారు చేసి ప్రధాన పారిశుధ్య సమస్యల పరిష్కారానికి మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు. మురుగు కాలువల శుభ్రత, దోమల నియంత్రణ, వీధి కుక్కలు, పందుల సమస్య, మంచినీటి సరఫరా, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడం, చెట్ల కొమ్మల తొలగింపు వంటి అంశాలను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టం చేశారు.




ప్రతి మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజూ ఉదయాన్నే వార్డులను స్వయంగా పర్యవేక్షించి డోర్ టు డోర్ చెత్త సేకరణ, వీధుల శుభ్రత పనులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చెత్త పేరుకుపోయే “బ్లాక్ స్పాట్”లను గుర్తించి, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. అవసరమైతే సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి చెత్త పోయడాన్ని అరికట్టాలని సూచించారు. 2025 అక్టోబర్ 2నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పట్టణ ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు ప్రభుత్వం త్వరలో “పుర సేవ” అనే ఆన్‌లైన్ యాప్‌ను ప్రారంభించనుంది. ఈ యాప్ ద్వారా ప్రజలు ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ చెల్లింపులతో పాటు, మున్సిపల్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు.



# ‘దర్శి’లో సోలార్ పార్కుకు ప్రభుత్వం కసరత్తు హర్షణీయం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** దర్శి నియోజకవర్గంలో విద్యుత్తు సోలార్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్టు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తన కల నెరవేరుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రకాశం జిల్లాలో రెండు సోలార్ విద్యుత్ పార్కులను ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్టు ప్రకటించడం అభినందనీయమన్నారు.

ముఖ్యంగా వెనుకబడిన దొనకొండ ప్రాంతంలోని రుద్ర సముద్రం సమీప గ్రామాలలో 5500 ఎకరాలలో ఈ సోలార్ ఎనర్జీ పార్కు ను ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని అసెంబ్లీలో రవికుమార్ ప్రకటించడం దర్శి అభివృద్ధిలో ఒక మైలురాయిగా డాక్టర్ లక్ష్మీ అభిప్రాయపడ్డారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చాలన్న గొట్టిపాటి కుటుంబం చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనమని ఆమె అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
08
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025 ||

## మంత్రి మనోహర్ కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫీసు సందర్శన

కాకినాడ, మహానాడు: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మంగళవారం కాకినాడలోని కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాన్ని సందర్శించారు. అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) సాదరంగా స్వాగతం పలికారు. ఛైర్మన్‌గా బాబు విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని మనోహర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యేలుపంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జనసేన నేతలు వేగుళ్ళ లీలా కృష్ణ, షేక్ రియాజ్, సంగిశెట్టి అశోక్, మల్నీడి బాబీ, చెరుకూరి రామారావు, తలాటం సత్య, తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్ళలో నెం.1గా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్!

- ఆగస్టులో విశాఖపట్నంలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహణ
- యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కు ఏకీకృత చట్టం తెస్తాం
- కాలేజ్ నుంచి బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధం
- గత ప్రభుత్వ నిర్వాకంతో దారుణంగా పడిపోయిన ప్రమాణాలు
- ప్రజాప్రతినిధుల చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన
- శాసన సభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి, మహానాడు: అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో రాబోయే అయిదేళ్లలో ప్రపంచమంతా మనవైపు చూసేలా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్స్ పై శాసనసభలో జరిగిన చర్చలో మంత్రి లోకేష్ విద్యారంగ సమస్యలు, పరిష్కారాలు, సంస్కరణలలో సుదీర్ఘంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కష్టమైన విద్యాశాఖను కోరుకున్నా. కెజి టు పిజి ప్రక్షాళన చేయాలని భావించా. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 9నుంచి 3కు, క్యుఎస్ టాప్ -100 ర్యాంకింగ్స్ లో ఏపి వర్సిటీలు ఉండాలని సిఎం చెప్పారు. విద్యామంత్రి అయ్యాక ఈ శాఖలో దారుణమైన పరిస్థితులను చూశాను.

రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 12 లక్షల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు సంబంధించి అనేక మాటలు చెప్పింది, చేతల్లో అంతా డొల్లతనమే. జిఓ 117పై ఇటీవల వర్క్ షాపు పెట్టాం. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్ల 10 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 5507కు, 20మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 13,720కి పెరిగాయి. సింగిల్ టీచర్ స్కూల్స్ 30శాతం అంటే 12,512కు పెరిగాయి. రాష్ట్రంలో డ్రాపవుట్ రేట్స్ ఆందోళనకరంగా ఉన్నాయి. రాష్ట్రంలో 12.5 శాతానికి వెళ్లాయి. రాష్ట్రవ్యాప్తంగా 7 నుంచి 8వ తరగతికి 47వేలమంది ఆడపిల్లలు విద్యకు దూరమయ్యారు. తాను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎంతమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్నారని అధికారులను అడిగితే వారాలు, నెలల తర్వత 33.40లక్షల మంది ఉన్నారని చెప్పారు. డ్రాప్ బాక్సు విధానం వల్ల సరైన వారు సరైన సంఖ్య చెప్పలేదు. 17 సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు కలిగిన దాదాపు లక్షమంది పిల్లలు డ్రాప్ బాక్సులో ఉన్నారు. గత ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా గ్రాస్ రోల్ మెంట్ రేషియో ఎక్కువగా చూపేందుకు ఇలా చేశారు.

### 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలకు ప్రతిపాదనలు

- శాసన సభలో మంత్రి లోకేష్

అమరావతి, మహానాడు: స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నపుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారు, వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేట సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని కే రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ... స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలి, వారి కాళ్లపై వాళ్లను నిలబెట్టడానికి అవకాశమేర్పడుతుందన్నారు. దీనికి మంత్రి లోకేష్ సమాధానమిస్తూ కేంద్రప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటుచేసి, 21 రకాల దివ్యాంగుల్లో తొమ్మిది రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించింది.

వీరికోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నాం. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఐఇఆర్ పిల చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారు. కేంద్ర బడ్జెట్లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించాం. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నాం. టీచర్ - స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1:15 ఉండాలి. సెకండరీలో రిక్రూట్మెంట్ చేయాల్సి ఉంది. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నాం. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు.

### నాస్ సర్వేలో బట్టబయలైన వైసీపీ ప్రభుత్వ నిర్వాకం

నేషనల్ అచీవ్ మెంట్ సర్వే (నాస్ ) సర్వే రిపోర్టు ప్రకారం 2017లో థర్డ్ గ్రేడ్ లాంగ్వేజ్ లో ఎపి విద్యార్థులు దేశంలో నెం.1 స్థానంలో ఉండగా, 2021కి వచ్చేసరికి 27వస్థానానికి పడిపోయాం. టెన్త్ మ్యాథ్స్ లో గతంలో ఒకటో స్థానంలో ఉండగా, గత ప్రభుత్వంలో 12వస్థానానికి పడిపోయింది. సైన్స్ లో ఒకటో స్థానం నుంచి 15వస్థానానికి, ఇంగ్లీషులో 4నుంచి 14వస్థానానికి పడిపోయాం. ఫౌండేషన్ స్కిల్స్ పై అసర్ నివేదిక కూడా గత ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యలో డొల్లతనాన్ని బట్టబయలు చేసింది. అసర్ రిపోర్టు ప్రకారం 2018లో తెలుగుభాషకు సంబంధించి, గ్రేడ్ -5 పిల్లలు గ్రేడ్-2 చదవవడంపై పరీక్షించినపుడు 57 నుంచి 38శాతానికి పడిపోయింది. గ్రేడ్-8 విద్యార్థులకు 2వతరగతి తెలుగు టెక్స్ట్ బుక్ ఇచ్చి చదివించగా, 2018లో 78 శాతం మంది చదివితే...2024లో 53శాతానికి పడిపోయింది. 90శాతం మంది 3వతరగతి పిల్లలకు ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ లేవు.

### ముందస్తు వ్యూహం లేకుండా సిబిఎస్ఇ పేరుతో హడావుడి

మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ సిబిఎస్ఈ విషయంలో అనాలోచితంగా ప్రకటన చేశారు. ఎటువంటి ప్రిపరేషన్ లేకుండా వెయ్యిపాఠశాలల్లో సిబిఎస్ఇ బోర్డు ఎగ్జామినేషన్ విధానాన్ని బలవంతంగా రుద్దారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి మాక్ టెక్స్ట్ నిర్వహిస్తే 90శాతం మంది విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయ్యారు. అది చూశాక ఉపాధ్యాయులను ప్రిపేర్ చేసి, తర్వాత అమలుచేద్దామని నిర్ణయించి, సిబిఎస్ఇ విధానాన్ని మూడేళ్లకు వాయిదా వేశాను. 2వది టోఫెల్ పేరుతో రూ. 59కోట్లు వృధా చేశారు. 3వది ఐబి కరిక్యులమ్.

అది చాలా కష్టతరమైన విధానం. అద్భుతమైన ఉపాధ్యాయులు, ట్రైనింగ్ ఉంటేనే పెద్దపెద్ద పాఠశాలల్లో దానిని అమలుచేస్తారు. ఐబి ప్రాథమిక నివేదిక కోసమే 5కోట్లు ఖర్చుచేశారు. గత అయిదేళ్లలో టీచర్లు ప్రాక్టికల్ సమస్యలు తెలియజెప్పేందుకు వెళితే విద్యాశాఖ కమిషనర్, సెక్రటరీ, మినిస్టర్ దొరికేవారు కాదు. ఉపాధ్యాయుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసి మద్యం షాపుల ముందు సెక్యూరిటీగా నిలబెట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కుంటిసాకులతో 2022లో 1530మందిని ఏకపక్షంగా నిబంధ నలకు విరుద్ధంగా ట్రాన్స్ ఫర్ చేశారు. 45 అనవసరమైన యాప్ లు పెట్టి, టీచర్లు విద్యాబోధనపై శ్రద్ధపెట్టలేని పరిస్థితికి తెచ్చారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులతో టాయ్ లెట్ ఫోటోలు తీయించారు.

### స్కూళ్లలో మౌలిక వసతులను గాలికొదిలేశారు

ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కోసం 2018లో గంటా శ్రీనివాసరావు మంత్రిగా ఉన్నపుడు ఉన్నపుడు హామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) ద్వారా స్కూల్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టు కింద నిధులు తెస్తే గత ప్రభుత్వం గాలికొదిలేసింది. నాడు-నేడు విషయంలో గొప్పలు చెబుతున్నారు. వాస్తవం ఏమిటంటే నాడు-నేడు ఫేజ్- 1లో రూ. 880 కోట్ల పనులు, ఫేజ్ -2 లో రూ.4వేల కోట్ల పనులు ఇప్పటికీ పెండింగ్ లో ఉన్నాయి. మరో విచిత్రమైన విషయమేమిటంటే ప్రభుత్వ స్కూళ్లలో రంగులు వేసిన హడావుడి చేసిన చోట జిఓ 117 జిఓ కారణంగా పాఠశాలలు మూతపడ్డాయి. సైంటిఫిక్ విధానం లేకుండా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. 2019-24 నడుమ కేంద్రప్రభుత్వం సమగ్ర శిక్ష కింద 900 కోట్లు సివిల్ వర్క్స్ కు కేటాయిస్తే రాష్ట్రం వాటా ఇవ్వకుండా కాలయాపన చేయడంతో ఆ నిధులు మురిగిపోయాయి.

### గుడ్లు, చిక్కీలను వదలకుండా బొమ్మలు

విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని నిర్ణయించాం. ఏ పార్టీ రంగులు ఉండకూడదని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వంలో స్టూడెంట్ కిట్స్‌ను సైతం రాజకీయనాయకుల ఫోటోలతో నింపేశారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ బాటనీ టెక్స్ట్ బుక్‌పై ముఖ్యమంత్రి, లక్ష్మీపార్వతి, ప్రిన్సిపల్ సెక్రటరీ, పుస్తక రచయితల సందేశాలతో 9 పేజిలు ముందుమాట ప్రచురించారు. వీటిని తొలగించడంతో ఈ ఏడాది రూ. 30 లక్షల ఆదా అయ్యాయి. స్కూలు పిల్లలకు ఇచ్చే చిక్కీ, బెల్ట్ లపై కూడా ఆయన ఫోటోలు వేసుకున్నారు. పిల్లలు రాసే వర్క్ బుక్ పై కూడా మాజీ సీఎం ఫోటో వేశారు. చివరకు డిక్షనరీని కూడా వదల్లేదు. పిల్లలకు పౌష్టికాహారంగా ఇచ్చే గుడ్డును కూడా వదలకుండా స్టాంప్ వేసుకున్నారు. బ్యాగ్ పై కూడా ఆయన పేరు ఉంది, ఎంత అన్యాయం? గత ప్రభుత్వం విద్యావ్యవస్థను ప్రాపగాండ మిషన్‌గా వాడుకుంది. గతంలో స్కూల్ యూనిఫాం వన్ సైడ్ ప్రింటింగ్ వల్ల నాసిరకంగా ఉండేవి. స్కూల్ కిట్స్ కు రాజకీయ నాయకుల పేర్లు ఉండకూడదని నిర్ణయించాం. అందుకే ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో కిట్స్ ఇస్తున్నాం.

### రాబోయే అయిదేళ్లలో రూ.వెయ్యికోట్ల ఆదా

రాబోయే అయిదేళ్లలో స్టూడెంట్ కిట్లలో 305 కోట్లు ఆదా చేస్తున్నాం. కూటమి ప్రభుత్వానికి ఫోటోల పిచ్చి లేదు. అందుకే చిక్కీపై ఎపి ప్రభుత్వ లోగోవేశాం. టు సైడ్ ప్రింటింగ్ క్లాత్ ఇస్తున్నాం. సొంతబిడ్డల్లా శ్రద్ధవహించి డిజైన్ చేశాం. ఫీల్డ్ లో అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. వర్క్ బుక్స్‌లో కూడా మా ఫోటోలు లేవు. పాజిటివ్ ఎన్విరాన్‌మెంట్‌లో పిల్లలు చదవాలని ఈ నిర్ణయాలు తీసుకున్నాం. బ్యాగులపై కూడా రాజకీయరంగులు లేవు. బ్యాగ్ స్టిచ్చింగ్ కూడా నాణ్యంగా ఉండేలా చేస్తున్నాం. రాబోయే అయిదేళ్లలో చిక్కీ సరఫరాలో 240కోట్లు, గుడ్ల రవాణాలో 144 కోట్లు మొత్తంగా పాఠశాల విద్యలో వెయ్యికోట్లు ఆదా చేయబోతున్నాం. గత ప్రభుత్వంలో ఏదేదో చేశామని గొప్పగొప్ప మాటలు చెప్పారు. గుడ్ల సరఫరాకు సంబంధించి 200కోట్లు, చిక్కీ సరఫరాదారులకు 60కోట్లు, ఆయాలు, నైట్ వాచ్ మెన్ జీతాలకు 62కోట్లు, క్లీనింగ్ మెటీరియల్స్ 22 కోట్లు కలిపి మొత్తం 352 కోట్లు గత ప్రభుత్వం బకాయిపెట్టి వెళితే, కూటమి ప్రభుత్వం వచ్చాక తీర్చింది. గత ప్రభుత్వం ఐ ప్యాడ్స్ ఇస్తే పర్యవేక్షణ లేమి కారణంగా పిల్లలు అన్ సీన్ కంటెంట్స్ చూస్తున్నారని తల్లిదండ్రులు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నాం.

### 15ఏళ్ల తర్వాత ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కు సంబంధించి 2019-23 నడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 8.17శాతం పిల్లలు తగ్గిపోగా, కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాదిలోనే 16.6శాతం విద్యార్థులు పెరిగారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఫస్టియర్ పాస్ పర్సంటేజి 42శాతం ఉండగా, గత ప్రభుత్వ చేతగానితనం వల్ల 30శాతానికి పడిపోయింది.

సెకండియర్ గతంలో 58శాతం ఉంటే, వైసీపీ ప్రభుత్వం 39 శాతానికి తగ్గిపోయింది. ఈ ఏడాది చాలా కష్టపడ్డాం, మంచి ఫలితాలు వస్తాయని బలంగా నమ్ముతున్నాం. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు టెక్స్ట్ బుక్, మిడ్ డే మీల్ కట్ చేశారు. అవగాహన లేకుండా హైస్కూలు ప్లస్ కార్యక్రమం పెట్టారు, అవసరమైన ల్యాబ్స్, సబ్జెక్ట్ టీచర్స్ లేకుండా 11,12 తరగతుల పాఠాలు చెప్పాలన్నారు. దీంతో అకడమిక్ పర్ఫార్మెన్స్ తగ్గిపోయింది.

### సొంత కార్యకర్తలను వీసీలుగా నియమించారు

హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వ కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో 2014-19 నడుమ 9 ఎన్ ఐఆర్ఎఫ్ వర్సిటీలు ఉండగా, గత ప్రభుత్వంలో 5కి పడిపోయాయి. ఎఎన్ యు, జెఎన్ యు అనంతపురం, పద్మావతి వంటి యూనివర్సిటీలకు ఎటువంటి ర్యాంకులు లేవు. సొంత కార్యకర్తలను వైస్ చాన్సలర్లుగా నియమించారు. వైసిపి కార్యకర్తగా పనిచేసిన ప్రసాదరెడ్డిని ఎయు విసిగా నియమించారు. ఆయన యూనివర్సిటీలో సిఎం పుట్టినరోజు నిర్వహించారు.

అక్కడ రాజశేఖర్ రెడ్డి విగ్రహం యూనివర్సిటీలో పెట్టారు. ఎస్ వియు లో పెద్దిరెడ్డి బంధువు రాజారెడ్డిని విసిగా నియమించారు. శ్రీకాంత్ రెడ్డికి పదేళ్ల నిబంధనలను ఉల్లంఘించి వీసీగా నియమించారు. ఆయన సజ్జలకు బంధువు. పొలిటికల్ మీటింగ్ కు ఫ్లెక్సీలు పెట్టారు. రాజారెడ్డి బంధువు సుందరవల్లిని పద్మావతి వర్సిటీ విసిగా నియమించారు. ఆర్ జెయుకెటి చాన్స్ లర్ గా గవర్నర్ ను తొలగించి సిఎం ను చాన్స్ లర్ గా పెట్టారు. మొత్తం బంధువులతో వర్సిటీలను నింపేసి భ్రష్టు పట్టించారు.

### భారీగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు

కూటమి ప్రభుత్వం వచ్చేసరికి విద్యార్థులకు సంబంధించి ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, పీజీ ఫీజు రీ యింబర్స్ మెంట్ కింద విద్యార్థులకు చెల్లించాల్సిన రూ. 4,271 బకాయిలు పెట్టి వెళ్లారు. జిఓ 77 పేరుతో



పిజి ఫీ రీయింబర్స్ తీసేశారు. దీంతో గ్రా స్ ఎన్రోల్ మెంట్ రేషియో తగ్గడమేగాక ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పడిపోయాయి. ఎయిడెడ్ విద్యా వ్యవస్థకు సంబంధించి జిఓ 42 తేవడంవల్ల 137 విద్యాసంస్థలు మూతపడ్డాయి. దీంతో ఎయిడెడ్ విద్యావ్యవస్థలో 1097 అధ్యాపకులు రోడ్డునపడ్డారు. ప్రైవేటు వర్సిటీలకు సంబంధించి ఎమెండ్ మెంట్ తెచ్చి జాయింట్ కొలబరేషన్ డిగ్రీ టాప్ -100 ఉండాలని నిబంధన పెట్టారు. ఈరోజు విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రఖ్యాత సంస్థలు ఉత్తమ విద్యాబోధన చేస్తున్నాయి. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల పేటెంట్ ఫైలింగ్స్ ఎపిలో కేవలం 1400 ఉంటే, తమిళనాడులో 7,600 ఉన్నాయి. పిహెచ్ డిలకు వచ్చేసరికి ఏపీలో 5600 మంది విద్యార్థులు ఉంటే, తమిళనాడులో 26వేలమంది ఉన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉన్నత విద్యలో ఎలా దిగజారామో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి.

### పాలిటెక్నిక్, ఐటిఐలను బలోపేతం చేస్తాం

స్కిల్ డెవలప్ మెంట్ కు సంబంధించి రాష్ట్రంలో పెద్దఎత్తున పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలు ఉన్నాయి. వాటిని బలోపేతం చేస్తాం. ప్రభుత్వ పాలిటెక్నిక్ లో అడ్మిషన్లు 69శాతానికి అడ్మిషన్లు పడిపోయాయి. ఐటిఐ, పాలిటెక్నిక్ లను ఎన్ సిక్యుఎఫ్ అలైన్ మెంట్ లేక విద్యార్థులు తగ్గారు. దాంతోపాటు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టివెళ్లడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. స్కిల్ డెవలప్ మెంట్ కు సంబంధించి క్లస్టర్ మోడల్ చేయాలన్నది ప్రభుత్వం ఆలోచన. లీప్ మోడల్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) గైడ్ బుక్ తయారవుతోంది. ప్రభుత్వ పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, యూనివర్సిటీ విద్య, ఐటిఐ, పాలిటెక్నిక్ లు... విద్యార్థులు, తల్లిదండ్రులకు ఫస్ట్ ఆప్షన్ గా ఉండాలనే లక్ష్యంతో లీప్ మోడల్ తెస్తున్నాం. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో సీట్లకోసం రికమెండేషన్ లెటర్స్ కావాలని వచ్చే పరిస్థితి తీసుకొస్తాం, వాల్యూబేస్ట్ గ్లోబల్లీ రిలవెంట్ ఎకోసిస్టమ్ ఏర్పాటుచేస్తాం.

### పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు

ఒక్కో ఇటుక పేర్చుకుని వెళ్తూ పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్క రణలకు శ్రీకారం చుడుతున్నాం. తొలుతగా క్లస్టర్స్ రీఆర్గనైజ్ చేశాం. జిఓ 117కి ఆల్టర్నేటివ్ సిద్ధం చేస్తున్నాం. ఉపాధ్యాయుల సలహాల కోసం ప్రతివారం పాఠశాల విద్య కమిషనర్ టీచర్ల సంఘాలను కలుస్తున్నారు. ప్రజాదర్బార్‌లో అయిదున్నర గంటలు కూర్చుని ఉపాధ్యాయులతో చర్చించా. వారి సూచనలకు లోబడే 117కి ప్రత్యామ్నాయం తెస్తాం. కొత్త విధానంలో మోడల్ ప్రైమరీ స్కూలుకు కనీసం 60మంది విద్యార్థులు ఉండాలి. పాఠశాల విద్య బలోపేతానికి స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలకు ట్రైనింగ్ ఇస్తాం. కెజి టు పిజి కరిక్యులమ్ ప్రక్షాళన చేస్తున్నాం. ఏపీ చరిత్రలోతొలిసారి హెచ్ఆర్‌డి విభాగానికి ఒకే సెక్రటరీని నియమించాం. ఉత్తమ విధానాలను పరిశీలించేందుకు అధికారులను ఇతర రాష్ట్రాలకు పంపాం. మహారాష్ట్రలో పిల్లలకు పుస్తకాల బరువు తగ్గించే విధానం బాగుంది. ఈ ఏడాది నుంచి సెమిస్టర్ వారీగా పుస్తకాలు ప్రవేశపెట్టి, పిల్లలకు మోతబరువు తగ్గిస్తాం. మొదటి పేజిలో ఎవరి ఫోటోలు లేకుండా రాజ్యాంగ పీఠికను మాత్రమే ఉండేలా పాఠ్యపుస్తకాలు ముద్రిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే ప్రకటించి, విద్యార్థులకు ఆహ్లాదం కలిగించే కార్యక్రమాలు చేపడతాం. వీటన్నింటికంటే ముఖ్యమైనది ఉపాధ్యాయులకు శిక్షణ. ప్రపంచంలో బెస్ట్ మోడల్ తీసుకుంటున్నాం. ఉత్తమ పద్ధతుల అధ్యయ నానికి ఉపాధ్యాయులను ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలు పంపాలని నిర్ణయించాం.

### అమరావతిలో వరల్డ్ క్లాస్ టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా టీచర్ సీనియారిటీ లిస్టు ఎవరి ప్రమేయం లేకుండా తయారు చేస్తున్నాం. లిస్టు ఫైనలైజ్ అయ్యాక టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ చేయబోతున్నాం. ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా ఈ చట్టాన్ని తెస్తాం. ఎట్టి పరిస్థితుల్లో మార్చిలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయులపై యాప్ ల భారం తగ్గించి సింగిల్ యాప్ తెస్తున్నాం. వచ్చే ఏడాదిలోగా అమరావతిలో వరల్డ్ క్లాస్ టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుచేస్తాం. పాఠశాల విద్యలో లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టిసారించాం. గ్యారంటీడ్ ఫౌండే షన్, లెర్నింగ్, న్యూమరీస్ అమలు చేయబోతున్నాం. పాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్ లోకి తెస్తున్నాం. ప్రతి క్లాస్ రూమ్ యాక్టివ్ లెర్నింగ్ తేవాలని భావిస్తున్నాం.

క్లిక్కర్ టెక్నాలజీ ద్వారా ప్రశ్నలకు సమాధానం ఇచ్చే విధానం అమలుచేసి, వెనుకబడిన విద్యార్థులకు దానినిబట్టి హోమ్ వర్క్ ఇచ్చే విధానం తెస్తాం. విద్యార్థుల పనితీరుకు సంబంధించి పూర్తి వివరాలతో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఇస్తున్నాం. జూన్, డిసెంబర్ నెలల్లో ప్రతిఏటా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తాం. విద్యార్థుల్లో ఆల్ రౌండ్ డెవలప్ మెంట్ చాలా ముఖ్యం. విద్యార్థులకు అపార్ ఐడిని కేంద్రం మ్యాండేట్ చేస్తుంది. కెజి నుంచి పిజి వరకు ఏం చదివారు.

ఇతర వివరాలు అందులో ఉంటాయి. నైతిక విలువలపై ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సలహాలతో పుస్తకాలను తయారుచేస్తున్నాం. దీంతోపాటు విద్యార్థులకు బాల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయించాం. అందులో ప్రాథమిక విధులు కూడా పొందుపరుస్తాం. పాఠశాలల్లో ఆత్మహత్యల నివారణకు సైకాలజీ కౌన్సిలర్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం. యాక్టివ్ ఎపి పేరుతో స్కూల్ స్పోర్ట్స్ ను ప్రోత్సాహిస్తాం. ఎన్ సిసి, ఎన్ ఎస్ఎస్ ను వంటివాటిని ప్రోత్సహించి విద్యార్థుల మానసిక వికాసానికి కృషిచేస్తాం.

### మౌలిక వసతులకు పెద్దపీట వేస్తాం

జిఓ.117కి ఆల్టర్నేటివ్ వచ్చాక స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రర్ అభివృద్ధి చేస్తాం. మౌలిక సదుపాయాలను బట్టి స్టార్ రేటింగ్ ఇస్తున్నాం. దీనివల్ల ఏ పాఠశాలలు ఏ రేటింగ్ ఉన్నాయి, ఏవి అభివృద్ధి చేయాలో తెలుస్తుంది. తన పర్యటనలో చిత్తూరు జిల్లాలో ఒక స్కూలుకు వెళితే పిల్లలు నేలపై కూర్చున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని ఆరోజే నిర్ణయిం చాను. పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో గౌరవసభ్యులంతా భాగస్వాములు కావాలి. స్కూల్ మేనేజ్ కమిటీలు ఏర్పాటుచేశాం. పాఠశాలలకు అకడమిక్ ర్యాంకింగ్ కూడా ఇచ్చాం. దీనివల్ల పిల్లలు ఎక్కడ ఉన్నారో అవగాహన వస్తుంది.

రాబోయే 3నెలల్లో విద్యాశాఖ వివరాలతో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేస్తాం. పెండింగ్ లో ఉన్న డిప్యూటీ డిఇఓ పోస్టులు భర్తీచేస్తాం. కొన్ని పాఠశాలల్లో టీచర్ల చొరవతో మంచిగా అభివృద్ధి చేస్తున్నారు. విశాఖ పట్నంలో ఆగస్టులో ఎడ్యుకేషన్ మినిస్టర్స్ కాంక్లేవ్ నిర్వహించబోతున్నాం. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు సంబంధించి 15ఏళ్ల తర్వాత మొదటిసారి సంస్కరణలు తెస్తున్నాం. ప్రతి మండలంలో గవ్నమెంట్ జూనియర్ కళా శాల ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మధ్యాహ్న భోజనం అమలుచేస్తున్నాం. మల్టీ డిసిప్లినరీ లెర్నింగ్ కు ప్రాధాన్యతనిస్తున్నాం. పోటీపరీక్షలకు ఉచిత కోచింగ్ ఇస్తాం. కెరీర్ గైడెన్స్ అండ్ స్కిల్ డెవలప్ మెంట్ కు ప్రాధాన్యతనిస్తాం.

### యూనివర్సిటీల వీసీలుగా విద్యావేత్తలు

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు విద్యావేత్తలను వీసీలుగా నియ మించాం. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో పెద్దఎత్తున సంస్కరణలు తెస్తున్నాం. న్యాయపరమైన చిక్కులను తొలగించి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అధ్యా పక పోస్టులు భర్తీచేస్తాం. యూనివర్సిటీల అడ్మినిస్ట్రేషన్ కు యూనిఫైడ్ యాక్ట్ తేవాలని నిర్ణయించాం. రాష్ట్రంలోని 3 యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటుచేసి, డీప్ టెక్నాలజీలో విద్యార్థులకు శిక్షణ ఇస్తాం.

అమరావతిలో లా యూనివర్సిటీ, స్పోర్ట్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగువర్సిటీల ఎక్కడ ఏర్పాటుచేయాలనే విషయమై కేబినెట్‌లో చర్చించి నిర్ణయిస్తాం. మండల నుంచి రాష్ట్రస్థాయి వరకు పబ్లిక్ లైబ్రరీలతోపాటు సెంట్రల్ లైబ్రరీ కూడా ఏర్పాటుచేస్తాం. స్వయం, స్వయం ప్లస్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ చేసి ఇండస్ట్రీ కనెక్ట్ విధానా లను అమలుచేస్తాం. ప్రాంతాల వారీగా ఫోకస్ పాయింట్లను నిర్ణయించి ఆయా జిల్లాల్లో వచ్చే పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులకు కావా ల్సిన ట్రైనింగ్ ఇస్తాం. ఇప్పటికే సుజలాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. పిల్లలు కాలేజిలనుంచి బయటకు వచ్చేసరికి ఉద్యోగం రావాలన్నదే మా లక్ష్యం.

### నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం

ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లకోసం ఎమ్మెల్యేలు రికమెండేషన్ లెటర్లు ఇచ్ స్థాయికి తెస్తాం. అయితే ఇది లోకేష్ వల్లే సాధ్యం కాదు, అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ స్కూళ్లకు ఇచ్చే యాప్ లో ఎమ్మెల్యేలకు ఒక పేజి ఉంటుంది. రాబోయే అయిదేళ్లలో ప్రతి స్కూలుకు ఒక్కసారైన ఎమ్మెల్యే సందర్శించండి. మీరు చూశాక సూచనలిస్తే అమలుచేస్తాం. ఏకపక్ష నిర్ణయాలు మా వద్ద ఉండవు. 10 నిర్ణయాలు తీసుకుంటే 3 తప్పు ఉండవచ్చు. సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. తక్కువ స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలను మండలానికి ఒకటి దత్తత తీసుకొని విజిట్ చేయండి. డ్రాపవుట్స్ ఎక్కువగా ఉన్నాయి. తగ్గించేందుకు కలసికట్టుగా కృషిచేద్దాం. అధికారులు అహర్నిశలు కష్టపడుతున్నారు, ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు, చాలా సమస్యలపై ఉమ్మడిగా చర్చిస్తున్నాం. కలసికట్టుగా పనిచేస్తున్నాం. రాబోయే అయిదేళ్లలో ప్రపంచం మొత్తం ఎపి మోడల్ ఎడ్యుకేషన్ గురించి చర్చించేలా అంతా కలసి పనిచేద్దామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించాం. చంద్రగిరి నియోజక వర్గంలో ఓ తల్లి పాదయాత్ర సమయంలో తమ గోడు విన్పిస్తూ... గంజాయికి బానిస చేసి తన కూతుర్ని శారీరకంగా వాడుకున్నారని చెప్పింది. ఆరోజు ఎస్పీ గంజాయి లేదన్నారు, అదే సమయంలో ఒక స్కూలులో గంజాయి దొరికింది. డ్రగ్స్ వద్దు పేరుతో క్యాంపెయిన్ సీరియస్ గా. పాఠశాలల్లో కమిటీలు కూడా ఏర్పాటుచేస్తాం. హోంమంత్రి ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ డ్రగ్స్ ఫుల్ స్టాప్ పెట్టేందుకు చర్యలు చేపడుతోంది.

పాఠశాలల్లో సైన్స్ ఫేర్, కల్చరల్ ఫేర్, యాన్యువల్ డే నిర్వహిస్తాం. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి గ్రీన్ పాస్ పోస్టు విధానం అమలుచేస్తాం. అసెంబ్లీ స్పీకర్, అధికారులు అనుమతిస్తే అమరావతిలోనే స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహించాలని భావిస్తున్నాం. ప్రతి నియోజకవర్గం నుంచి ఇక్కడకు పిల్లలను రప్పించి, ప్రజాసమస్యలపై జరిగే చర్చల్లో అవగాహన కల్పించాలని భావిస్తున్నాం. దీనికి ముఖ్యమంత్రిని కూడా రప్పించాలని అనుకుంటున్నాం. స్పెషల్ నీడ్స్ పిల్లలను ఆదుకునేందుకు కమిటీ వేస్తాం. ప్రతి మోడల్ ప్రైమరీ, హైస్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుచేస్తాం.

### ప్రపంచానికి అవసరమయ్యే టాలెంట్ అందిస్తాం

ఓం క్యాప్ పేరు మార్చి ప్రపంచానికి కావాల్సిన టాలెంట్‌ను అందిస్తాం. భవన నిర్మాణ కార్మికులు, నర్సులకు జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ ఇచ్చి, ప్రపంచంలో ఎక్కడ అవకాశాలున్నా అందిపుచ్చు కునేలా స్కిల్ అప్ గ్రేడేషన్ చేస్తాం. ఐటిఐ, పాలిటెక్నిక్‌లను ఎన్ బి సి ఎక్రిడిటేషన్ తో అనుసంధానిస్తాం. పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు ఎసెస్ మెంట్ ప్రధాన లోపంగా ఉంది. ఇందుకోసం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా ఎసెస్‌మెంట్ చేపట్టాం. సీఎంకు వివరించి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తాం. నైపుణ్యశిక్షణకు స్కిల్ హబ్స్ కూడా ఏర్పాటుచేస్తాం. మంగళగిరిలో చేనేత కార్మికులు స్వర్ణకారులుగా కూడా ఉన్నారు. మంగళగిరిలో భారత్‌లో బెస్ట్ జ్యుయలరీ పార్కును 75 ఎకరాల్లో ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. ఇందుకు మంగళగిరిలో ఉన్న ఐటిఐలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడతాం.

స్వర్ణాంధ్ర 2047 సాధనకు ఇప్పటినుంచే పునాదులు వేస్తాం. శివారు జిల్లాల్లోని పాఠశాలల్లో కన్నడ, ఒరియా, తమిళ భాషలను ప్రవేశపెడతాం. మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూనే ఇతర భాషలను ప్రోత్సహిస్తాం. పెండింగ్ ఫీజు రీఎంబర్స్ మెంట్ పద్ధతి ప్రకారం విడు దల చేస్తాం.ఆర్ట్ క్రాఫ్ట్, పిఇటిలపై సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆక్రమణలను తొలగిస్తాం. స్కిల్ డెవలప్ మెంట్, కెరీర్ కౌన్సిలింగ్ తప్ప ఇతరాలను అనుమతించం. మోడల్ ప్రైమరీ స్కూళ్లను బాధ్యతగా తీసుకుంటాం. అయిదేళ్లలో ప్రైవేటుకంటే అద్భుతంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025 ||




ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక ఆలయంలో జరిగిన చోరీ కేసుని 48గంటల్లో చేదించిన ఎస్ ఆర్ నగర్ పోలీస్‌లు, చోరీకి పాల్పడ్డ ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసిపంచ లోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్న పోలీస్‌లు.. కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమణ.

# వైసీపీ హయాంలో హిందూ సంస్కృతీసంప్రదాయాలు నిర్వీర్యం

◆ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో 2019 నుండి 2024 మధ్య కాలంలో విగ్రహాలు ధ్వంసం చేయడం, రథాలను తగలబెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలపై జరిగిన విచారణ, నమోదైన కేసులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శాసన మండలిలో సభ్యుల ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

మంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వం హయాంలో దేవాలయాలపై దాడులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు వందల సంఖ్యలో ఘటనలు నమోదయ్యాయి. ఇందులో చాలా వరకు నిర్లక్ష్య వైఖరితో సరిపెట్టారు. అప్పటి ప్రభుత్వం ఈ ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మౌనంగా ఉండిపోయింది. హిందూ భక్తుల మనోభావాలను గౌరవించకుండా ఆ ఘటనలను నిర్లక్ష్యంగా పరిగణించారు" అని మంత్రి మండిపడ్డారు.

మన ధర్మం మనకు రక్షణగా నిలవాలంటే ప్రభుత్వ పాలకులు భక్తులు మనోభావాలను గౌరవించాలి దేవాలయాల ప్రతిష్ఠను కాపాడాలి కానీ గత వైసీపీ హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులను నిర్లక్ష్యం చేయడమే కాదు దోషులను కాపాడేందుకు చిత్తశుద్ధి లేని విచారణలు జరిపిందని మంత్రి ఆనం ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019-2024 మధ్య కాలం లో "అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి రథం దహనం, బిట్రగుంట రథం కాలిపోవడం ఆంజనేయ స్వామి తోక, విరగొట్టడం, ఇలా ఒకటే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు



వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. అలాగే చాలా దేవాలయంలో భద్రత సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాల ధ్వంసం ఇవన్నీ హిందూ సమాజాన్ని కలవరపరిచాయి అని మంత్రి గుర్తు చేశారు.

ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ దేవాలయాల విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తుంది ఏదయినా చిన్న చిన్న ఘటనలు జరిగితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుంది. గతంలో జరిగినటువంటి ఘటనలను పునరావృతం కాకుండా

అందు కొరకు ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి గతంలో నిర్లక్ష్యం చేసిన కేసులపై సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాము.అలాగే ప్రముఖ దేవాలయాల్లో సీసీటీవీ సర్వైలెన్స్, భద్రతా సిబ్బంది నియామకం కూడా జరుపుతున్నట్టు మంత్రి ప్రకటించారు. భవిష్యత్ లో దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పేర్కొన్నారు.

"కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దేవాలయాల సంస్కృతిని సంప్రదాయాలను తిరిగి స్థాపించినందుకు, భక్తులకు మరింత సౌకర్యాలు అందించేందుకు, భక్తి పరిపూర్ణమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని మంత్రి తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ మా ప్రభుత్వ ధ్యేయం. గుడులపై దాడి అంటే భక్తుల మనోభావాలపై దాడి, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.



# త్వరలోనే కొత్త రూ.100, రూ.200 నోట్లు

◆ పాతవీ చెల్లుబాటు ◆ ఆర్‌బీఐ ప్రకటన

**న్యూఢిల్లీ:** త్వరలోనే కొత్త రూ.100, రూ.200 నోట్లు చలామణి కానున్నాయి. ఈ మేరకు మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకాలతో త్వరలోనే కొత్త నోట్ల విడుదల కానున్నాయి. మహాత్మ గాంధీ సిరీస్‌తోనే ఈ కొత్త నోట్లు ఉంటాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త నోట్లు అందుబాటులోకి వచ్చినా.. పాత నోట్లు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది.

## అమరావతి నిర్మాణ రుణాలపై
# కేంద్రం కీలక ప్రకటన

**అమరావతి, మహానాడు:** ఏపీ రాజధాని అమరావతి రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అమరావతి నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ



వెల్లడించింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిధిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఏపీ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్టు తెలిపింది.

# రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికి గురిచేసింది

◆ మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** కర్నూలు జిల్లా ఆదోని మండలం పాండవగల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు రెండు ద్విచక్రవాహనాలను ఢీకొట్టిన ఘటనలో కుప్పగల్లు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు పూజారి ఈరన్న, ఆదిలక్ష్మి దంపతులతో పాటు ముగ్గురు కర్ణాటక వాసులు మృతిచెందడం అత్యంత బాధాకరం. ప్రమాద ఘటనపై అధికారులను వాకబు చేశాను. మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకురాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 'సోము'పై ఎందుకీ చర్చ?

సోము వీర్రాజు అభ్యర్థిత్వం అధిష్టానం, కార్యకర్తల అభిప్రాయం.

రాష్ట్రంలో విశ్లేషకుల పేరుతో రకరకాల డిబేట్లు పెట్టి వీరు ఏదో టిడిపికి, చంద్రబాబుకు వ్యతిరేకమని జగన్ అనుకూలమని లేని వ్యాఖ్యానాలు చేస్తున్నారు. బీజేపీ రాజకీయ ఆలోచన తెలియని కొంత మంది అనలిస్టులు, విశ్లేషకులు వారికి తోచిన విధంగా మాట్లాడుతున్నారు.. వారి హక్కు వారు మాట్లాడుకోవచ్చు కానీ వాస్తవాలు లోకి వస్తే..సోము వీర్రాజు కరడుగట్టిన బిజెపి నాయకుడనే విషయంలో ఎవరికీ ఎలాంటి రెండో ఆలోచన లేదు. అధిష్టానం నిర్ణయాన్ని బిజెపిలో ఏ కార్యకర్త రెండో ఆలోచన చేయరు. అధిష్టానం ఒక నిర్ణయం చేసిందంటే, చాలా ఆలోచన చేసి, పార్టీకి ఉపయోగపడేటట్టుగా చేస్తుందనేదాంట్లో రాజకీయాలు తెలిసిన వారికే తెలుసు.

గతంలో వారు ఎమ్మెల్సీగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు వారి స్టేట్మెంట్స్, ఉపన్యాసాలు టిడిపికి వ్యతిరేకంగా ఉన్నాయని.. అవి జగన్ కు అనుకూలిస్తాయని చాలామంది అనుకుంటారు. కానీ వారు బిజెపి అధ్యక్షులనే విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతుంటారు. పార్టీని తనకున్న శక్తి మేరకు ఏ విధంగా ప్రజల్లో ఉంచాలో, బలం పెంచుకోవాలో ఎవరి ఆలోచనలు వారికుంటాయి.

టిడిపి పార్టీ మొన్న జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి, జనసేన ఒక అభ్యర్థికి సపోర్ట్ చేస్తే (వారు కమ్యూనిస్టు బ్యాగ్రౌండ్ ఉండే అభ్యర్థి) బిజెపి మరొక అభ్యర్థికి సపోర్ట్ చేసి గెలిపించింది.

ప్రస్తుతం జరుగుతున్న 5 ఎమ్మెల్సీ అభ్యర్థుల నిర్ణయానికి.. రాష్ట్ర బిజెపి పార్టీని సంప్రదించినట్టుగా కానీ, చర్చలు జరిపినట్టుగా గాని ఎక్కడా ప్రజానీకానికి తెలియలేదు. ఒకవేళ కలిసి మాట్లాడుకున్నా అది ప్రచారంలోకి రాలేదు ఎన్డీఏ కూటమి అనుకున్నప్పుడు మూడు పార్టీలు కూర్చుని మాట్లాడుకోవడం అనేది పరిపాటి. ఈ రకంగా జరగలేదని రాష్ట్ర ప్రజల అభిప్రాయం.

దేశం మొత్తం శరవేగంగా విస్తరిస్తున్న బీజేపీ.. రాష్ట్రంలో కూడా అందుకు తగ్గట్టుగా



విస్తరించాలని కోరిక కార్యకర్తలకు ఉంది. అధిష్టానానికి ఉంది. అవసరం రాష్ట్ర ప్రజలకు ఉంది.

2024లో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి 5 మంది పార్లమెంటుకు,10 మంది అసెంబ్లీకి పోటీ చేశారు. సోము వీర్రాజు సొంత పార్లమెంట్లో పార్లమెంటు, అసెంబ్లీ సీటు ఇతర సామాజిక వర్గాల అభ్యర్థులు పోటీ చేస్తున్న, కార్యకర్తలు అడుగుతున్నా.. అంతా అధిష్టానం నిర్ణయమేనని జవాబు ఇచ్చిన నాయకుడు. ఆ అభ్యర్థులలో సామాజిక వర్గాల వారీగా చూస్తే.. తక్కువ సామాజిక వర్గం ఉన్నవారికి ఎక్కువ సీట్లు రావడం, ఎక్కువ సామాజిక వర్గం వున్న వారికి అసలు సీటే లేకపోవడం మనం చూశాం . ఆ సామాజిక వర్గంలో బాధ, అసంతృప్తి ఉన్నప్పటికీ! అలాగని బిజెపి సానుభూతిపరులు, కార్యకర్తలు, నాయకులు ఎవరూ మాట్లాడరు. అధిష్టానం నిర్ణయానికి వదిలేస్తారు.

దేశం మొత్తం విస్తరిస్తున్న బీజేపీ రాష్ట్రంలో కూడా అందుకు తగ్గట్టుగా విస్తరించాలని కోరిక, అవసరం అధిష్టానానికి- రాష్ట్ర ప్రజలకు ఉంది. మరి ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్లో బిజెపి వాయిస్ వినపడాలంటే.. దమ్మున్న నాయకుడు, సిద్ధాంతపటిమగలిగిన ఎవరికి వెరవని నాయకుడు కావలసిన అవసరం ఉందని అధిష్టానం నిర్ణయం చేసిందని ఎందుకు అనుకోరు? ఆలోచించండి!

- కరణం భాస్కర్
రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు
7386128877.

# సంగీతం మా అమ్మ పెట్టిన భిక్ష : బాలకృష్ణ ప్రసాద్

అన్నమాచార్యను అహరహరమూ గొంతులో నింపుకున్న గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ ఇంటిలో అడుగుపెట్టగానే ముందుగా కనిపించేది ఏడు కొండలవాడు వేంకటేశ్వరుడే. సంసారపక్షంగా, క్లుప్తంగా ఉన్న ఆ ఇల్లు పదకవితా పితా మహునికి నిత్యం నీరాజనాలర్పించే గాయకుని ఆవాసం. సకుటుంబంగా సభతీర్చి హార్దికంగా, సామూహికంగా ఒక జీవితకాలపు చరిత్రల్ని సురభి ముందు ఆవిష్కరించింది ఆయన కుటుంబం.

రెండు తరాలుగా అటు మాతామహులు, ఇటు పితామహుల కుటుంబాలలో సంగీతం ఉంది. బాలకృష్ణ ప్రసాద్ స్వస్థలం గుంటూరులో మంచాల అగ్రహారం. కానీ తాతల కాలంలో తెలంగాణలోని మెదక్‌కు తరలి వెళ్లారు. నాన్నగారు నరసింహారావు గారు రాజమండ్రి వచ్చి మృదంగం, వయొలిన్, హార్మోనీ నేర్చుకున్నారు. కుటుంబ కారణాల వల్ల వారి నాన్నగారు రెండో పెళ్లి చేసుకున్నారు. ఇద్దరు తల్లుల అలనలో బాలకృష్ణ ప్రసాద్ సంగీతం పరిపుష్టమయింది.

ఆయన తొలినాటి జ్ఞాపకం.. రాజమండ్రిలో శ్రీపాద వారి ఇంట్లో ఒకాయన తనను ఇంటికి తీసుకువెళ్లి పాట పాడించుకొని జామపండు ఇచ్చేవారు. ఇది చిన్ననాటి జ్ఞాపకం. అమ్మతో చెప్తే "అవును. అప్పుడు నీకు రెండేళ్లు" అన్నారట. ఏవో నోటికొచ్చిన సినిమా పాటలూ అవీ పాడుకోవడమే కాక 7వ ఏట తండ్రిగారి దగ్గర మృదంగం నేర్చుకున్నారు. క్రమంగా హరికథలకు పక్కవాద్యం వాయించేవారు.

ఆనాటి ప్రసిద్ధ హరికథకులు బుర్రా శివరామ శాస్త్రి, కూచిభొట్ల కోటేశ్వరరావు, ములుకుట్ల సదాశివ శాస్త్రి గార్లకు పక్కవాద్యం వాయించారు. అప్పటికి ఆయన వయసు 16పై మాట. తండ్రి సంగీతం పాఠాలు చెప్పేవారు. ఆ పాఠాలన్నీ నేర్చుకోకపోయినా బాలకృష్ణ ప్రసాద్ చెవుల్లో పడి మనసులోకి ఫిల్టర్ అయి స్థిరపడేవి.

ఓ సారి తండ్రిగారి శిష్యులు ఆర్. ఛాయాదేవి అనే అమ్మాయి పాడుతున్నప్పుడు ఏదో తప్పు పట్టారు బాలకృష్ణ ప్రసాద్. ఆమె తండ్రి ఎస్.ఎస్. ప్రకాశరావు గారు "పాడటమంటే తమాషా కాదు తెలుసా? నీకేం వచ్చని వేలు పెడుతున్నావు?" అన్నారు. "ఏదీ వీళ్లు పాడింది నువ్వు పాడు" అని రెచ్చగొట్టారు. "ఎంత టైమిస్తారు?" అడిగారు బాలకృష్ణ ప్రసాద్. "ఒక వారం%శ%." అంతే.

వారం తరువాత ఆమె పాడిన పాటలన్నీ యథాతథంగా పాడేశారు. ప్రకాశరావుగారు (ఆయన పాటకి మృదంగం వాయించారు బాలకృష్ణ ప్రసాద్) కోపాన్ని మరిచిపోయి "నీ గొంతు చాలా బావుందయ్యా, మృదంగం వాయిస్తావేమిటీ?" అన్నారు. ఏదైనా పాడితే బాల మురళీకృష్ణ లాగా పాడాలనిపించేది. తమిళ సినిమా 'తిరువిళైయాడల్'లో "ఒరు నాళ్ పోదుమా" అనే బాల మురళి పాటను ప్రాక్టీసు చేశారు. ఆయన పినతల్లి ప్రముఖ గాయని ఎస్. జానకి. ఆమె చెల్లెలు సరోజ ద్వారా మద్రాసు నుంచి "ఒరునాళ్ పోదుమా" పాట 78 ఆర్.పి.ఎమ్. రికార్డు తెప్పించుకున్నారు. జానకి మామగారు ప్రముఖ మోనో యాక్టర్ చంద్రశేఖరం గారు. పెద్ద బూర, కుక్క బొమ్మ ఉన్న గ్రామ్ఫోన్ ప్లేయర్ ఇచ్చారు. ఇక సినిమా పాటలకది 'కీ' ఇచ్చిన అవకాశం. బాలకృష్ణ ప్రసాద్ 'భక్త ప్రహ్లాద'లో 'ఆది అనాదియు నీవే దేవా', 'శివ శంకరీ', 'ముక్కోటి దేవతలు' వంటి పాటలు విరివిగా పాడేవారు. ఈ పాటలు విన్నకొద్దీ శాస్త్రీయ సంగీతం నేర్చుకోవాలనే కోరిక పెరిగింది.

అప్పటికి ఆయనకు 18 ఏళ్లు. ఇంట్లోనే ఇద్దరు గురువులు- ఇద్దరు తల్లుల రూపంలో ఉన్నారు. 1968లో ప్రారంభించి 'సంగీత భూషణ్' కోర్స్ ప్రైవేటుగా పూర్తి చేశారు. అతి కష్టం మీద హెచ్.ఎస్.సి పూర్తి చేసి (వారిదే ఆఖరి బ్యాచ్) 11వ క్లాసు వరకు లాగారు. తర్వాత టైపు, షార్ట్ హాండ్ సంస్కృతం నేర్చుకున్నారు.

మొదటి ఉద్యోగం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం. సి.సి.డబ్ల్యు.డిలో గుమాస్తా, టైపిస్టు. అయితే మనసు మరెక్కడో ఉంది. ఆరు నెలలు ఉద్యోగం చేశారు. 3 సార్లు రాజీనామా చేశారు. పెద్దలు ఒప్పించి మళ్లీ ఉద్యోగంలో చేర్చేవారు. ఇక లాభం లేదని ఈసారి రాజీనామా చేసి పుట్టపర్తికి పారిపోయారు. బెంగుళూరులో కొన్నాళ్లు ఉద్యోగం చేశారు. మరి కొన్నాళ్లకి హైదరాబాద్లో ఉప్పల్ దగ్గర పెంగ్విన్ టెక్స్ టైల్స్ చేశారు. ఆ ఉద్యోగం మూడున్నరేళ్లు సాగింది. ఒక పక్క లలిత సంగీత సాధన జరుగుతోంది.

15వ ఏట ఆలిండియా రేడియోలో మృదంగం ఆడిషన్లో ఎంపికయ్యారు కానీ ఆ వయసు చెక్కు సంతకం చేసే వయసు కాదన్నారు. హైదరాబాద్లో కళాసాగర్ సంస్థ త్యాగరాజ కీర్తనలు, శాస్త్రీయ సంగీత పోటీలను నిర్వహించింది. అందులో బాలకృష్ణ ప్రసాద్‌కు మొదటి బహుమతి వచ్చింది. ముందు ముందు తన జీవితాన్నంతటినీ ప్రభావితం చేసే గురువుగారు నేదునూరి కృష్ణమూర్తి గారి చేతుల మీదుగా నొటేషన్స్ ఉన్న 14 దీక్షితార్ కీర్తనల గ్రంథాల్ని బహుమతిగా అందుకున్నారు.

మరొక పక్క రేడియోలో లలిత సంగీతం, శాస్త్రీయ సంగీతానికి ఆడిషన్ అయి పాటలు పాడుతున్నారు. రేడియోలో సంగీత విభాగం ప్రొడ్యూసర్ పాలగుమ్మి విశ్వనాథం గారికి వారి పాట రుచి అందింది. రేడియో స్టేషన్‌కు వెళ్లినప్పుడల్లా సరస్వతి (వీణ), ఈమని శంకరశాస్త్రి గారి సోదరీమణి పాకాల సావిత్రీదేవి వంటివారి పరిచయాలు దొరికాయి. 1976లో 'భక్తి రంజని' కార్యక్రమంలో నేదునూరి కృష్ణమూర్తి గారి సారథ్యంలో అన్నమాచార్య కీర్తనలు రికార్డు చేయించాలని పాలగుమ్మి సంకల్పించారు. ఆ కార్యక్రమానికి ఎన్నికయిన కళాకారులు బాలకృష్ణ.

చిత్తరంజన్, ఛాయాదేవి, లలిత, హరిప్రియ. ఒక రోజు రిహార్సల్. రెండు రోజులు రికార్డింగ్. మొదటి రోజు రికార్డింగ్ అయ్యాక అందరూ లాన్స్లో కూర్చున్నారు. నేదునూరితో బాలకృష్ణ ప్రసాద్ "అన్నమాచార్య కీర్తనలు అతి మధురంగా ఉన్నాయి" అన్నారు. నేదునూరి నవ్వారు. "ఈ పాటలు ఇంకా ఉన్నాయా?" అని అడిగారు భవిష్యత్తులో అన్నమాచార్యను కొంగు బంగారం చేసుకోనున్న బాలకృష్ణ ప్రసాద్. "వేల సంఖ్యలో ఉన్నాయి" అన్నారు నేదునూరి, "అవన్నీ మాకెలా వస్తాయి? ఎలా నేర్చుకోవాలి?" అని ప్రశ్న.

అప్పుడు నేదునూరి చెప్పారు- సంగీతంలో ప్రవేశం ఉన్నవారిని తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానించి స్కాలర్షిప్ ఇచ్చి సంగీతం నేర్పించి రెండేళ్ల పాటు ఈ కీర్తనలను నేర్పించే ఒక పథకాన్ని సిద్ధం చేస్తోందని అయితే రెండేళ్ళ తర్వాత దాని వల్ల వృత్తిపరంగా ఏం లాభమో ఆలోచించుకోమన్నారు నేదునూరి. నేదునూరి నేతృత్వంలో బాలకృష్ణ ప్రసాద్ నోటిలో పలికిన మొదటి అన్నమాచార్య కీర్తన శుద్ధ ధన్యాసి రాగంలో "భావములోన" బాలకృష్ణ ప్రసాద్ మనసు తిరుపతి ప్రాజెక్ట్ వైపే లాగుతోంది. దరఖాస్తు పెట్టారు.

మరో నాలుగు నెలలకు ఇంటర్వ్యూకి పిలుపొచ్చింది. ఎంపిక చేసే గాయకులు పద్మవిభూషణ్ (అప్పటికింకా రాలేదు) నేదునూరి కృష్ణమూర్తిగారి గురువులు శ్రీపాద పినాకపాణిగారు. 30 మంది దరఖాస్తులు పెట్టారు. ఒక్క బాలకృష్ణ ప్రసాద్ని ఎంపిక చేశారు పినాకపాణిగారు. నేదునూరి కృష్ణమూర్తిగారు ఒక ఏడాది శిక్షణ ఇచ్చాక వారికి సంగీత కళాశాల ప్రిన్సిపాలుగా విజయనగరం బదిలీ అయింది. ఆ స్థానంలో పశుపతిగారొచ్చారు.

తిరుపతిలో గోవిందరాజ స్వామి ఉత్తరమాడ వీధిలో నమ్మాళ్వార్ గుడిలో బస. సర్వకాల సర్వావస్థలలోనూ సంగీతమూ, అందునా అన్నమాచార్య మీదే ధ్యాస. రోడ్డు మీద వెళ్తున్నా పాట పెదాల మీద కదిలేది. గుడికి నాలుగైదు ఇళ్ల అవతల 'ఇంట్లో ఒక తమిళ అమ్మాయి కుటుంబం ఉండేది. ఆమె పేరు రాధ. ఆవిడ బాలకృష్ణ ప్రసాద్ సంగీతం తుంపర్లను ఒడిసి పట్టుకునేది. ఒకసారి ఆయన్ని ఆపి ఇంట్లోకి పిలిచి పది రూపాయలు తాంబూలంలో పెట్టి ఇచ్చి తనకి పాటలు నేర్పమంది. నేర్పుతానన్నారు బాలకృష్ణ ప్రసాద్.

నమ్మాళ్వార్ గుడిలో బసకి రమ్మన్నారు. ఈ సంగీత సాధన ఏడాది సాగింది. ఇద్దరి గొంతులు కలిశాయి. క్రమంగా మనసులు కలిశాయి. ఇంటికన్నా గుడి పదిలమని రోజూ భవానీనగర్ ఆంజనేయ స్వామి గుడిలో కలుసుకునేవారు. మరొక పక్క బాలకృష్ణ ప్రసాద్ తల్లి దగ్గర కూడా ఆ అమ్మాయి పాఠాలు చెప్పించుకునేది. ఎన్నాళ్లు ఈ సాంగత్యం? చివరికి బాలకృష్ణ ప్రసాదే బయిటపడి పెళ్లి ఊసెత్తారు. మరో ఏడాది ఆగాలి. పెద్దల అంగీకారం కావాలంది రాధ.

రాధ తండ్రికి రైల్వేలో ఉద్యోగం. బాలకృష్ణ ప్రసాదే వెళ్లి రాధ తండ్రితో తన ఆలోచన చెప్పారు. ఎవరికీ అభ్యంతరం లేదు. జీవితాలు ముడిపడ్డాయి. ఇద్దరూ కలసి పదేళ్లు కచ్చేరీలు చేశారు. ఏడాది తిరగకుండా పెద్దబ్బాయి పవన్ కుమార్ (ఆంజనేయ స్వామి ఆశీర్వాదంతో ఏకమైన జంట కదా!) పుట్టాడు. రెండో అబ్బాయిది భరణీ నక్షత్రం. 'ఆ' అక్షరంతో పేరు రావాలి. ఏం చేయాలని ఆలోచిస్తుండగా అన్నమాచార్య ప్రాజెక్టులో పని చెయ్యడానికి వచ్చిన మరో ప్రసిద్ధ విద్వాంసులు సంధ్యావందనం శ్రీనివాసరావు సూచన చేశారు.


రెండో అబ్బాయికి 'అనిల్ కుమార్' అని బారసాల చేశారు. పెళ్లయ్యాక సొంతంగా ఒక స్కూలు పెట్టాలని, తిరుపతి, చిత్తూరులలో ఆ స్కూలును నిర్వహించాలని బాలకృష్ణ ప్రసాద్, తల్లి, రాధలు అనుకొన్నారు. అయితే టీటీడీవారు కేవలం అన్నమాచార్య కీర్తనల ప్రచారానికి ఒక విభాగాన్ని ఏర్పరుస్తు న్నారని, అందులో పనిచేయడానికి ఆర్టిస్టులను పిలుస్తున్నారని తెలిసింది. ఇంకేముంది? రొట్టె విరిగి నేతిలోనే పడబోతోంది. దరఖాస్తు పెట్టమని శ్రీమతి, పశుపతి అంతా ముందుకు తోశారు.

అప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పి.వి.ఆర్.కె. ప్రసాద్, కామిశెట్టి శ్రీనివాసులు స్పెషలాఫీసరుగా ఆ విభాగం ఏర్పడింది. బాలకృష్ణ ప్రసాద్, శోభారాజు ఎంపికయ్యారు. ఇక ముమ్మరంగా అన్నమాచార్య బాలకృష్ణ ప్రసాద్ జీవితంలో స్థిరపడ్డాడు. ఆయన గాత్రం ద్వారా వెంకటేశ్వర స్వామి భక్తుల రసజ్ఞుల గుండెల్లో కొలువు తీరాడు. అదొక ఉద్యమం. మహాయజ్ఞం.

జీవితంలో మరిచిపోలేని, అపూర్వమైన అనుభవాలేవి? ఎన్నో ఎన్నో అంటూ శ్రీమతి చెప్పారు. తిరుమలలో స్వామివారి సన్నిధిలో కనీసం నాలుగుసార్లు గంట చొప్పున కచ్చేరీలు చేశారు. స్వామి వారి సన్నిధిలో- భాండాగారంలో శతాబ్దాలు నిలచిన సాహితీ, సంగీత పరంపరని వారి సమక్షంలోనే సేవించుకునే అదృష్టం ఎందరికి వస్తుంది? ఏ కీర్తనలు పాడారు? వినరో భాగ్యము (శుద్ధ ధన్యాసి), కొండలలో నెలకొన్న (హిందోళ), నారాయణ నీ నామము (హిందోళ), పొడగంటిమయ్యా (మోహన), ఇతడొకడే (మోహన) ఇలా... విశాఖపట్నంలో చంద్రశేఖర్ అనే ఒకాయన వేంకటేశ్వర స్వామి భక్తుడు.

ఆయన కలలో స్వామి కనిపించి తిరుపతిలో ఉన్న బాలకృష్ణ ప్రసాద్ అనే గాయకుడి గురించి తెలిపారు. అంతవరకూ ఆ పేరు వినలేదు చంద్రశేఖర్. సరాసరి తిరుపతికి వచ్చి అన్నమాచార్య ప్రాజెక్టులో వాకబు చేశాడు. అప్పటి నుంచీ ఆయన బాలకృష్ణ ప్రసాద్ పాటకి భక్తుడయ్యాడు. 1984లో బాలకృష్ణ ప్రసాద్ వెన్నుపూసకి ఆపరేషన్ జరిగింది. వైద్యం శరీరానికి జరిగినా మంచం మీద 'బ్రహ్మ కడిగిన పాదము', 'వినరో భాగ్యము' వంటి కీర్తనలు పాడుతూ మనసుకు చికిత్స చేసుకుంటూనే ఉన్నారు. అన్నమాచార్య కీర్తనలకు స్వయంగా బాణీలు సమకూర్చారు. మధ్య మధ్య లలిత సంగీత రచనలు కొనసాగుతూనే ఉన్నాయి.

బాలకృష్ణ ప్రసాద్ శిష్యగణం వందకి పైగానే ఉన్నారు. వారిలో ఎన్.సి. శ్రీదేవి, గురజాడ మధుసూదనరావు, రంగనాథ్, వి. రఘు, ఆర్. బుల్లెమ్మలను గుర్తు చేసుకున్నారు. రెండవ కుమారుడు అనిల్ కుమార్ తండ్రి దగ్గరే సంగీతం నేర్చుకుని తండ్రితోనే కచ్చేరీలో పాల్గొన్నాడు. విజయవాడలో రెండు రోజుల పాటు జరిగిన సంకీర్తన యజ్ఞం,



హైదరాబాద్లో సిలికానాంధ్ర ఆధ్వర్యంలో జరిగిన అన్నమాచార్య కీర్తనల లక్ష గళార్చనను అనిల్ కుమార్ గుర్తు చేసుకున్నారు.

"మీ వారిలో మీరు గుర్తించిన గొప్ప లక్షణం?" శ్రీమతిని అడిగిన ప్రశ్న. "హృదయాన్ని స్పందింపజేసే ధోరణి. పాటలో, పద్ధతిలో నిర్దుష్టత(పెర్ఫెక్షన్)" అన్నారు. బాలకృష్ణ ప్రసాద్ సినిమాలు చూస్తారా? విరివిగా. అభిమాన నటులు ఎన్.టి. రామారావు, కమల్ హాసన్, శివాజీ గణేశన్. ఇష్టమైన సినిమాలు? సంగీత ప్రాధాన్యం ఉన్న సినిమాల జాబితా ముందుకు దూకింది. నవరంగ్, సీతారామ కళ్యాణం, లవకుశ, నర్తనశాల, భూకైలాస్, శాస్త్రీయ సంగీతానికి, సంప్రదాయ బద్ధమైన జీవుని వేదనకే ఆయన ఆలోచనలు ఎలా ముడిపడ్డాయో ఇది చెప్తుంది.

జీవితంలో ఇంకా ఏం చేయాలని ఉంది అని అడిగినప్పుడు చాలా మంది సంగీతజ్ఞుల మనసులో ఉండే కోరికలనే ఆయన కూడా వెల్లడించారు. తాను బాణీలు చేసిన పాటలు తన గొంతుతోనే రికార్డు చేయాలి. స్వయంగా రచన చేసిన 400 కీర్తనలు తన గొంతుతో రికార్డు చేయాలి. 400కు పైగా లలిత సంగీత గేయాలు అలాగే చేయాలని, మరో వింత కోరిక, విలక్షణమైన కోరిక తెలియజే శారు బాలకృష్ణ ప్రసాద్.

సంగీతం మనిషిని ఎలా ఉన్నత స్థితికి తీసుకు వెళ్తుందో, ఎంత గొప్ప స్థితికి తీసుకురాగలదో అన్న ఇతివృత్తంతో ఒక నవల రాయాలని. "నా సంగీతమంతా మా అమ్మ నుంచి వచ్చింది. నా బాణీకి మూడు సూత్రాలు చెప్పమంటే బాల మురళీకృష్ణ, నేదునూరి, ఎస్. జానకి సమ్మేళనం" అంటారు. ఆయన అభిమాన గాయకులు ఓ పది స్థానాలలో నేదునూరి కృష్ణమూర్తి, బాల మురళీకృష్ణ, వోలేటి వెంకటేశ్వర్లు, ఎమ్మెస్ బాల సుబ్రహ్మణ్య శర్మ. వీరు కాక మహమ్మద్ రఫీ, లతా మంగేష్కర్, పి. సుశీల, జానకి, ఘంటసాల.

"మా నాన్నగారు అన్నమాచార్య సంకీర్తనలకు చేసిన సేవలో పెద్ద వాటా మా అమ్మది. ఆయన్ని, ఇంటిని, బిడ్డల్ని సాకడంలో, ఈ కుటుంబాన్ని నిర్వహించడంలో, పరోక్షంగా ఆయన కృషికి దోహదం చెయ్యడంలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినీ, దోహదాన్ని ఇవ్వడంలో, మాకు ప్రేమనీ, అభిమానాన్నీ....." అనిల్ కుమార్ గొంతులో ఆర్ద్రత, ఆవేశం అర్థమవుతున్నాయి. మహానుభావుల జీవన ప్రస్థానాలలో మౌనంగా నివాళులర్పించే చలివేంద్రాలు జీవన భాగస్వాములు. ఆ వాటా శ్రీమతి రాధకి నిర్దుష్టంగా దక్కాలని ఇద్దరు కొడుకుల ఆవేశం, భర్త ఆనందం చెప్పకనే చెప్పాయి.

వారి ఆకస్మిక మరణానికి కళాభివందనాలు తెలియజేస్తూ...

- బ్రాహ్మణ చైతన్య వేదిక
గుంటూరు

జనం గుండె చప్పుడు
# మహానాడు
10
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, మార్చి 2025 ||

## ఉమెన్ రెస్పెక్ట్‌గా ఫీలయ్యే "దిల్ రూబా"

**- హీరో కిరణ్ అబ్బవరం**



"క" సినిమా సూపర్ హిట్ తర్వాత సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న మూవీ "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. న్యూ ఏజ్ కమర్షియల్ మూవీగా ఈ నెల 14న హోలీ పండుగ సందర్భంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఇప్పటికే సాంగ్స్, టీజర్, ట్రైలర్ తో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్న "దిల్ రూబా" అన్ని వర్గాల ప్రేక్షకుల దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు హీరో కిరణ్ అబ్బవరం.

– "దిల్ రూబా" సినిమా నిన్న ఫైనల్ గా చూసుకున్నాం. మూవీ ఔట్ పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్ అందరికీ బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా వుమెన్ రెస్పెక్ట్ ఫీలయ్యేలా ఉంటుంది. మిగతా వారితో పాటు ఫీమేల్ ఆడియెన్స్ "దిల్ రూబా"ను బాగా ఇష్టపడతారు. 2గంటల 20నిమిషాల మూవీలో ఎక్కడా బోర్ ఫీల్ అవ్వరు. థియేటర్స్ నుంచి బయటకు వచ్చేప్పుడు ఒక మంచి మూవీ చూశామనే భావిస్తారు. "క" కంటే ముందు చేసిన సినిమా కదా ఇందులో కొత్తగా ఏదీ ఉండకపోవచ్చు అనుకుంటారు కానీ 10 టు 20 పర్సెంట్ సీన్స్ ఎక్కడైనా చూసినట్లు అనిపించినా మిగతా మూవీ మొత్తం న్యూ ఏజ్ కమర్షియల్ దారిలో వెళ్తూ ఆకట్టుకుంటుంది.

– "దిల్ రూబా"లో ఏదో ఉంటుందని ఎక్స్ పెక్ట్ చేయొద్దనే మేము ముందే ప్రెస్ మీట్స్ లో కథ రివీల్ చేశాం. లవ్ లోని మ్యాజిక్ మూవ్ మెంట్స్ ను ఎంజాయ్ చేస్తారు. హీరో క్యారెక్టరైజేషన్ బాగుంటుంది. మనం సారీ, థ్యాంక్స్ ఎలా పడితే అలా చెప్పేస్తుంటాం. కానీ హీరోకు అలా చెప్పడం నచ్చదు. సారీ, థ్యాంక్స్ మాటలకు ఒక విలువ ఉందనేది అతని వెర్షన్. ఎక్స్ లవర్ ప్రెజెంట్ లవర్స్ ను కలపడం కొత్తగా ఉంటుంది. ఇప్పటిదాకా మన సినిమాల్లో ఎక్స్ లవర్ వల్ల గొడవలు జరగడం, కామెడీగా చూపించడం జరిగింది. కానీ "దిల్ రూబా"లో ఎక్స్ లవర్ తో కూడా ఒక స్నేహాన్ని షేర్ చేసుకోవచ్చు, మోరల్ సపోర్ట్ ఇవ్వొచ్చనే మంచి పాయింట్ ను మా మూవీలో చూస్తారు. "క" సినిమా సక్సెస్ తర్వాత "దిల్ రూబా"లో మేము ఎంతవరకు ఏమేం ఛేంజెస్ చేసి బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వగలమో అక్కడి వరకు మార్చాం.

– "దిల్ రూబా" సిద్ధు క్యారెక్టరైజేషన్ హైలైట్ గా ఉంటుంది. ఆ క్యారెక్టర్ ఎమోషనల్ డ్రైవ్ లో మూవీ సాగుతుంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో హీరోలు క్యారెక్టరైజేషన్స్ లా ఇందులో హీరో సిద్ధు నమ్మే సిద్ధాంతం, అతను చెప్పే మాటలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయి. హీరో సారీ, థ్యాంక్స్ ఎందుకు చెప్పడు, అతని ఫ్యామిలీలో జరిగిన ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమా చేసేప్పుడు నేను కూడా కొంత మారాను. ఊరికే సారీ, థ్యాంక్స్ చెప్పి ఆ మాటల విలువ తీయొద్దు అనుకున్నాను. మనిషి మోసం చేసినప్పటి నుంచే దేవుడు అతనితో మాట్లాడటం మానేశాడు, తప్పు చేయని ప్రతివాడూ హీరోనే, కానీ చేసిన తప్పు తెలుసుకున్నవాడు ఇంకా పెద్ద హీరో లాంటి హీరో చెప్పే డైలాగ్స్ హిట్టింగ్ గా ఉంటాయి. అన్ని ఎలిమెంట్స్ తో మూవీ అంతా ప్యాకేజ్ లా ఉంటుంది.



## డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ - ఆది సాయికుమార్

కొత్తతరహా కథలతో రూపొందే డివోషనల్ థ్రిల్లర్స్‌కు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ వుంది. ఇప్పుడు అదే తరహాలో ఓ ఇంట్రెస్టింగ్ డివోషనల్ కథతో రూపొందుతున్న చిత్రం 'షణ్ముఖ' కూడా ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతోంది. డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'షణ్ముఖ'. అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీ రామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నటుడు ఆది సాయికుమార్ మాట్లాడుతూ " విడుదలకు ముందే ఈ సినిమా అన్ని డిజిటల్ హక్కులు, అన్ని భాషల శాటిలైట్ హక్కులు, థియేట్రికల్ హక్కులు ఫ్యాన్సీ రేటుకు అమ్ముడు పోవడం ఆనందంగా ఉంది. నా సినిమా విడుదలై సంవత్సరం దాటిపోయింది. ఫైనల్‌గా మార్చి 21తో షణ్ముఖతో వస్తున్నాను. ఈ సినిమా క్రెడిట్ అంతా దర్శక, నిర్మాత షణ్ముగం సాప్పని. ఈ సినిమా విషయంలో ఆయన చాలా కష్టపడ్డాడు. ఈసినిమా బిజినెస్ అయిపోవడం కూడా హ్యాపీగా ఉంది. రవిబసూర్‌తో సంగీతంతో పాటు ఆయన అందించిన నేపథ్య సంగీతం సినిమాను మరో లెవల్‌కు తీసుకవెళుతుంది. అవికాతో పనిచేయడం హ్యాపీగా పీలయ్యాను. మళ్లీ మరో సారి ఆమెతో ఓ సినిమా చేయాలని ఉంది. తప్పకుండా మంచి సినిమాకు ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. కాబట్టి ఈ సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది అన్నారు.



## విక్రమ్ వీర ధీర సూరన్ పార్ట్ 2 లవ్ సాంగ్

చియాన్ విక్రమ్ మోఎస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన 'వీర ధీర సూరన్ పార్ట్ 2' ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ కళ్లల్లో సాంగ్ ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. శరత్ సంతోష్, రేష్మ శ్యామ్ తమ ఫ్లజెంట్ వోకల్స్ మెలోడీ అండ్ గ్రేస్ ని మరింత ఎలివేట్ చేశారు. రాజేష్ గోపిశెట్టి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. ఈ సాంగ్ లో విక్రమ్, దుషార విజయన్ కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా వుంది. ఈ లవ్ ట్రాక్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు. సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్.



## సాయి కుమార్‌కి కొమరం భీమ్ జాతీయ పురస్కారం

నటుడిగా స్వర్ణ ఉత్సవం జరుపుకుంటున్న డైలాగ్ కింగ్ సాయి కుమార్ 'అగ్ని' సాయి కుమార్ కి 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారానికీ ఎంపికచేసినట్లు సెలక్షన్ చైర్మన్ సి.పార్ధ సారథి ఐఎఎస్, కో-చైర్మన్ నాగబాల డి.సురేష్ కుమార్, కన్వీనర్ కొమరం సోనే రావు, శిడాం అర్జు మాస్టారు, అధికారిక ప్రకటనలో తెలియచేసారు. గత 12 సంవత్సరాలుగా 'భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్' సంయుక్త నిర్వహణలో ఈ అవార్డ్ ను అందిస్తున్నామని, గతంలో ఈ కొమరం భీమ్ అవార్డును సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, లెజెండరీ ఆర్టిస్ట్ రాజేంద్ర ప్రసాద్, గూడ అంజయ్య వంటి దిగ్గజాలకు ఈ పురస్కారం తో సన్మానించమని, అవార్డు తో పాటు జ్ఞాపిక ను, యాభై ఒక వెయ్యి రూపాయల నగదు అందిస్తామని, కమిటి సభ్యులు తెలియచేసారు.

మార్చ్ 23 వ తేది నాడు ఈ పురస్కరోత్సవం కొమరం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కేంద్రం లోని ప్రమీల గార్డెన్స్ లో స్తానిక శాసనసభ్యులు శ్రీమతి కోవా లక్ష్మి, ప్రముఖ బి జే పి నాయకులు శ్రీ అరిగెల నాగేశ్వర రావు గారి పర్యవేక్షణలో జరుపుతున్నామని, రాజకీయ, సినీ, వ్యాపార, గిరిజన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని వారు తెలియ చేసారు. ఈ సందర్భంగా గిరిజన కళాకారులతో పలు గిరిజన సాంప్రదాయ నృత్యాల ప్రదర్శన ఆకర్షణ కాబోతుందని తెలిపారు.

## నేచరల్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం వస్తుందా?

బెంగుళూరు భామ రుక్మిణి వసంత్ పేరు కూడా ఎక్కువగా వినిపిస్తుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. కన్నడ హీరో రక్షిత్ శెట్టి హీరోగా తెరకెక్కిన సప్త సాగారాలు దాటి సైడ్ ఎ సినిమాతో రుక్మిణి సినీ




ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరి మనసుల్ని గెలుచుకున్న రుక్మిణి వసంత్ ఆ తర్వాత దానికి సీక్వెల్ గా వచ్చిన సప్త సాగరాలు దాటి సైడ్ బి లో కూడా నటించి నేచురల్ పెర్ఫార్మర్ గా మంచి పేరు దక్కించుకుంది. గతేడాది నిఖిల్ తో కలిసి అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో టాలీవుడ్ లో అరంగేట్రం చేసింది రుక్మిణి. ఈ సినిమాతో టాలీవుడ్ లో గ్రాండ్ ఎంట్రీ దక్కుతుందనుకున్న రుక్మిణి వసంత్‌కు అప్పుడో ఇప్పుడో ఎప్పుడో తీవ్ర నిరాశను మిగిల్చింది. అసలు ఆ సినిమా ఎప్పుడు రిలీజైంది ఎప్పుడు థియేటర్ల నుంచి పోయిందనే విషయం కూడా తెలియకుండా జరిగిపోయింది. సుధీర్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా రుక్మిణిని చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఇదిలా ఉంటే రీసెంట్ గా రుక్మిణి ఓ ఇంటర్వ్యూలో టాలీవుడ్ లో తనకు ఇష్టమైన హీరో ఎవరో చెప్పింది. తెలుగులో మీకు ఏ హీరో అంటే ఇష్టం? ఎవరితో కలిసి నటించాలనుందని అడగ్గా దానికి రుక్మిణి సమాధానమిచ్చింది. తనకు నేచురల్ స్టార్ నానితో కలిసి పని చేయాలనున్నట్టు తెలిపింది రుక్మిణి వసంత్. నానితో కలిసి వర్క్ చేయడమంటే ఇష్టమని చెప్తున్న రుక్మిణి, నాని రేంజ్ డిఫరెంట్ అని, అతను చేసే సినిమాల్లో ఒక అర్థముంటుందని తెలిపింది.



క్రైమ్, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సమ్మర్ లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 18న థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. పరీక్షలు ముగిసి, వేసవి సెలవులు ప్రారంభమౌతున్నందున ఈరిలీజ్ డేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు పర్ఫెక్ట్ టైం. వినోదాన్ని ఆస్వాదించాలనుకునే స్నేహితులకు ఈ మూవీ ఒక సరదా ప్రయాణంగా ఉంటుంది. లీడ్ యాక్టర్స్ వారి ముఖాలను రహస్యంగా కప్పి ఉంచిన రిలీజ్ పోస్టర్ ఆసక్తిని మరింత పెంచుతుంది. విడుదలకు దాదాపు ఒక నెల సమయం ఉన్నందున, చిత్ర బృందం ప్రమోషనల్ యాక్టివిటీస్ ని వేగవంతం చేస్తోంది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తున్నారు.

## ఆ కసితోనే డాన్స్ నేర్చుకున్నా!



బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్ కి సుపరిచితమే. 'యారియాన్ 2' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడు అటుపై టాలీవుడ్ కి ప్రమోట్ అయింది. మిస్టర్ బచ్చన్ లో మాస్ రాజా రవితేజకి జోడీగా నటించింది. కానీ తొలి సినిమా ఫ్లాప్ ఇచ్చినా? నటిగా పాస్ అయింది. వచ్చిన అవకాశంతో ట్యాలెంటెడ్ గా నిరూపించుకుంది. దీంతో సొగసరికి మరో రెండు అవకాశాలు వరించాయి. ప్రస్తుతం 'కింగ్ డమ్', 'కాంత' చిత్రాల్లో నటిస్తోంది. తాజాగా అమ్మడు చిన్న నాటి సంగతుల్ని గుర్తు చేసుకుంది. చిన్నప్పుడు బొద్దుగా ఉండేదట. దీంతో టీనేజ్ కి వచ్చేసరికి బాగా లావుగా తయారైందట. అమ్మ డాన్స్ టీచర్ కావడంతో ఇతర పిల్లలతో పాటు తాను కూడా డాన్సు నేర్చుకునేదట. కానీ లావుగా ఉండటంతో డాన్సు సరిగ్గా చేయలేకపోయేదట. దీంతో తోటి పిల్లలు చూసి ఎగతాళి చేసేవారట. ఆ మాటలకు కోపం, ఏడుపు తన్నుకొచ్చేదట. దీంతో ఎలాగైనా మంచి డాన్సర్ కావాలని ఓ లక్ష్యంతో డాన్సు నేర్చుకున్నట్లు తెలిపింది. అలాగే కెరీర్ లో ఓ చేదు జ్ఞాపకంగా దాచుకోకుండా చెప్పేసింది. కాలేజీకి నడుచుకుంటూ వెళ్తుండగా క్యాంటీన్ ముందు బురదలో జారి పడిందట. దీంతో అందరూ చూసి పగలబడి నవ్వుకున్నారట. ఆ సంఘటన గుర్తుకు వచ్చినప్పుడల్లా చాలా అసౌకర్యంగా పీలవుతుందట. చాలా ఇబ్బందిగానూ ఇప్పటికీ ఆ సన్నివేశాన్ని ఫీలవుతుందని తెలిపింది. అలాగే భాగ్య శ్రీ మంచి స్పోర్ట్స్ ఉమెన్ అని కూడా. చిన్నప్పుడు స్కూల్లో కన్నా ప్లే గ్రౌండ్ లోనే ఎక్కువగా గడిపేదట. అలాగని చదవని విద్యార్ధిని కాదంటుంది. చదువులోనూ మంచి మార్కులే సంపాదించానంటోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144